Vol. XXII
No. 1

15th December, 1958
Monday.

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

*

*CONTENTS*


| | Pages. |
| --- | --- |
| Calling attention to matters of urgent public importance re. Beating of Harijans of Meerpet. | 1- 4 |
| Business of the House. | 4- 6 |
| Government Bill. | |
| The Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958 — Passed. | 6-85 |


*

Note:- * at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

PRINTED BY SRI DATTA PRESS, SECUNDERABAD,
FOR THE DIRECTOR, GOVT. PRINTING PRESS, HYDERABAD

# THE ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

(*Part II-Proceedings other than Questions and Answers*)

## OFFICIAL REPORT

---

*Nineteenth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday the 15th December, 1958.

The House met at Nine of the Clock.

[ *Mr. Speaker in the Chair* ]

## QUESTIONS AND ANSWERS

( See part I )

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE Re - BEATING OF HARIJANS OF MEERPET.

*Mr. Speaker* :—Mr. S. Vemayya has given notice of a motion regarding a matter of urgent public importance viz., that Harijans of Meerpet, East Taluq of Hyderabad, were beaten and were forced to leave their homes - about 157 Harijans - at the instigation of the Police patel and they have left their houses.

శ్రీ యస్. వేమయ్య :—తీగలపాపిరెడ్డి అనే ఒక పోలీసు పటేలు వున్నారు. అతను హరిజనులను ఎప్పుడూ కొట్టుతూ వుంటారు. ఒకనాడు అతను ఒక హరిజనుని తీవ్రముగా గాయపరచడమువల్ల రక్తముప్రవహించినది. అదినేను చూచియున్నాను. అందుచేత అక్కడ హరిజనులంతా చాలా భయపడడము జరుగుచున్నది. అంతేగాకుండా మీర్‌పేట పాపిరెడ్డి లైసన్సు లేని తుపాకి తీసుకొని ఆగ్రామ హరిజనులందరిని భయపెట్టడముచేత, గ్రామములోనున్న మొత్తము పిల్లలు, పెద్దలు, ముసలివారంతా ఆ గ్రామము విడిచిపెట్టి యిక్కడకు చేరువలోకే వచ్చియున్నారు. ఈ సందర్భములో మంత్రులకు దరఖాస్తులుకూడ పంపించినారు. కాని యీ విషయము తమ no'ice లోనికి తీసుకొనివచ్చేవరకు వారు దర్యాప్తుచేయనేలేదు. ఈ పాపిరెడ్డి కుమారుడు ఒక C. I. D. ఉద్యోగస్తుడుగా వున్నాడు. Home Minister తమకు బంధువనీ, ఎవ్వరూ తననేమీ చేయలేరనికూడా పాపిరెడ్డి అందరినీ బెదిరించుతూవున్నాడు. అందుచేత ఎన్ని దరఖాస్తులు పంపినప్పటికి పోలీసువారు సరియైన దర్యాప్తు చేయలేదు. ఆ గ్రామమువారంతా గ్రామము విడిచి చెట్లక్రింద నివసిస్తూ బాధలు పడుతూవున్నారు. వారిని భూముల నుంచి వెళ్లగొట్టడము, బాకీలు తీర్చలేదని పశువులను జప్తుచేయడము, కొట్టడము చేస్తూవున్నారు. వారికి తగురక్షణ కల్పించాలని నేను మీద్వారా ప్రభుత్వమును కోరుచున్నాను.

విద్యాశాఖామాత్యులు (శ్రీ యస్.బి.పి. పట్టాభి రామారావు)— అధ్యక్షా! ఇది మామూలుగా పల్లెటూర్లలో తరచుజరిగే కొట్లాటలలో ఒకటి. అందువల్ల యీ కొట్లాటపై కోర్టులో కేసు నడుస్తున్నది. ఈవిషయము Court లో

"*Sub-Judice*" గావుంది కాబట్టి దీనిపై చర్చజరుపడము మంచిది కాదని నేను అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—కోర్టులో కేసు దాఖలు చేసినారా ?

శ్రీ యస్. బి పి. పట్టాభిరామారావు :—కోర్టులో కేసు నడుస్తూవుంది. నిన్న ఆదివారము అయినప్పటికి స్పెషల్‌గా ఒక officer ను depute చేసి సాయంత్రానికి information అంతా తెప్పించినాను. అందుచేత యీ విషయములో అంతకంటె ఎక్కువ వివరములు చెప్పలేను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : (నందిగామ ):-అధ్యక్షా : ఈ కేసును ప్రభుత్వమువారు పెట్టినారా ? లేక వారిలో వారే కేసు దాఖలు చేసుకున్నారా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు :—ప్రభుత్వమే కేసు పెట్టింది. ఆ కేసుయిప్పుడు కోర్టులో *Sub-Judice* గావున్నది. అందుచేత నేనీవిషయముపై discuss చేయలేకుండా వున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —కొట్టిన వారిలో ఎవరినైనా అరెస్టు చేసినారా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు :- ఆ వివరములు నావద్దగర లేవు. అయినప్పటికి సాధారణముగా అరెస్టుచేయడము, బెయిలుమీద విడిచిపెట్టడము జరుగుతూ వుంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :.అధ్యక్షా : Point of order. అసలు adjournment motion వివరములు తెప్పించి యిస్తారనే move చేసినాము. కాని వివరములు లేవనే సాకుతో ఏమీచెప్పలేదు. 2 రోజులు టైము తీసుకొని అయినా వివరములు తెప్పించియిస్తే చాలా బాగుగావుంటుంది. ఎవరెవరిని అరెస్టుచేసినారో, యీ కేసులో ఎంత మంది involve అయివున్నారో మొదలగు విషయములు సభవారికి అందజేయవలసి వుంటుందని నేను తమ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు .-అధ్యక్షా, తమరు యీరోజున వర్శిత్వరముగా ఈ విషయము అడుగుతారనే నేను ఒక Special Officer ను

depute చేసి information రాత్రికే తెప్పించినాను. ఆ ఆఫీసరు తేగలిగిన information తీసుకొని వచ్చారు. అతను తెచ్చిన information ప్రకారము ప్రభుత్వము యీ కొట్లాటకు సంబంధించిన కేసు పెట్టిందని, అది కోర్టులో "sub judice" గా వుందని తెలుస్తున్నది. అందుచేత ఈ విషయముపై దీర్ఘముగా చర్చించడము మంచిదికాదని నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: దీనిపై యిప్పుడు చర్చ జరపడానికి అవకాశములేదు.

## BUSINESS OF THE HOUSE

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్—జనరల్) అధ్యక్షా! On a Point of Order. ఈ August-sessionలో Land Holding Bill ను introduce చేస్తామని ప్రభుత్వము ప్రకటించి, ఆ బిల్లును Select Committee కి పంపిస్తామన్నారు. ఇప్పటికి 5 మాసాలు దాటిపోయినది. కాని యింతవరకు ఆ బిల్లుపై ఎటువంటి ప్రసక్తి రాలేదు. ఆ బిల్లును Select Committee కి పంపించినారా లేక బుట్టదాఖలా చేస్తారా? ఇంతవరకు Select - Committe కి summon చేయలేదు.

మిస్టర్ స్పీకర్:- సెలెక్టు కమిటీ ఎప్పుడు సమావేశము కావలసి వుంటుందో స్పీకరు నిర్ణయించవలసివున్నది. కాంగ్రెసువారు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అది మనము ఒప్పుకోక తప్పదు. మొన్న ఇక్కడ జరిగిన A.I.C.C. లో యీ విషయముపై పూర్తి పరిశీలన జరిగేవరకు వేచివుండాలని ఒక తీర్మానము చేశారు. అందుచేత ఏ పార్టీగాని, వారి రిపోర్టు వచ్చేవరకు ఆగవలసివుంది. Policyని నిర్ణయించవలసినది A.I.C.C. జనవరి మొదటివారంలో Nagapurలో జరిగే A.I.C.C. సమావేశములో యీ Land Holding Bill పై చర్చ జరుగుతుంది. వీరు ఆ నిర్ణయము తీసుకున్న తరువాత మన ప్రభుత్వము యీ Ceiling Bill ను తెస్తుందో లేక విరమించుకుంటుందో తేలుతుంది. వీరు బిల్లును ప్రవేశపెట్టితే దానిపై మీకు చర్చ జరపడానికి అవకాశముంటుంది. అందుచేత Nagapur Session పూర్తి అయిపోగానే జనవరి 25వ తేదీకి మన సెలెక్టుకమిటీ సమావేశము కావాలని నిర్ణయించినాను. ఫిబ్రవరిలో మళ్లీ శాసనసభ సమావేశము జరుగుతుంది. నాకు తెలిసినంతవరకు practicalగా యీ question, Budjet Session లోగా వస్తుందనే ఆశ నాకులేదు. అటువంటి Ceiling Bill ప్రభుత్వము ప్రవేశపెడితే ఏప్రిలు మాసములోనో, జూన్‌లోనో శాసనసభ సమావేశము కావచ్చును. మీరు, ప్రభుత్వమువారు అప్పుడొక నిర్ణయముచేస్తే నాకేమిఅభ్యంతరములేదు. అందు

చేత నాగపూర్ కాంగ్రెస్ సెషన్ పూర్తి అయ్యేవరకు మనము వేచి వుండాల్సి వుంటుంది. అంతకంటె నేనిప్పుడేమీ చెప్పలేను.

శ్రీ కె. వెంకటరావు, రెవిన్యూ శాఖామాత్యులు:- నాకు communicate చేయలేదు.

మిస్టర్ స్పీకర్:- చాలా రోజులు ఉన్నవి కనుక యింకా communicate చేయలేదేమో.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం):-On a Point of Order, Sir, ఇక్కడ శాసనసభముందు ఒక బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. Government are seized of the matter. బయటఉన్న ఒకపార్టీ చేసిన నిర్ణయాన్ని బట్టి శాసనసభ ఆలోచించడంగాని, మానివేయడంగాని చేయాలంటే శాసనసభను కించపరచినట్లు, హక్కులకు భంగం కలిగించినట్లు అవుతుంది. వాయిదా కావలెనని ప్రభుత్వము కోరితే ఏ కారణమువలన కావలెనో చెప్పి దానిని ఈ శాసనసభ ముందు పెట్టవచ్చును. తమరు అధ్యక్షులు అయియుండి, శాసనసభ బయట ఒక పార్టీ చేసిన నిర్ణయానికి అవకాశమిచ్చి, మనముందు ఉన్న బిల్లువిషయమై ఆలోచన చేయవద్దుమట సరిఅయినటువంటిదా? ఫలాని కారణమని చెప్పి ప్రభుత్వము వాయిదా అడిగితే సరే, అదిలేకుండ బయట జరిగే పార్టీయొక్క కార్య కలాపాలను తమరు దృష్టిలోపెట్టుకుంటే వాటినిగురించికూడ మేము ఇక్కడ చర్చించుటకు తమరు అవకాశం యివ్వవలసి వుంటుంది. ఆ విషయమంతా మీరు ఆలోచించాలి.

మిస్టర్ స్పీకర్: ఇందులో ప్రైవేటు ఏమీలేదు. ఆల్ఇండియా కాంగ్రెస్ పార్టీ కమిటీ విశేషాలు పత్రికలలో బ్రహ్మాండంగా వచ్చాయి. ప్రభుత్వంవారు నన్ను అడిగారు. పరిస్థితి ఇట్లా ఉన్నదని, సెలెక్టు కమిటీని సమావేశపరుస్తూపోతే మధ్యలో వారు ( A. I. C. C. ) ఏమైనా instructions యిస్తూవుంటే వాటికీ, యీ కమిటీ పనికి సంబంధం లేకుండా ఉంటుందనీ, అదిబాగుండదు కనుక యిప్పుడు వాయిదా యిప్పించి కాంగ్రెసు సమావేశం అయిన తరువాత సెలెక్టు కమిటీని పిలవమని వారుఅడిగారు ప్రభుత్వం కోరిక మీదనే నేను ఆ ప్రకారం చేశాను. లేనిచో మీకు ఇబ్బంది. వారు withdraw చేసుకొంటే చేసుకోనీయండి. వారుమంచివారు కారని మీరు చెప్పవచ్చు. అందులో తప్పులేదు.

శ్రీ యం. నాగిరెడ్డి (మాచెర్ల):- జనవరి నెలలో ఏ కారణము వల్లనైనా ఈ విషయంతేలకపోతే ఇంకొక సంవత్సరం దీనిని వాయిదా వేయాలంటె (postpone చేయాలంటే) చేస్తారా? లేక ఇప్పుడు మీరు నిర్ణయించినది ఆఖరు తేదీయేనా?

మిస్టర్ స్పీకర్:— నాకు ఒకసారివేయుటకు అధికారము ఉన్నది. ఇప్పుడు మళ్లీ fix చేశాను. తరువాతి వ్యవహారం సెలెక్టు కమిటీ చేతులలో వుంటుంది. మొదటి జాయింట్ సెలెక్టు కమిటీ తేది స్పీకరు వేయాలన్నారు. వేశాను. తరువాత నేను చేసేది ఏమీలేదు. అక్కడ మీకు ఏమికావలెనో చెప్పుకొనండి. I have nothing to do.

[ *Mr. Deputy Speaker in the Chair* ]

శ్రీ యన్. వెంకయ్య (అద్దంకి): అధ్యక్షా :ఈ సమావేశం ఎంతవరకు ఉంటుందో తెలియచేస్తారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇవ్వాళ 11 గంటలకు Business Advisory Committee సమావేశమయినప్పుడు తెలుస్తుంది.

## GOVERNMENT BILL

### *The Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958.*

శ్రీ బి. శ్రీరామమూర్తి : అధ్యక్షా :- ఇదిచాల ముఖ్యమైన బిల్లు. కాని ఈ బిల్లులోని అంశములను చూస్తే యిది ముఖ్యమైనదికాదని తెలుస్తుంది. ఏమయినప్పటికి ఈ అంశం చాలాముఖ్యం. గ్రామాలలో ఉన్న సామాన్య ప్రజానీకానికి వృత్తి కల్పించవలసిన చట్టము. దేశంలో self employment ఉన్నదని total labour force లో నూటికి 71 మంది ఉన్నారని ప్రభుత్వ అంచనా. National income కు కూడ వారి contribution చాలా ఉన్నది. సోషల్‌గాగాని ఆర్థికంగాగాని వారికి importance ఏమీలేదు. వారిలో production Capacity అభివృద్ధి చేసేందుకు తగుచర్యలు తీసుకొనబడలేదు. Large Scale Industries నుంచి వారి మీద వస్తున్న pressure, ఈరెండు sectors మధ్య conflict విపరీతముగా ఉన్నది. ఈ రెండు ప్రధాన పరిస్థితులు మనముందు ఉన్న ముఖ్య సమస్య:—

"Increased employment and larger earnings" ఈ రెండూ సాధించుట యీచట్టముయొక్క ప్రధాన ఉద్దేశం అయితే చాలాసంతోషించవలసిన విషయము. కాని ఆదేసమస్య అయినప్పుడు యిదిచాలా ముఖ్యమయిన జాతీయ

విధానంలోకి పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల national policies ను formulate చేయుట ముఖ్యం. ఈ జాతీయ విధానంలో "to create appropriate operative conditions and to afford protection from competition of large-scale industries" ఈ రెండూ ప్రధాన విషయములు. ఆలోచించి అటువంటి policy ని evolve చేయాలి. ఒక ప్రక్క operation conditions ఏర్పాటు చేయడమేకాదు. రెండవప్రక్క పెద్ద పెట్టు బడి పరిశ్రమలనుంచి వచ్చే యిబ్బందులను తొలగించాలి. ఇది ప్రధాన పాలసీకి సంబంధించిందికాబట్టి అటువంటి policy ఏమిటో నిర్ణయించి శాసనసభముందు ఉంచడం న్యాయమైన పద్ధతి. ఇటువంటి ప్రోగ్రాము ఒక Blue print రూప ములో ప్రణాళిక రూపములో targets నిర్ణయించేసి సంవత్సరమునకు గాని లేక రాబోయే నాలుగయిదు సంవత్సరములలో సాధించేది యింత—అనే కార్యక్రమములో ప్రణాళిక ఉంచితే దానిని పరిశీలనచేసి ఎంతవరకు బాగున్నదో, ఎంతవరకు బాగుండ లేదో చెప్పుటకు అవకాశం కలిగేది. దానిని ఖండించుటకుగాని, ఆమోదించి బలపరచు టకు గాని అవకాశం ఉండేది. అటువంటి ప్రధాన జాతీయ సమస్యను వెనక్కునెట్టి, ఇందులో ఒక బోర్డును ఏర్పాటు చేశారు. చేయవలసినపని అంతా యీ బోర్డు చేస్తుం దని functions నిర్ణయించి ఒక catalogue క్రిందయిచ్చారు.

ఈ బిల్లులో ఉన్న ప్రధానమైన విషయము "ఫంక్షన్ ఆఫ్ ది బోర్డు." ఆ బోర్డు వారు తమ ఫంక్షన్స్‌ను ఏరకంగా నిర్వర్తిస్తారు అన్నది యీ బిల్లులో లేదని మనవి చేస్తూ శోచనీయమైన యీ బిల్లుపై మాట్లాడవలసిన పరిస్థితి ఏర్పడినందుకు విచారిస్తు న్నాను. ఇప్పుడు ఏర్పాటుచేసిన బోర్డులో ఛైర్‌మన్‌గారు ప్రముఖపాత్ర వహిస్తారు. మంత్రిగారే ఛైర్‌మన్‌గా ఉంటారు. ఛైర్‌మన్‌గారు చేసే పనిఏమిటో కూడ మనకు తెలి యదు ఆ బోర్డువారు ఏదో నిర్ణయం చేస్తారు. బోర్డువారు నిర్ణయం చేయబోయే పని, ఛైర్‌మన్‌గారు ఇటుపైన చేస్తారని మనము భావించాలి. అదికూడ వారు పూర్తిగా చేస్తారని కాదు. వారు మన వైస్‌ఛైర్‌మన్‌గారికి కొంత అధికారం ఇస్తారు. సెక్రటరీ గారికి కొంత అధికారం ఇస్తారు. ఇది ఏమిటో నాకు అర్థంకావటంలేదు. అసలు ఉన్నటువంటి పరిస్థితి ఏమిటో తెలియనటువంటి దుస్థితి ఏర్పడిందని నేను మనవి చేస్తున్నాను. అంతేకాదు, ఈ బిల్లులో కొన్ని కండిషన్స్‌కూడ ఉన్నవి. బోర్డుచేసే పనిని ప్రభుత్వము అంగీకరించవచ్చును; లేక కాదనవచ్చును. ఈ బోర్డుకు ఉన్న అధి కారం కొన్ని లెక్కలు తయారుచేయటమన్నమాట. ఈ విధంగా గుమాస్తాగిరి చేయ టంకొరకు మాత్రమే యీబోర్డువున్నదని నాకు బోధపడుతున్నది. గవర్నమెంటువారు

ఒక తేది నిర్ణయం చేస్తారు. ఆనిర్ణయించిన తేదిలోగా బోర్డు, తాను చేయబోవు కార్య క్రమాన్ని ప్రభుత్వంముందు ఉంచాలి. ప్రభుత్వానికి ఆ కార్యక్రమం నచ్చితే, దానిని అమలు చేయటానికి అనుమతి ఇస్తారు. ప్రభుత్వానికి నచ్చకపోతే "తీసివేయండి, లేక, మాడిఫై చేయండి లేదా, ఆల్టర్ చేయండి" అంటారు. ప్రభుత్వం యీ మూడింటిలో ఏదైనాసరే చేయవచ్చు, అందుచేత ప్రభుత్వం బోర్డుచేసే ప్రతి కార్యక్రమాన్ని మార్చటానికి అవకాశం ఉంది. వాటి బడ్జెట్ ఏర్పాటుచేసుకొనే విషయంలోకూడా ప్రభుత్వం అధికారం తీసుకొంది. బోర్డు తయారుచేసిన కార్యక్రమంలో, ఏది అమలు జరపాలి, ఏది వదలిపెట్టాలి, అన్నదికూడా ప్రభుత్వమే నిర్ణయిస్తుంది అంటే అర్థం ఏమిటి? ఈబోర్డు కేవలం కొన్ని అంకెలను ప్రభుత్వంముందు ఉంచేందుకు మాత్రమే ఉపయోగింపబడుతుంది. ఇదే ప్రభుత్వ ఉద్దేశమైతే, ప్రత్యేకించి బోర్డు ఎందుకు ఏర్పాటు చేయాలి? గవర్నమెంటుయొక్క ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులోని ఉద్యోగస్థు లద్వారా యీపని చేయిస్తే సరిపోతుంది. కాబట్టి ప్రభుత్వం ఒక బోర్డును ఏర్పాటుచేసి, దానికి ఏరకమైన కార్యక్రమాలు చేయటానికికూడా అవకాశం లేకుండా చేయటం సరైన పద్ధతికాదు.

ఈ బోర్డులో 14 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం యీ 14 సభ్యులు ఏర్పడే ఉన్నారు. ఈ బోర్డు ఆంధ్రప్రాంతంనుండి వచ్చిన సభ్యులతో నిండిఉంది. తెలంగాణా ప్రాంతంలో ఉన్న బోర్డు రద్దుఅయినతర్వాత, దానిని, దీనిని కలుపుతామని చెప్పారు. అక్కడఉన్న సభ్యులను ఏరకంగా చేరుస్తారని అడుగుతున్నారు. బోర్డులో 14 మంది సభ్యులు ఉండాలని నిర్ణయం చేశారు. అప్పుడే ఆ 14 మందిని ఏర్పాటు చేశారు. త్వరలో తెలంగాణా బోర్డు రద్దు అయిపోతున్నది. కాబట్టి యీ బోర్డులో తెలంగాణాప్రాంతానికి ఏవిధంగా ప్రాతినిధ్యం ఇస్తారో అర్థంకాదు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్టేట్ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చేసిన ప్రతి పనికి బాధ్యత యీ ప్రభుత్వానికి ఉంటుందని, వారుచేసిన అప్పులు, లావాదేవీలపై పూచీ వీరికి (యీ బోర్డుకు) ఉంటుందని యీ బిల్లులో చెప్పారు. ఇది మొత్తం ఆంధ్రప్రదేశ్ స్టేట్‌కు ఉద్దేశించబడిన బిల్లుకాబట్టి, ప్రస్తుతం తెలంగాణాలో ఉన్నటు వంటి బోర్డువారు చేసిన లావాదేవీలు యీ బోర్డుకు సంక్రమిస్తాయనే క్లాజు యీ బిల్లులో పెట్టినట్లయితే బాగుండేది. ఈ బోర్డు నిర్వహించవలసినటువంటి కార్య క్రమములు కేవలం బోర్డు సభ్యులు మాత్రమే నిర్వహించుటకు సాధ్యపడక పోవచ్చును. అందుచేత కొంతమంది అసోసియేటెడ్ మెంబర్సును నియమించు టకు ప్రభుత్వం అధికారము తీసుకొన్నది. ఆ అసోసియేటెడ్ మెంబర్సు గవర్న

మెంట్ పిలిచినపుడు వస్తారు; వెళ్లిపొమ్మన్నప్పుడు వెళ్లిపోతారు. వాళ్లకు వోటు చేసే అధికారంలేదు. వారియొక్క హోదా యీ విధంగా వున్నది. ఈ బోర్డు యొక్క ముఖ్యమైన ఫంక్షన్స్ నిర్వహించే అవకాశం యీ అసోసియేటెడ్ మెంబర్సుకు లేదు. ప్రభుత్వం పర్పాటు చేయబోయే అడ్‌హాక్‌కమిటీలలో యీ అసోసియేటెడ్ మెంబర్సు ఉండటానికి వీల్లేదు. ఈ విధంగా యీ బిల్లులో ఉన్నది. అంటే, మానసికంగా కృంగిపోయిన మనుషులు, ప్రభుత్వం చెప్పినది చేయటానికి సిద్ధంగా ఉండే మనుషులు మాత్రమే అందులో అసోసియేటెడ్ మెంబర్సుగా ఉంటారు. ఈ విధమైనటువంటి బిల్లు మనముందుకు తీసుకురావటం చాలా విచార కరమైన విషయము. నేను ముఖ్యమైన రెండు, మూడు విషయాలు మనవిచేసి సెలవు తీసుకొంటాను.

1 Provision of adequate initial capital.

2. Supply of improved means of production.

3. Organizational, financial, technical and mechanical aids for the preservation of spheres of production.

4 Avoiding conflict between large-scale industry and small-scale industries—

ఈ పనిని ప్రభుత్వం యొక్క ఇష్టా యిష్టాలమీద ఆధారపడిన ఏ ఇద్దరు ముగ్గురు మనుషులతోనో కూడిన కమిటీ చేయలేదు. ఇది ఒక నేషనల్ ప్రోగ్రామ్ క్రింద చేయవలసి ఉంటుంది. లెదర్, సోప్, పేపరు, ఇవన్నీ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌గా తయారు చేయవచ్చును. కాని కరస్పాండింగ్ లార్జ్‌స్కేల్ ఇండస్ట్రీస్ కూడ ఉన్నవి. అటువంటి సందర్భంలో యీ రెండింటికి కాన్‌ఫ్లిక్ట్ రాకుండా చూడవలసి ఉంది. ఇది చిన్న సమస్యకాదు. చేనేత వస్త్రాలకు సంబంధించి ఉన్నటువంటి ఇబ్బందులను ప్రభుత్వం ఏ రకంగా పరిష్కరించలేని పరిస్థితిలో ఉన్నదో మనకందరకు తెలుసు. కాబట్టి యీ సమస్య కేవలం 14 మంది కూర్చుని పరిష్కరించుటకు సాధ్యమయేది కాదు. కాబట్టి ఆ ప్రోగ్రామ్ అంతా శాసన సభముందు ఉంచాలి. విలేజ్ ఇండస్ట్రీస్‌ను అభివృద్ధిపరచవలసి ఉన్నది. వీటిని ఉద్ధరించటానికి, వీటికి సహాయం చేయటానికి ఒక ఖచ్చితమైన ప్రోగ్రామ్ ఏర్ప డాలి. ఈ స్మాల్‌స్కేలు ఇండస్ట్రీస్‌లో సనాతనంగా వస్తున్నటువంటి విధానాలు

పనికిరావు. ఎలక్ట్రిసిటీచేత ఎక్కువ ప్రొడక్షన్ సాధించటానికి ప్రయత్నం చేయాలి. జపాన్‌లో, చిన్నపరిశ్రమల అభివృద్ధి ఏవిధంగా సాధించబడిందో చూచుటకు కేంద్రప్రభుత్వం ఒక కమిటీని పంపించటం జరిగింది. మన స్టేటుగవర్నమెంట్ కూడ ఆ విధంగా ఒక కమిటీని ఎందుకు పంపించకూడదు? ఇప్పుడు ఏర్పాటయిన బోర్డు ప్రభుత్వ అధీనంలో ఉంటుంది. వారు చేసే పని యీ బిల్లులో లేదు. వారుచేయవలసిన పని ఎప్పుడో నిర్ణయించ బడుతుందట. ఆ బోర్డు చేసే పనిలేదు కాబట్టి, ఆ బోర్డుగురించి నేను మాట్లాడవలసిన అవసరంలేదు. కేంద్ర ప్రభుత్వము చేత ఏర్పాటుచేయబడిన బోర్డు ఒకటి ఉన్నది. దాని కార్యక్రమం నడుస్తున్నది. కొన్నివేల మంది అక్కడ పనిచేస్తున్నారు. అక్కడ కొన్ని లక్షల రూపాయలు వ్యయంచేస్తున్నారు. కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసే బోర్డుకు ఇటువంటి అధికారాలు, హక్కులు అన్నీ అంగీకరిస్తున్నారా? వారుచేసేపని ఒకటి, వీరు చేసేపని ఒకటి. అందువల్ల యీ రెండూ అమలులో ఉంటే, రెండూ ఒకేకాలంలో పనిచేయడం జరుగుతుందా? ఈ విషయం clarify చేయమని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం వేసిన ప్రోగ్రాంలో ఒక ముఖ్యమైన విషయం ఉంది. అది main responsibilty. Co-ordinate చేయడానికి, Technical and Financial aid చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన Board ఉపకరిస్తుంది. రాష్ట్రంలో ఏర్పడ బోతున్న బోర్డు executive functions తీసుకొంటున్నది. ఇదే నిజమైతే ఈ బోర్డుకు విస్తృతమైన అధికారాలు, functions ఉన్నాయి. ఒక్క executive మాత్రమేకాదు. ఇంత విస్తృతమైన అధికారాలు ఒక బోర్డు నిర్వహించలేదని, దీనికి ఒక సమగ్రమైన ప్రణాళిక, ఒక Blue print తయారుచేయాలని మనవి చేస్తున్నాను. అది శాసనసభముందు ఉంచి, సభవారి అంగీకారం తీసుకొన్నతరువాత, దానిని అమలు చేసేదానికి ఒక బోర్డును వేస్తే అర్థం ఉంటుంది. అధికారం తెలియని బోర్డును, ఈ బోర్డులోని మనుషుల నిర్లక్ష్యాన్ని మనం ఆమోదించాలి, ఆశీర్వదించాలంటె ప్రయోజనంలేదని మనవి చేస్తున్నాను. ఈ అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు నానమస్కారాలు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సుమారు పదకొండు మంది సభ్యులు మాట్లాడవలసి ఉన్నది. ఒక గంట చర్చసాగించాలని అనుకొంటున్నాము. కాబట్టి ప్రతివారు అయిదునిమిషాలలో తమ ఉపన్యాసాలు పూర్తిచేయడం మంచిది. అవసరమైతే రెండు నిమిషాలు ఎక్కువ ఇస్తాము.

*Sri Vasudev Krishanji Naik: (Sultan Bazar)*

*Mr. Speaker, Sir,* This Bill has been introduced by the Government, and will extend to the Telangana area also. It has many good things; it has been drafted on the basis of experience gained in the working of the Boards in the other States and also of the Board at the Centre.

The nominations that have been made very recently are really laudable—I do not mean to refer to the personalities who are working there now and the question of nomination is left to the Government—but the policy and the principle on which the Government have thought fit to nominate persons, who are not Parliamentarians, to this Board is praise worthy. Persons who are devoted to khadi work, persons who are well-versed with the technique of khadi and village industries, have been nominated or elected, whichever be the process in the Central Government or in the Bombay State. The composition of the Board is really very good: the members have got time, and they have the aptitude and inclination to work for the development of the Khadi Board, which is a very really essential feature. The objective of the Bill, as has been stated by the hon. Minister, is to strengthen the village people, to ameliorate their condition. Though we cannot completely strengthen their economic condition we can help people to improve their present condition. While inaugurating the Board, the Chief Minister, it has been reported, said that the Board would soon be reconstituted. I feel that the same policy should be maintained, namely-that persons who are exclusively for khadi work, persons who devote time for it and love that work, should alone constitute that Board.

About election, when the Minister is the Chairman of the Board, I do not know on what basis the Vice-Chairman has been a nominated one?. The Vice-Chairman seems to

be the working Chairman, because the Minister being busy with all other activities of his, the Vice-Chairman would be busy with the work connected with the Board; and if quick decisions have to be taken—as indeed they often require to be taken—he should count upon the support of the members who constitute the Board. In this context, therefore, if, instead of nomination, the members are allowed to elect the Vice-Chairman themselves, there would be a smooth working of the Board, and the functions will, if I may say so, have a rapid progress. The hon. Minister in charge of the Bill could not, in his speech, tell us on what grounds it has been decided that the Vice--Chairman has to be nominated. The working of the Boards in Bombay and Mysore, is quite satisfactory. That the members should not be parliamentarians is a good policy, and the Commission has been doing very good work. When you have made the Minister to continue as Chairman, I do not see why the Vice-Chairman should be nominated. There are four members on the Government side—the Planning Officer, The Commerce & Industries Director, Finance Secretary, etc. should necessarily be there, because there would be co-ordination and correlation. As such, I feel, on the face of it, the Vice-Chairman should be elected from among the members of the Board, and that will lend strength for the whole body itself.

It has been stated that the Board is purely an advisory body. I do not know how this could be. The Board has to plan; they have to organize; and they have to implement the work connected with the development of Khadi and Village Industries. For all these things, if we say that the Board is merely an Advisory Board, the function would be delayed: their programmes and schemes will have to be sent to Government for sanction.

With the introduction of Ambar Charka, occasions arise which require quick decisions to be taken; and if this were to be merely an Advisory Board, there will be a lot of delay, with the result that the very spirit of these plans will be frustrated consequent upon these delays. There is much to do in this field; there is great responsibility to be taken; and for the proper and satisfactory working of the functions entrusted to the Board, it must work independently.

I think with the working of the Board, when the Bill is extended to Telangana, the trust that is working now in Telangana area, and the co-operative societies that are functioning in the Telangana area,-will receive additional help, and co-operation from the Board Members. In the financial memorandum, it has been said that for the whole of Andhra Pradesh it is tentatively estimated to cost Rs. 54,900/-. From my experience, I may tell this House that this is a very small sum at the disposal of the Board. With Rs. 54,900 as non-recurring and Rs. 5 ,000/- as recurring expenditure, I feel the progress of the Board would not be so satisfactory as we wish it should be. In Mysore, the financial aspect is estimated at Rs. 1½ lakhs. The trust that is working in Telangana is of the order of 60 or 70 thousand. With a wide area of 20 districts, when the operation of the Bill is extended, with this Rs. 54,900/- it would not be possible to have sufficient staff and attain the progress that we envisage

I think the Bill is necessary, and has come at a right moment; and when it is extended throughout the Andhra Pradesh, it would look to the needs of the people in villages and in rural areas. With a little change as regards the vice-chairmanship, and with more financial aid given to it, the Bill promises to achieve good results.

The policy that has been adopted, namely, nominating only non-parliamentarians in the Board and also people who love and promote khadi and village industries, is conducive to the progress that we visualise; and I am sure that one and all will appreciate all these aspects in the Bill.

I thank you, Sir, for the opportunity given to me.

శ్రీ యన్. సి శేషాద్రి (రాయదుర్గ్) అధ్యక్షా: ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొని వచ్చినందులకు అభినందిస్తున్నాను. తెలంగాణా రాష్ట్రానికి సంబంధించి నంతవరకు, ఇదివరకే యిటువంటి బిల్లు ఒకటి ఉన్నది. దానిని ఆంధ్ర ప్రాంతానికి కూడ అనువర్తింప జేయాలని చాలా రోజులనుంచి ప్రభుత్వం యోచిస్తున్నది. అతి త్వరిత కాలంలోనే ఆంధ్ర ప్రదేశ్ అంతకు ఒక సమగ్రమైన బిల్లును తీసుకొని రావడం చాల ఆనందదాయకము. Rural economy subsidiary, rural industries గురించి ఈ బిల్లులో ఉన్నది. భూసంస్కరణలను త్వరలో తీసుకొని రావాలని మనమందరం అనుకొంటున్నాము. భూమిపైన ఒత్తిడి తొలగించాలంటే subsidiary rural industries చాలా అవసరం. ఈ పరిశ్రమలు ఇంతవరకు ప్రభుత్వ ఆదరణ, సహాయం లేకుండా ఉండిపోయినవి. ఆ పరిశ్రమలను అభివృద్ధి చేయుటకుగాను ఒక బోర్డును స్థాపించుటకు బిల్లు తీసుకొనిరావడం చాల ముదావహమైన విషయం. చాలా రోజులుగా అతిముఖ్యమైన చేనేత పరిశ్రమ ఎన్ని యిక్కట్లకు గురి అవుతున్నదో మనమందరం చూస్తూనే ఉన్నాము. వారికి ఏవిధమైన ప్రోత్సాహము లేకుండా, కోపరేటివ్ ఫీల్డులో కేవలం ఏ 40%, 35% మందికో తప్పితే మిగిలిన వారందరికి ఏసౌకర్యాలు లేక, వారి బట్టకు గిరాకీ లేకుండా ఉండడం మనం చూస్తూనే ఉన్నాము. ఈ పరిస్థితులలో ఖాదీ కార్యక్రమం కనక మనం తీసుకున్నట్లయితే, వేలకొలది లక్షలకొలది చేనేత కార్మికులకు, పని కల్పించడానికి అవకాశం ఉంటుంది. కేవలం హేండులూము వీవర్సు కంటె ఖాదీ వీవర్సుకు అదనంగా లాభం ఉంటుంది స్పిన్నింగు, వీవింగు రెండూ కూడా ఉండడంవల్ల యింట్లో ఆడవాళ్లకు మగ వాళ్లకు కూడ పని కలుగుతుంది. ఈవిధంగా మన రాష్ట్రంలో అలజడి పరుస్తున్న చేనేత పారిశ్రామికుల సమస్యలను కొంతవరకైనా, ఈ ఖాదీబోర్డు స్థాపనద్వారా పరిష్కరించవచ్చునని నేను భావిస్తున్నాను. మనం ఈ రోజున better me.hods ను అవలంబించవలసియున్నది. విదేశాలలో చూచినట్లయితే, జపానులో నూటికి 50 మందికి పైగా ఈ కుటీర పరిశ్రమలమీదనే ఆధారపడి జీవిస్తున్నారు. అదే విధంగా

స్విడ్జర్లండులో నూటికి 70, 75 మంది ఆధారపడియున్నారు. ఇంగ్లండులో ఏ షెఫీల్డు కట్లరీ ప్రపంచ ప్రఖ్యాతి వడసినదో, అది చేతి పరిశ్రమగానే ఈ రోజుకు కూడ ఉన్నది. కాబట్టి చేతిపరిశ్రమలతో తయారయ్యే వస్తువులు, వినోదార్థముగానో, లేక ధనవంతులకు అందుబాటుగా ఉండే విధముగానో లేక సామాన్యులకు ఉపయోగించే విధంగానో తయారు కావాలని మనవి చేస్తున్నాను. ఈరోజున స్విడ్జర్లండులో తయారు అయ్యేవస్తువులలో ముఖ్యంగా చేతిగడియారాలు చేతిపరిశ్రమగానే ఉన్నవి. అదే విధంగా మన దేశంలోకూడ ఈ చేతి పరిశ్రమలలో, నిత్యావసరమైన వస్తువుల తయారు కావాలి. ముఖ్యంగా సబ్బుల పరిశ్రమ, జోళ్ల పరిశ్రమ. ఈ ఖాదీని కనుక మనం అభివృద్ధిపరచినట్లయితే, చాలామంది జనానికి ఇందులో పనిచూపించడానికి వీలుకల్గుతుంది. ప్రస్తుతం మనరాష్ట్రంలో ఉన్న చేతిపరిశ్రమలు localized గా ఉంటూఉన్నాయి. అవి కొన్ని ప్రాంతాలలో మాత్రం ప్రాముఖ్యం వహించి, మిగతా ప్రాంతాలకు ఆ పరిశ్రమ విషయం తెలియకుండానే ఉన్నది. ముఖ్యంగా అటువంటి వాటిని కనీసం ఆ జిల్లాలో వరకైనా వ్యాప్తి చెందునట్లు ప్రయత్నించాలి. కనీసం ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క చేతిపరిశ్రమాభివృద్ధికైనా మనం పూనుకోవలసి యున్నది. రాయలసీమలో చేనేత పరిశ్రమ ముఖ్యమైనది. ఒక్కొక్క తాలుకాలో 3, 4 వేల మగ్గాలు చొప్పున ఉన్నాయి. నేటివరకు అక్కడ చిన్న చిన్న కో-ఆపరేటివ్స్ తప్ప, ఖద్దరు పరిశ్రమాభివృద్ధికి గాని, దానిని ప్రోత్సహించడానికి గాని ఏ విధమైన కార్యక్రమమూ లేదు. అటువంటి చేనేత కేంద్రాలలో అంబర్ చరఖాయొక్క ప్రాముఖ్యం బాగా ఉంటుంది. అందుచేత అంబరు చరఖా శిక్షణ కేంద్రాలను జిల్లాకు కనీసం ఒక్కటి చొప్పునఅయినా స్థాపించినట్లయితే చాలాఉపయోగంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఈ చేనేత కేంద్రాలు ఉన్నచోట్ల, ఖాదీ సంస్థలను ఏర్పాటు చేసినట్లయితే గ్రామాలలో పని కల్పించినవాళ్లం అవుతాము. ఒక్క విషయం మాత్రం చెప్పి సెలవు తీసుకొంటాను. వైస్ ఛైర్మన్ నామినేషన్ విషయంలో శ్రీ నాయక్‌గారు చెప్పినది చాలా సమంజసముగా ఉన్నది. ఎందుచేతనంటే Chairman తమ కార్యకలాపాలలో తీరుబడిలేకుండా ఉన్నప్పుడు వైస్ ఛైర్మన్ ముఖ్యమైన పనులు చూడవలసి ఉంటుంది. అటువంటి సందర్భంలో సభ్యులయొక్క నమ్మకమునకు, గౌరవానికి పాత్రులైనవారు వైస్ ఛైర్మన్‌గా ఉండడం మంచిది. కాబట్టి వైస్ ఛైర్మన్ పదవి నామినేట్ చేయకుండా, ఎన్నికద్వారా తీసుకునేటట్లు అవకాశం కల్పిస్తే బాగుంటుందని తమ దృష్టికి తీసుకొనివస్తూ, అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):-అధ్యక్షా! ఈ బిల్లు, ఈ కమిటీ ఏర్పాటు ఎప్పుడో జరగవలసి యున్నది. దీనివల్ల ఆంధ్రరాష్ట్రం యిదివరలో ఎంతో నష్టపడింది. రెండవ పంచవర్ష ప్రణాళికలో పాత ఆంధ్రరాష్ట్రానికి 6 కోట్ల 31 లక్షల రూపాయలు ఈ స్కీము క్రింద అలాటు చేసిఉన్నారు. కాని ఇప్పటికి ఎంత వసూలు చేసుకున్నామో తెలియదు. ప్రతి సంవత్సరముకూడా అప్లయి చేయడం lapse కావడం జరుగుతోంది. ఆంధ్రప్రాంతానికి స్టాట్యూటరీ బోర్డు లేకపోవడమే కారణం. అందుచేతనే మనకు రావలసినసొమ్ము రాకుండా పోయినది. ఈ బోర్డు స్థాపనకు ఆర్డినెన్సు తీసుకొని రావడం అవసరం అనే విషయంపై నాకు యిప్పటికీ అనుమానం లేకపోలేదు. అయితే యువకులైన మంత్రిగారు అతిఉత్సాహంతో పనిచేయాలని ఆశించి ఈఆర్డినెన్సును తీసుకొనివచ్చారు. కాని ఆయన భావం ఉన్నట్లుగ ఆయన ఎక్కిన గుఱ్ఱం పరుగెత్తదు. ఆ గుఱ్ఱం బ్యూరోక్రటిక్ గుఱ్ఱం. కొరడాలతో కొట్టినా పరుగెత్తదు. ఆర్డినెన్సులు తెచ్చినా అంతే! దానికి సంబంధించిన రూల్సును ఇంతవరకు తీసుకొనిరాలేదు, దీనివల్ల ఆయన మనోభావం విఫలమైనది పైగా ప్రజాస్వామిక పద్ధతి ప్రకారం తీసికొని రావలసిన దీనిని అలాగాక బ్యూరోక్రటిక్ పద్ధతి ప్రకారం తీసుకొనివచ్చిన అప్రతిష్ఠకు మంత్రిగారు గురికావలసి వచ్చినదని చెప్పక తప్పదు. ఇప్పటికైనా సరిగా దీనిని నడిపితే మంచిదే! అంతేగాక 'ఈ ఆజ్ఞప్రకారం ఈపనులు చేయాలి' అనిచెప్పి జి. ఓ. యిచ్చేపద్ధతి ఉన్నది. ఇంతవరకు ఆ జి. ఓ. లు రాలేదు. అవి వచ్చినట్లయితే, ఆర్డినెన్సు తరువాత వచ్చిన బిల్లు మీదచర్చ చేయడానికి వీలుగా ఉండేది. ఇప్పుడు అదిరానందువల్ల నిరుపయోగం అయినది. ఇందులో అనేక కార్యక్రమాలు యిచ్చారు. ఇంతకుముందే, ఆంధ్ర ప్రాంతంలో కొన్ని పరిశ్రమలకు యిచ్చినటువంటి డబ్బు, ఈ సంవత్సరము యిచ్చినటువంటిది అన్ని వివరంగా నాయక్‌గారు వివరించి చెప్పారు. ఈ financial commitments కు చాలాచిన్న మొత్తాలు చూపించడం జరిగింది. ఇందులో మొత్తం 59 వేలు రికరింగుగాను, 4 వేలు నాన్‌రికరింగుగాను చూపెట్టారు. అసలు ఈ డబ్బు యీబోర్డు ఖర్చులకోసమా? లేకగ్రాంటు యిచ్చేదానికా? మన ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద Cottage Industries కు 30 లక్షల 59 వేల గ్రాంట్లుగాను, 45 లక్షల 96 వేలు అప్పుగాను ఖర్చు చేయవలసిన అవసరం ఉన్నది.

హైదరాబాదు ప్రాంతానికి ద్వితీయప్రణాళిక మొత్తంలో 570 లక్షల రూపాయిలను ఇచ్చారు. హైదరాబాదు ప్రాంతంలో కొద్దిగానైనా ఖర్చు అవుతున్నదేమోకాని ఆంధ్ర ప్రాంతంలో ఖర్చుకాకుండా నిలబడిపోయింది. కమిటీ

ఏర్పాటు చేస్తున్నారనే సంతోషమే కాని కమిటీకి ఉన్న అధికారాలు కాని నిర్వహణ విధానం కాని చూస్తే ఏమాత్రం సంతృప్తికరంగా లేదు. ఇది పనిచేస్తుందనే విశ్వాసం కూడా లేదు. అనాధశరణాలయాలలో మాదిరి ఎవరికో కొందరికి స్థానం ఇవ్వడానికి చూస్తున్నారేమోననే అనుమానం కూడా ఉన్నది. వేరే పనిలేనివారి కెవరికైనా employment create చేస్తున్నారేమో. సభ్యులకు employment చూపించ డం కాకుండా దేశంలో employment ను చూపించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ కమిటీ ఏమిచేయాలో All India Khadi Board వారు ద్వితీయ ప్రణాళికలో ఒకమాట చెప్పారు.

"In other words, while the Board's main responsibility would be the co-ordination of effort and provision of technical and financial assistance and guidance wherever necessary, the executive responsibility for the programme will largely rest in the State Boards."

Cottage Industries Board వారు publish చేసిన పుస్తకం లోనిది. ఈ policy క్రింద నాలుగు సంవత్సరాలనుంచి ఏమిచేస్తున్నారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను ఏమీ చేయలేదు. Policy requirements గా చెప్పిన నాలుగు పద్ధతులను అవలంబించలేదు.

1. Reservation of sphere of production.
2. Non-expansion of large-scale industries and imposition of cess on large-scale industry.
3. Arrangement for supply of raw materials.
4. Co-ordination for research, training etc.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో దరఖాస్తులు పెట్టుకున్న వారికి జవాబురాని దౌర్భాగ్య స్థితి తప్ప ప్రభుత్వం effective గా చేసినదిలేదు. All India Khadi Board, ఆంధ్రప్రదేశ్‌లో చాలాపనులు చేస్తోంది. Initiative తీసుకొని తమ organization ద్వారానే చేస్తున్నది. దానిని replace చేసి రాష్ట్ర బోర్డు నడుపుతుందా; లేక All India Board నడుపుతుందా అనే anomalous position ఏర్పడింది. నేను provinicial autonomy కావాలనేవాణ్ణి; decentralisation కావాలనేవాణ్ణి. అయినా ఈ సభ్యులనియామకం వ్యవహారం చూస్తే, నావిశ్వాసాలు ఎట్లావున్నా, జరుగుతున్న పనికూడా చెడుతుందేమోననే

భయంలేకపోలేదు. ఈ సిద్ధాంతాన్ని వదలాలి అనికాదు. Effective గా పని చేసే constructive workers ను మాత్రమే వేయాలి. కావలిసిన మనుషులను కొంతమందినైనా సంతృప్తిపరచక పోతే ఎట్లా అనే nepotism దృష్టితో డబ్బు తినేవాళ్లను దీనిలో వేయడంవల్ల అప్రతిష్ట పాలయే అవకాశంలేక పోలేదు. Cottage Industries అంటే All India level లో ఒక అభిప్రాయం ఉన్నది. ఇక్కడ ఉండే కమిటీలు సరిగా పనిచేయడం లేదని grants మాత్రం తీసుకుని function చేయడం లేదనే అభిప్రాయం ఉన్నది. ప్రణాళిక ప్రకారం self employment ను కలిగించేవి ఈ cottage industries. భూసంస్కరణలు వచ్చి సేవింగ్సు అమలు చేసిన తరువాత వీరందరికి ఏమి చూపిస్తాము? మనకు చిన్న పరిశ్రమలు మాత్రమే ఉన్నాయి. పెద్ద పరిశ్రమలు లేవు. కుటీర పరిశ్రమల క్రింద 5 కోట్ల రూపాయలు 5 సంవత్సరాలలో ఆంధ్రలో ఖర్చుచేయువలసి ఉన్నది. ఆంధ్ర ప్రదేశ్‌లో దాదాపు 8 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయవలసి ఉన్నది. ఇంతవరకు ఖర్చుచేసినదానికి అభివృద్ధి పరిశ్రమలలో కనుపించడంలేదు. ప్రభుత్వం cottage industries విషయంలో సవతి తల్లి ప్రేమకన్న ఇంకా యెక్కువ ప్రేమ చూపించారని చెప్పక తప్పదు. కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇస్తున్నారు కనుక ఆంధ్ర ప్రాంతంలో ఇబ్బంది పడుతున్నారు కనుక ఈబిల్లును తెచ్చారే కాని ఒకstate policy క్రింద self-employment create చేసే ఉద్దేశంతో తెచ్చిన బిల్లు కాదిది. ఈ విధానం మారకపోతే ప్రయోజనం లేదు. ప్రభుత్వంCottage industries అని కొన్నింటిని నిర్ణయించింది. అందులో సాంప్రదాయసిద్ధమైన ఖాదీ ఒకటి. అంబరు చరఖా కార్యక్రమం అందులోనిదే. దంపుడు బియ్యం, తేనెటీగల పెంపకం. బెల్లం, నూనె పరిశ్రమ, చేతి కాగితం, కుమ్మరం, తోళ్ల పరిశ్రమ, తాటిబెల్లం మొదలైనవి కూడా ఉన్నాయి. ఇవి కాక గృహనిర్మాణం అనేది చాలా ముఖ్యమైన స్కీము. ఇందుకు అవసరమైన ఇటుకలు వగైరాలు కుమ్మరివారు చేయవలసి ఉన్నది. ఉత్పత్తి చేయగానే సంతోషంకాదు. అది అంతా అమ్ముడుపోయే మార్కెటు కావాలి. పాతరకంగా కుండలుచేస్తే కొనేవారెవరూలేరు. అందుకు క్రొత్త standards కావాలి. దానికి research కావాలి, ఇది అంతా development కు అనుకూలమైన పద్ధతిలో ఉండాలి. చర్మకారకులు రాష్ట్రం మొత్తంమీద నిరుద్యోగంలో ఉన్నారు. ఎప్పటికైనా వారికి 'మంచిరోజు' వస్తుందోలేదో తెలియదు. సోవియట్ యూనియన్ మనదేశపుచెప్పులను ఎక్కువగా కొంటున్నది. హైదరాబాదు పట్టణంలో మాత్రం వీరు Societies గా ఏర్పడి కొంతవరకు పని చేస్తున్నారు. మరొక సంగతి; Indian Registration

Act క్రింద రిజిష్టరు చేసుకున్నారే, Co-operative Societies Act క్రింద రిజిష్టర్ చేసుకున్నారే అన్నారు, ఈ సొసైటీలను గురించి. Co-operative Societies Act క్రింద రిజిష్టర్ చేసుకుంటే ఏ కొంచమైనా ప్రయోజనం ఉంటుందేమో కాని మామూలుగా రిజిష్టర్ చేసుకోవడం వల్ల ప్రయోజనం లేదు. రూ. 60 లు రిజిష్ట్రారుకు ఇస్తే జవాబుదారీ లేకుండా రిజిష్టర్ చేసివేస్తాడు. ఎవరికి డబ్బు ఇవ్వాలో ఉద్యోగస్థులకు అర్థంకాదు. రిపోర్టు వ్రాయడానికి Assistant Director of Industries and Commerce వెడితే సొసైటీ పెట్టి 10 సంవత్సరాలైనా చేసిన పని మాత్రం కనిపించదు. సర్టిఫికేటు మాత్రం గోడకు ఉంటుంది. Cottage Industries కు డబ్బు తీసుకొనడం; మరునాడు ఎవరూ కనిపించకపోవడం జరుగుతున్నది పరిశ్రమకు ఖర్చు అయే మార్గం మరొకటి ఉన్నది. ఇండియా ప్రభుత్వమువారు పోస్టల్ డిపార్టుమెంటులో ఖద్దరు బట్టలనే సప్లయి చేయాలని పెట్టారు. జనం అంతా, మంత్రులతోసహా, వాడేవి విదేశీ సరదా వస్తువులు, అందరు Cottag Industries ను ప్రోత్సహించాలని ఆ వస్తువులను కొనాలని చెబుతుంటాము. మొన్ననే ఎవరో ప్రశ్న అడిగారు - మీ అబ్బాయిని చక్కటి convent లో చదివిస్తున్నారేమి ? మాపిల్లలు మాత్రమే చెట్టు క్రింద బడిలో సంస్కృతం చదుకోవాలా: మీ అబ్బాయి మాత్రమే ఎల్లకాలమూ అధికారం వహించాలా? అని. ఈ బోర్డునిర్మాణంలో పొరపాట్లు కనిపిస్తున్నాయి. అన్ని అధికారాలు ప్రభుత్వమే తీసుకున్నది. Regulations ఏమిటో తెలియదు తెలంగాణా కమిటీ రద్దుఅయిపోతే ఆ 19 మందిని మాత్రమేవేస్తే తక్కినజిల్లాలసంగతి ఏమిటి? జిల్లాలకు ప్రాతినిధ్యం ఇస్తారా? లేక పరిశ్రమలకు ప్రాతినిధ్యం ఇస్తారా? లేక మీకు ఆప్తులుగా ఉండేవారినివేసి మీకష్టాలను తీర్చుకోడానికి ఈబోర్డును ఉపయోగపరుస్తారా అని నేను అడుగుతున్నాను. ఈ సంఘం పెట్టడం బాగానే ఉన్నది. కాని ఏఉద్దేశంతోప్లా నింగులో Cottage Industries Board కావాలనిఅన్నారో దానికి వ్యతిరేకంగా ఇది అంతా జరుగుతున్నది. ప్రభుత్వం సరియైన విధానం అవలంబించకపోతే లాభంలేదు. నాయక్ గారు మాట్లాడుతూ workers గా ఉండే వారిని ఇందులో వేయాలని అన్నారు.ఇందులో నిర్మాణకార్యక్రమంలోపని చేస్తున్నవారు కొంతమంది లేకపోలేదు. వారినై నా జ్ఞాపకంవచ్చి వేసినందుకు సంతోషం-అయినా వారు మాత్రం ఏమిచేయగలరు? వారికి voice లేదు. అంతా Secretariat వారిదే అధికారం, డిపార్టుమెంటుద్వారా డబ్బు ఇవ్వడానికి వీలులేదు. అందుచేత బోర్డు పెట్టమన్నారు; పెట్టారు అధికారం మరొకరిది, Industries department నిద్ర

పోతోంది; ఎవరికి సహాయం చేయడంలేదు డిపార్టుమెంటును బాగా పెంచారు బాగానేఉంది. కాని productive force గా employment ను పెంచేటట్లు లేదు. ఈ స్థితిలో లాభంఏమిటి. Cottage Industries list చదివితే చాలా time పడుతుంది. 150 వరకు Cottage industries ను చేర్చవలసియున్నది ఓ నాలుగైదు మాత్రంచేర్చారు. చాపయున్నాయి; Cottage industries లెక్కలోలేవు, ఇంతవరకు మీరు list out చేసిన జాబితాను షెడ్యూలుగా చేరిస్తే బాగుంటుంది. ఎప్పుడో వేస్తారు చేర్చినట్లు. గజిట్ లో వేస్తాం, జనానికి తెలియదు తెలిసి డబ్బు అడిగేసరికి డబ్బు అయిపోయింది అంటారు. అయిదు సంవత్సరాలనుంచి పడుతున్న బాధ ఇది. ఏ Cottage industries కు డబ్బు ఇస్తారో తెలియదు ఉద్యోగులను అడిగితే details తెలియవు అంటారు ప్రభుత్వాన్ని అడిగితే మాదికాదు, డిపార్టుమెంటువారిది అంటారు. ఎవరిని అడగాలో తెలియదు. ఆకాశాన్ని అడగాలేమో తెలియదు. All India వారిని అడిగితే మీ గవర్నమెంటు ద్వారా అడిగితే కాని విచారించము; మీకు కమిటీలేదు అంటారు ఈ పరిస్థితి అయిదు సంవత్సరాలనుంచి జరుగుతున్నది. ప్రథమ ప్రణాళికలో failure అయినాము; ద్వితీయ ప్రణాళికలో కూడా failure అవుతున్నాము దీనిని అంతా సరిచేసుకోవలసి యున్నది. దీనికి Ordinance తెచ్చారు; దీని repercussions అర్థంచేసుకున్నారు. విమర్శను అర్థచేసుకున్నారు. అయినా యింతవరకు రూల్సు ఎందుకు తయారుచేయలేదు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- రూల్సు తయారైనాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అవికూడ ఇక్కడ పెట్టినట్లయితే చర్చించడానికివీలుగాఉండేది. చాలాసంతోషించేవారము Functioning అంతా రూల్సులో ఉన్నది, రూల్సుఅన్నీ ప్రెసిడెంటు చేతుల్లోఉన్నాయి. ప్రెసిడెంటు అధికారులు వైస్ ప్రెసిడెంటు చేతులలో ఉన్నవి, వైస్ ప్రెసిడెంటు నామినేషన్ ప్రెసిడెంటు చేతులలో ఉన్నది. Functioning ఎవరి చేతులలో లేకుండా పోయింది. బిల్లువచ్చింది సంతోషమే, కాని ఏమీలేని బిల్లుఇది. భర్తవచ్చినాడన్నమాటే కాని, ఆస్తిలేదు. దీనిని మొత్తంమార్పు చేయకపోతే లాభంలేదు. Cottage Industries అంటే పప్పు బెల్లంగా తినటంఅనే అభిప్రాయంతో తన అనుయాయులకో, ప్రమింగే వారికో, misappropriate చేసేవారికో ఇచ్చేపరిస్థితి తీసుకురాకుండా employment potentiality ని పెంచే ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ నామకహా తెచ్చిన బిల్లును నామకహా అంగీకరిస్తున్నాను

శ్రీ ఎ. బి నాగేశ్వరరావు (రాజమండ్రి) :—అధ్యక్షా ! ఈ బిల్లు తెచ్చినందుకు చాలసంతోషము. ఆంధ్రలో 1954వ సంవత్సరములోని ఒక G. O. ప్రకారము ఒక Advisory Board వుంది. తెలంగాణాలో 1958 Act ప్రకారము ఒక Statutory బోర్డు వుంది. ఈ పరిస్థితులలో 24 తేదీన శాసనసభ సమావేశము కానున్నపుడు నవంబరు 3 తేదీన ఒక Ordinance ఎందుకు issue చేయవలసి వచ్చిందో నాకు అర్థము కావడములేదు. ఇది చూస్తే Government Machanism లోని part and parcel గా కనపడుతోంది తప్ప, అంతకంటె ఏమీలేదు. All India Village Commission కు President గా ఒక అనధికారి వుంటాడు అలాగే ఇక్కడ కూడ అనధికారినే పెట్టితే బాగుండేది. చాలా రోజుల నుంచి దేశసేవచేసి గాంధీగారి ముఖ్య శిష్యులు, చిన్ననాటినుంచి ఖద్దరు పరిశ్రమలో పనిచేసినవారు అయిన డా॥ పట్టాభి సీతారామయ్యగారు ఈ వూరిలో వున్నారు. మనకు అనుకూలముగా వున్నవారిని ఎందుకు ఉపయోగించుకోలేదో నాకు అర్థము కావడములేదు. ఆయన ఖాదీమీద, ఖాదీ ఎకనమిక్సు మీద అనేక పుస్తకాలు వ్రాశారు. అటువంటి వారి సర్వీసు ప్రభుత్వము ఎందుకు ఉపయోగించు కొనడము లేదు. పార్లమెంటు మెంబరు అయిన కల్లూరి సుబ్బారావుగారు చాల కాలమునుంచి ఖాదీ ఉత్పత్తి విషయములో పనిచేశారు. వారు ఎందుకు పనికిరాలేదో నాకు అర్థము కాలేదు. ఈ బోర్డును గవర్నమెంటుతో సంబంధము లేకుండా వుంచితే బాగుండేది. Sri V. L. Mehta తన inauguration speech లో ఈవిధముగా చెప్పారు.

"The Board is intended to be an organization outside the departmental machinery of the Government and is to be composed of experienced workers in the field of Khadi and Village Industries, and a few from the department of the Government"

ఎవరిమీద aspersion లేదు. 1921 నుంచి, అంతకు ముందునుంచి దేశములో త్యాగము చేసినవారు వున్నప్పటికి ఆ బోర్డులో సభ్యులుగా ఎందుకు వేసుకొనలేదు. Non-official సభ్యులలోనుంచి Vice-Chairman కు nomination వుంది. Secretary కి election పెట్టారు. ఏ basis మీద అట్లాపెట్టారు? ఒక statutory బోర్డునుపెట్టినప్పటికి దానికి ప్రభుత్వానికి సంబధము లేకుండాఉండాలి. Finances వీరు ఇస్తున్నారు కాబట్టి control వీరి చేతులలో పెట్టుకొని నడిపిస్తే బాగుండేది. అక్టోబరు నెలలో ఖాదీపై All India Congress కమిటీ meeting

జరిగినప్పుడు హైదరాబాద్ ఖాదీసమితివారు జవహర్‌లాల్ నెహ్రూకి సమర్పించిన రిపోర్టును చూస్తే 1931 లో ఒక చిన్న committee గా start అయినది యీరోజున ఎంతపని చేయుచున్నదితెలుస్తుంది. ఒక ప్రక్కన Handloom Board అని పెడుతున్నారు, ఒకప్రక్కన ఖాదీబోర్డు అనిచెపుతున్నారు గాంధీగారు చాలాకాలము క్రితము.

"I would protect hand-spun Khadi the mill-mades but my strong belief is that Khadi will come into its own without any unseemly war with the mills. But while Khadi has only a limited number of votaries, there the votaries must necessarily preach Khadi in preference to and to the exclusion of yarn and cloth manufactured even in the mills. To give the option is to kill Khadi." అన్నారు.

అటువంటి పరిస్థితులలో ప్రభుత్వము ఖాదీని ఎంతవరకు ఉపయోగిస్తున్నదీ ప్రశ్నిస్తున్నాను. క్వాజీ గవర్నమెంటు బాడీలలో కాని మునిసిపాలిటీలలోగాని, జిల్లాబోర్డులలోగాని ఎంతవరకు ఉపయోగించేటట్లు orders ప్రభుత్వము issue చేస్తున్నదీ మనవి చేస్తున్నాను.

*Sri A. Bhagavantha Rao* : On a point of information, Sir.

*Mr. Deputy Speaker* : Does hon. Mr. Nageswar Rao want to yield ?

*Sri. A. B. Nageswara Rao* : No, Sir.

*Sri A Bhagawantha Rao* : On a point of information, Sir.

*Mr. Deputy Speaker* : The hon. Member does not want your information perhaps.

శ్రీ ఏ. బి. నాగేశ్వర రావు : 26 వ Section చూసినట్లయితే "All the members, officers and employees of the Board are deemed to be public servants".

Members కూడ public servants ఎట్లా అవుతారో నాకు అర్థము కాలేదు. V. L. Mehta గారు తన inauguration address లో ఈవిధముగా చెప్పారు.

"The staff working in the Board is not like the staff engaged under any ordinary department of the Government. It must consider itself as a group of social servants and so should be members of the Board."

అటువంటి పరిస్థితులలో ఈ బోర్డును ప్రభుత్వములో ఒక part and parcel గా చేయడము ఏమిబాగుగాలేదు అని చెప్పకతప్పదు. నాయక్‌గారు చెప్పినట్లు ఈ village industries మీద 54,900 ఖర్చు పెట్టుతున్నాము. 1954 సంవత్సరములో issue చేసిన Advisory Board యొక్క ఆస్తులు, అప్పులు, దావాలు అన్నీ దీనికి సంక్రమిస్తాయని అన్నారు. హైదరాబాద్‌లో State Board వుంది. హైదరాబాద్ State Board dissolve చేసినతరువాత వాటియొక్క ఆస్తులు అప్పులు దీనికి సంక్రమిస్తాయనడంలో ఎక్కడ mention చేయలేదు. 28వ Sectionలో Board Rules చేస్తామన్నారు. 29 వ సెక్షనులో regulation చేయుటకు బోర్డుకు power ఇచ్చారు. Boardను form చేసి చాలరోజులు అయింది. చేసినప్పటికి ఆ rules గాని regulations గాని, సభవారిముందు ఇంతవరకు పెట్ట లేదు. ప్రతి stage లోను control వుంది Audit report పంపించాలి. Budget పంపించాలి. Administration report పంపించాలి. ఇవన్నీ పంపించినతరువాత ఒక స్కీమునుంచి ఇంకొక స్కీముకు reappropriate చేస్తే ఎక్కువఅయినట్లయితే గవర్నమెంటు approval కావాలసివుంది. 200 రూ॥ల కంటె ఎక్కువ జీతగాడు వున్నట్లయితే ప్రభుత్వము యొక్క approval కావాలని వుంది. Secretary కి, Vice-Chairman కి అన్ని powers ఇస్తున్నారు. Chief Executive Officer ను వేస్తున్నారు. ఈ Officer ఏమి చేస్తారో అర్థము కావడములేదు. Board constitution లోనే, not less than 14 members అన్నారు. అంటే ఇంకా ఎక్కువగా వుండడానికి అవకాశము వుంది. వారికి ఇష్టము వచ్చినపుడు members ను కలుపుకొనవచ్చునేమో అర్థము కావడములేదు. ఇందులో 4 నలుగురు ఆఫీసర్లు ఎందుకు వుండాలి. Finance Department నుంచి Industries department నుంచి ఇద్దరినో ముగ్గురినో తీసుకొంటే బాగుండేది. Management Committee, Standing Committee, Sub-committee, Adhoc Committeeలు ఇవన్నీవుండాలన్నారు. అవి వచ్చినప్పుడు ఒక్కొకచోట ఒక్కొక్క member ను associate చేసుకొనవచ్చును. అతణ్ణి వెళ్లిపొమ్మనడానికి అవకాశము వుంది. ఖాదీనిగాని,

Village industries ని గాని ప్రోత్సహించే విషయము దీనిలో ఏమాత్రము లేదు. దీనిని పునరాలోచించి ఈ బిల్లును మరల తీసుకొని వస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ యమ్. యస్. రాజలింగం (చిల్లంచెర్ల) :— అధ్యక్షా : ఈ బిల్లు చాల ప్రాముఖ్యత యిచ్చిందని అనుకొంటాను ప్రపంచంలో విద్యుచ్ఛక్తి సంపద ఎక్కువైన కొద్దీ, ప్రతి గ్రామానికి అందచేయడము ద్వారా గాంధియన్ సూత్రము ప్రకారము పరిశ్రమలపట్ల ఎక్కువ శ్రద్ధ చూపబడుతున్నది. మారవలసిన అవసరం కూడ వుంది. వికేంద్రీకరణకు, కేంద్రీకరణకు solution మన దేశములోనే వస్తుం దని నానమ్మకము. Time చాల తక్కువగా వుండుటవలన 2, 3 విషయాలు చెప్పి వదిలి పెట్టవలసివచ్చింది. ముఖ్యముగా 3 వ సెక్షనులోని విషయాలను గురించి యెక్కువగా చెప్పాలని అనుకొంటున్నాను. దీనిలో 14 మంది సభ్యులుంటున్నారు. నలుగురు అధికారులు వుంటున్నారు, సభ్యుల కనీససంఖ్య 14. సభ్యులెంతమంది వుం టారు? అధికారులెంతమంది వుంటారు, అనే సమస్య పెద్దదికాదు. Finance Department, Commerce and Industries Department, యిట్లాగే రోజువారీగా మన పరిశ్రమలతో సంబంధించిన శాఖలు ఎన్నివుంటాయో అన్నింటికీ ప్రాతినిధ్యం వహించే సభ్యులు దీనిలో వుండాలి. అంతేకాకుండా వీరు తమ శాఖలనుండి ఒక Clear cut policy ని పొందివున్న పక్షంలోనే యీ పని నడుస్తుంది. లేకపోతే కేవలం టపాపనిచేసే ఆఫీసర్లుగా వుండిపోవడం జరుగు తుంది; అసలు పని జరగదని మనవిచేస్తున్నాను. "ఇది ఖాదీబోర్డుయొక్క పాలసీ. Commerce and Industries officer యింతదూరం వరకే ఆ బోర్డుకి సలహాయిచ్చి finalize చేయవచ్చును" అనే clear cut instructions, ministerial leval లోనో, working level లోనో యేదో ఒక స్థాయిలో యివ్వ వలెను. Nomina'ion విషయంలో శ్రీవాసుదేవ నాయక్‌గారు చెప్పిన సాంప్రదా యంతో నాకు భిన్నత లేదు. కేవలం Parliamentarians తోనే వున్న కమిటీని పెడితే అది నడవకపోవచ్చు. అట్లాగే Parliamentarians తో రోజూ చేయిచేయి కలుపు కునిపనిచేసే వారిని పెట్టినా యివి నడవవేమోనని మనవి చేసుకుంటున్నాను. మన Stretch of imagination అంత దూరమేకాదు, యింకా ముందుకు తీసుకువెళ్లి మరికొన్ని qualifications ఎందుకు పెట్టకూడదు? ఒక సభ్యుడు అనుకునేవాడు. పది సంవత్సరాలు ఒక constructive centre ని నడిపినవాడై వుండాలి, లేక ఒక centre లో యింత production చేసినవాడై వుండాలి, లేక యీ training institution పెట్టిన వాడై వుండాలి, అట్టివారు దొరకకపోతే exceptions

ప్రభుత్వం ఎప్పటికప్పుడు చేసుకోవచ్చు. దొరికేపరిస్థితులలో యిటువంటి restrictions ఎందుకు పెట్టుకోకూడదని అడుగుతున్నాను. Restrictions లేనందువల్ల అనేకచిక్కులు యేర్పడుతున్నాయి. శ్రీ నాగేశ్వరరావుగారు చెప్పిన అంశాలు ఆలోచించవలసినవే. శ్రీ సుబ్బారావుగారు, మేమంతా పుట్టకముందు నుంచి ఆ ఉద్యమంలో వుండి వుండవచ్చు. కాని వారు ఖాదీ బోర్డులో లేకపోయి నందువల్ల వచ్చే reaction కూడా కొంత ఆలోచించాలేమో అనుకుంటున్నాను. ఏమీలేదని వారనుకోవచ్చు. వారట్లా అనుకోవడం సహజం, అందుకేవారు పెద్ద వారైనారు. ఇట్లా నేను భావించడం కూడా సహజమే అందుకోసమే నేను యువ కుడుగా వుంటున్నాను. కొన్ని qualifications పెట్టాలంటున్నాను. Long standing institutions వున్నాయి. కేవలం హైదరాబాదులోనే కాదు. ఖాదీ పని అంటే హైదరాబాదు రాజకీయాలు అంటే,హైదరాబాదులోనే అనే conception యిదివరకు హైదరాబాదు ప్రభుత్వంలోను, క్రిందవున్న తెలంగాణా భాగంలోనూ వుండేది. నేను అది మారాలంటున్నాను. జిల్లాలలో కేంద్రాలున్నాయి. 1942 వ సంవత్సరంనుంచి అంతకు ముందునుంచీ నడుస్తున్న కేంద్రాలున్నాయి. ఆ కేంద్రా లకు కూడా దీనిలో పరోక్షంగాను ప్రత్యక్షంగాను కొంత ప్రాతినిధ్యం ఏర్పడాలని కోరుతున్నాను. నాకు ఖాదీ బోర్డు working లో ఇంతో అంతో మొదటినుంచీ సంబంధంవుంది. వరంగలు సర్వోదయ సంఘం అనేపేరుతో 300 అంబరు చర ఖాలు నడుపుతున్నాము. ఉన్న ఖాదీ కేంద్రాలలో రాణింపుగా నడిచే వాటిలో అది ఒకటనే పేరు వచ్చింది. కేంద్ర విధానాలకు ఖాదీ బోర్డు విధానాలకీ working లో conflict వస్తున్నదని నా అనుభవం ఖాదీని అభివృద్ధిచేయాలనే ప్రధాన విధానంలో conflict లేకపోవచ్చు. అంబరు చరఖాలు తయారు చేయాలంటే యేవిధముగా, యే process లో, యే పద్ధతిమీద చేయాలి? ఏ institutions చేత చేయించాలి? లేక యెవరిచేత చేయించాలి? ఏ technician చేత చేయించాలి? Technical opinion differ అయినప్పుడు యేమిచేయాలి? ఆ చిక్కులను పరిష్కరించడానికి Central Khadi Board యొక్క nominee ప్రతిబోర్డు లోనూ వాటితరఫున వుండాలి. పాతకాలపు కార్యకర్తలు చాలమంది వున్నారు. వారిలోనుండి తీసుకోనివ్వండి. లేదా బోర్డు సమావేశానికి హాజరయ్యేటట్లు పంపిం చండి. Central nominee వుంటే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. బోర్డు ఉపాధ్యక్షుని nomination ఉచితంకాదు. ఎన్నిక వుండాలనే నా అభిప్రాయం. మనం ఏ steps కోరుకున్నామో కనీసం వాటియందైనా పూర్తి విశ్వాసంగల ఉపా ధ్యక్షుడు లేకపోతే దైనందిన కార్యకలాపాలలో యిబ్బంది కలుగుతుంది. మనం 14

మందిని కోరుతున్నాం. ఆ 14 మందికైనా విశ్వాసం వుండే మనిషిని పెట్టే అవకాశం వారికి యివ్వాలి. అంబరు చరఖాలో ఒక తీగ పోయిందనుకోండి. అప్పుడు వెంటనే techinicians ను పిలిచి statistical reports లో వ్రాసి "springs అన్నీ చెడిపోయాయి కాబట్టి యీ కేంద్రం పనిచేయడం లేదు"అనే వారితో పనిచేయడం చాలా కష్టమే, ఆ spring పోవడానికి ఆ అమ్మాయి తప్పుచేసినదా? ఏ పరిస్థితులలో పోయిందని అంతో యింతో అర్థం చేసుకునే హృదయం కావాలి. దానిని సరీగా అర్థం చేసుకునేవారు రావాలి. అందుకోసం election చాలా అవసరం. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు rules కూడా మాయెదుట వుంటే సులభం అయ్యేది. బోర్డు కార్యదర్శి ఎన్నుకోబడినవారై వుండాలా? ప్రభుత్వంచేత నియమింపబడినవారై వుండాలా? లేక Member Secretary గా వుండాలా? అనే అంశంపై నిబంధనలలో delegation of powers దగ్గర పెట్టుకుంటే నేను చెప్పగలిగే వాడను. కేవలం ఎన్నుకోబడిన కార్యదర్శి fitin కాకపోవచ్చు, ఒక్కొక్కప్పుడు నియమించబడిన కార్యదర్శికూడా fitin కాకపోవచ్చు. Delegation of Powers ఏ స్థాయిలో చేస్తారో దానిమీద ఆధారపడి వుంటుంది. నిబంధనలు వుంటే clear cut గా సలహాలు యివ్వగలిగే వాడను.

శ్రీ యం. రాజేశ్వరరావు:- [దివి-రిజర్వుడు] అధ్యక్షా: గత కొన్ని సంవత్సరాలనుండి కేంద్ర ఖాదీ కమీషనువారు కుటీరపరిశ్రమలకు యిస్తున్న ఆర్థిక సహాయం సంపాదించడంలో ఎన్నో బాధలు పడుతున్న యీ సమయంలో రాష్ట్రానికి ప్రత్యేకంగా బోర్డును నిర్మిస్తూ యీ బిల్లును తీసుకువచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. అయితే మేము అనుకున్న స్వరూపం యీ బిల్లులో లేనందుకు కొంత విచారం కలుగుతున్నది. చాలావరకు దానికి autonomy వుంటుందనుకున్నాం. కాని యీ బిల్లును మొత్తం పరిశీలన చేస్తే సభ్యులను నియమించడం మొదలుకొని ఉపాధ్యక్షుని నియమించడం, బోర్డు లెక్కలన్నీ ప్రభుత్వంవారి control కు లోబడి తయారుచేయడం, బోర్డువారు చేసుకున్న procedural regulation ను మార్చే హక్కు ప్రభుత్వం సంక్రమింప చేసుకునే వరకూ చూస్తూంటే యిది కేవలం నామమాత్రపు Advisory Board గా మిగిలిపోతుందేమోనన్న సందేహం తప్పకుండా కలుగుతుంది. అందుచేత ఏ ఆశయంతో యీ బోర్డు వస్తుందని యిదివరకు ఆశించామో అది పూర్తిగా పూజ్యం అవుతుందనే అనుమానం లేకపోలేదు. అయితే మంత్రిగారు దీనిని పదుద్దేశంతో తెచ్చామని అనుకుంటే అనుకోవచ్చు. ఇప్పుడు గౌరవసభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని మరొకసారి యీ

బిల్లును పరిశీలన చేయవలసినదిగా మనవిచేస్తున్నాను. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మొట్టమొదటగా ఈ బోర్డులో సాధ్యమైనంతవరకు ప్రభుత్వ interference తక్కువగా వుండేటట్లు ప్రయత్నం చేయాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. శ్రీ గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు యిది సభ్యత్వం యివ్వలేనివారికి అనాధశరణాలయంగా మారకూడదు. శ్రీ రాజలింగం గారు కొన్ని సూచనలను చేశారు. కుటీర పరిశ్రమలలో అనుభవం వున్నవారికి ప్రాతినిధ్యం యిచ్చే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. జిలా పరిషత్తులలోను ప్లానింగు కమిటీలలో కూడా మనం nominate చేసిన కలెక్టరు Chairman గా వుండి, non-official Vice-Chairman గా వుంటాడు. అందుచేత సభ్యులనుండి కార్యదర్శిని ఎన్నుకున్నట్లే Vice-Chairmanని కూడా ఎన్నుకుంటే బాగుంటుంది. ఈ అంశంపై గౌరవ సభ్యులందరికీ ఏకాభిప్రాయం వుందని ఆశిస్తున్నాను. కార్యదర్శినే ఎన్నుకునే అవకాశం కలిగించినప్పుడు Vice-Chairman ను ఎన్నుకోడానికి ఎందుకు అవకాశం కలిగించకూడదు? దానిలోని ఆంతర్యం అర్థం కావడంలేదు. దానిని పునరాలోచన చేస్తారని విశ్వసిస్తున్నాను. కుటీరపరిశ్రమలలో ముఖ్యమైనవి చేనేత, ఖాదీ, తోళ్లను పదునుపెట్టుట (Tanning) అని మంత్రిగారికీ సభ్యులకు తెలుసును. అందుచేత మొదటినుంచీ Tanning కి ప్రత్యేకంగా Tanning Board కావాలని దానిని statutory basis మీద నిర్మించాలని అడుగుతూవచ్చాము. పోయిన 21 వ తేదీని జోనల్ చర్మకారక సంఘం ప్రారంభించినప్పుడు మంత్రిగారు, "నేను దీనికోసం తప్పకుండా కృషిచేస్తాను" అని చెప్పారు. అందుచేత ప్రత్యేకంగా Tanning కు ఒక బోర్డు వుండాలి. 13 వ క్లాజు క్రింద ప్రభుత్వమువారు బిల్లులో కొన్ని అవకాశాలు కల్పించినారు. కొన్ని కొన్ని విషయములలో Ad hoc Committees, Sub-Committees ప్రభుత్వమునకు సలహా నివ్వడానికి Constitute చేయవచ్చుని ఆ క్లాజులలో రూపొందించినారు. Sub-committee లో ఆ బోర్డు మెంబర్లు వుంటారు. అదేవిధముగా Standing committees లో కూడ వుంటారు. Ad hoc Committee లో మొత్తము అందరూ వుండనవసరము లేదని ఆ క్లాజులోనే ఉన్నది. ముఖ్యముగా ఖాదీ Tanning మొదలగు వాటికి సంబంధించినంతవరకు ప్రత్యేకమయినటువంటి Ad hoc Committees ను, constitute చేయాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ Ad hoc Committes ను constitute చేసేటప్పుడు 50% of the members, outside the Board నుంచి వుండవచ్చుని వుంది కాబట్టి

ఆయా organising representatives కు యీ Committees లో ప్రాతి నిధ్యము కల్పించాలని నేను కోరుచున్నాను. ఒక ముఖ్యమైన విషయము యీ సంద ర్భములో మనము గమనించవలసివుంటుంది. కేవలము ప్రభుత్వ ఆర్థిక సహాయము లభించినంత మాత్రమున కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహము కలుగుతుందనే అభిప్రా యముతో ప్రభుత్వమువారు గాని యిక్కడవున్న సభ్యులుగాని ఏకీభవించరు. అందు చేత యీ పరిశ్రమలకు తగినటువంటి ప్రోత్సాహమిస్తేనేగాని వాటికి protection వుండదు. Tanning కు సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వమువారు కొన్ని నిర్ణయాలను తీసుకున్నట్లు తెలుస్తున్నది. బాటా మొదలగు పెద్దపెద్ద shoe indus- tries లో మిషన్‌మీద తయారయ్యే Chappals మొదలగు వస్తువులపై 10% excise duty వేయడానికి కేంద్ర ప్రభుత్వము నిర్ణయించినట్లు కనబడుతూవుంది. Commission వారు యీ విధముగానే recommend చేసినట్లు తెలుస్తున్నది. ఇది హర్షించదగిన విషయము. ఈ కుటీర పరిశ్రమలను అభివృద్ధి పరచవలెనంటే కొంత recurring expenditure అవుతుంది. ఈ ఖర్చు Technical experts పైన, మరియు Sales Tax మొదలగువాటిపైన అవుతుంది. Sales Tax మినహాయింపు, free technical assistance యివ్వడము మరియు కుటీర పరిశ్రమలలో తయారయ్యే వస్తువులను వీలయినంతమట్టుకు ప్రభుత్వ శాఖలలో విని యోగము చేయడముద్వారా యీ Village indurstries ను అభివృద్ధి పరచ వచ్చును. 2 సంవత్సరములక్రితము యీ శాసనసభలోనే మన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు కొంత information యిచ్చినారు. మన ఆంధ్ర ప్రాంత ములో సంవత్సరమునకు సుమారు 2 లక్షల 90 వేల రూపాయల విలువగల చర్మ వస్తువులు (ఈ కుటీర పరిశ్రమలలో తయారైనవి) పోలీసుశాఖవారి కోసము కొంటు న్నట్లుగా చెప్పినారు. కాని యిటువంటి work అంతా పెద్ద పెద్ద company లకే యివ్వడము జరుగుచున్నది ఇంకా సరియైన Societies form కాలేదు. ఇందుకు తగిన ఆర్థికస్థోమత లేకపోవడమే కారణము. అందుచేత ప్రభుత్వమే యీకార్యభారాన్ని నిర్వహించి Societies ద్వారా యీకుటీర పరిశ్రమలను అభివృద్ధి పరచవలసి వుంటుంది. అంతేగాకుండా ప్రభుత్వము తమ అవసరములకు యీ కుటీరపరిశ్రమలలో తయారయిన వస్తువులనేవాడి వాటికి marketing facilities కల్పించినట్లయితే యీ Tanning, యింకా యితర పరిశ్రమలు బాగుగా అభివృద్ధి చెందగలవు. ఇక rules కు సంబంధించినంతవరకు గోపాలకృష్ణయ్యగారు మాట్లా డుతూ Co-operative Society పద్ధతినే ప్రోత్సహించ వలెనని, Register- ed institutions ను ప్రోత్సహించడము మంచిది కాదని చెప్పినారు. కాని

వారి సలహాతో మేము ఏకీభవింపలేకుండా వున్నాము Co-operative Societies ఎంత సక్రమముగా యిప్పుడు నిర్వహించబడుతున్నవో మనకు తెలుసును. Court లో ఎన్ని కేసులు నడుస్తున్నాయో కూడ మనకు తెలుసును. Co-operative Societies మాత్రమే సక్రమముగా పనిచేస్తాయి అనే అభిప్రాయము సరియైనది కాదని నేననుకుంటున్నాను. ఈ కారణములను పురస్కరించుకొనే All India Khadi Commission వారు Co-operative Societies ను కాకుండా Registered institutions ను కూడ మనము ప్రోత్సహించాలని తమ ప్రణాళికలో రూపొందించినారు. అందుచేత 1956వ సంవత్సరములో చర్మకారుల సంఘము సమావేశమయినప్పుడు మన ముఖ్యమంత్రిగారు తదితర మంత్రులు కూడా సమావేశమయినారు ఈ Co-operative Societies అంత ప్రయోజనకరముగా లేవని తీర్మానము చేయడము జరిగినది. ఉదాహరణకు మా జిల్లాలో వేల్పూరులో ఒక సంఘము నిర్వహించబడుతూ వుండెను. డబ్బుఅంతా Co-operative Societies లోనే వుంటుంది Buildings కట్టడానికి మార్చిలో పని ప్రారంభించాలని అనుకున్నాము. డబ్బు కావాలని Power of registration ను అడిగితే వారు ఏవో కారణాలు చూపించి కాలయాపన చేయడము జరిగింది. ఈ కాలయాపన వల్ల వచ్చినడబ్బును కూడమనము సక్రమముగా వినియోగించుకోలేకుండా వున్నాము. అందుచేతనే registered institutions ను మనము ప్రోత్సహించడము మంచిదని All India Khadi Commission వారభిప్రాయపడినారు. ప్రభుత్వము ఈ పైన వివరించిన విషయములన్నీ జాగ్రత్తగా పరిశీలించాలని మనవిచేస్తున్నాను. Commission Chairman గారుకూడ యిదే అభిప్రాయమును వ్యక్తపరచినారు. ఈ కుటీర పరిశ్రమలో రాజకీయాలకు తావులేకుండా చూడ వలసివుందనికూడ వారు చెప్పినారు. రాజకీయాలు ఇందులో ప్రవేశించినట్లయితే. ఇతర సంస్థలు ఏ విధముగా నడుస్తున్నాయో అదేవిధముగా యీ కుటీర పరిశ్రమలుకూడా తయారవుతున్నాయని మనము గమనించవలసివుంటుంది. ఏ పేదప్రజల సహాయార్థము యీ కుటీర పరిశ్రమను మనము అభివృద్ధి చేయదలచుకున్నామో, ఆ పేద ప్రజల కోసమయినా m e m b e r s ను Co-opt చేసుకున్నప్పుడుగాని ఏ రాజకీయ దృక్పథము లేకుండా కేవలము పేదప్రజల అభివృద్ధి కాంక్షిస్తున్నవారినే ఎన్నుకుంటె తప్పకుండా యీ బిల్లుయొక్క ఫలితము సిద్ధించగలదు. ఈ విషయాన్ని మంత్రిగారు బాగుగా ఆలోచించవలెనని మనవిచేస్తున్నాను. చివరి విషయముగా marketing facilities విషయములో నేను వారికి ముఖ్యమయిన విజ్ఞప్తి చేయదలచుకున్నాను. మేమంతా మెంబర్లుగావున్న అఖిల భారత చర్మకారక సంఘమువారుmarketing facilities

కోసము 20 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయవలసినదని తీర్మానము చేసినారు. ఈ marketing facilities ను కల్పించడానికి రెండు సొసైటీలను ఒకటి South India లోను, రెండవది బొంబాయిలోను పెట్టవలెనని అనుకుంటూ వున్నాము. అయితే యీ సొసయిటీలను ఏ విధముగా నిర్వహించవలెనన్నది సందేహముగా వున్నది. అందుచేత ప్రభుత్వము ఈ సొసైటీలను నిర్వహించడానికి కొంత సహాయము చేయవలసివుంటుంది. లేకపోతే యీ సొసైటీలను నిర్వహించడము చాలా కష్టము. ప్రభుత్వమువారు యీ సొసైటీలకు తగు ప్రోత్సాహమిస్తారనే ఆశాభావము నాకు వున్నది. అంతేగాకుండా దీనికి ఒక separate Boardను constitute చేయాలని కోరుతూవున్నాను. లక్షలాది మంది పనిచేస్తున్న Tanning Societies ను నాలుగు లేక అయిదింటిని మూసివేయడమువల్ల వీరంతా నిరుద్యోగులు అయి చాలా బాధలు పడుతున్నారు. వీరందరికి రక్షణ కల్పించవలెనని కోరుచున్నాను. కేంద్ర కమిషన్‌వారు సహాయము చేసినంతమాత్రమున యీ సమస్య పరిష్కారము కాదు. State Board వారుకూడ తగు శ్రద్ధ వహించాలి. అందుకోసము వచ్చే session నాటికయినా మంత్రిగారు తమ వాగ్దానము ప్రకారము ఒక నిర్మాణాత్మకమయిన చర్యను తీసుకుంటారని ఆశిస్తున్నాను. Ad-hoc Committees నిర్మాణములో నేను చెప్పినట్లుగా పరిశ్రమలకు సంబంధించినటువంటి వారి ప్రాతినిధ్యముతో వాటిని constitute చేయవలసినదిగా మరొకసారి విజ్ఞప్తి చేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ యస్. వెంకయ్య:- అధ్యక్షా, ఈ చేతిపరిశ్రమల స్కీము 2 కోట్ల మంది ప్రజానీకానికి ప్రయోజనకరముగా వుంటుందనడంలో సందేహంలేదు. ఈ కుటీర పరిశ్రమ అభివృద్ధికి ఎంతో డబ్బు వినియోగించాలని ప్రయత్నిస్తున్నారు. అయితే ఆడబ్బు సద్వినియోగమవుతుందా కాదా అన్నవిషయము మాత్రము సందేహాస్పదముగా వున్నది. ముఖ్యముగా గ్రామాలలోని కుటీరపరిశ్రమలకు ఆర్థిక సహాయములేనందువల్ల అవి మూలపడుతున్నాయి. సాంకేతిక సహాయము లేనందువల్ల కొన్ని మూలపడుతున్నాయి. మరికొన్ని తయారైన వస్తువులకు marketing facilities లేనందువల్ల మూలపడుతున్నాయి. అందుచేత యీ మూడువిధము లయిన సహాయము విస్తృతముగా అందజేయడానికి ప్రయత్నము చేయవలసి వుంటుంది. మన కుటీర పరిశ్రమలపై తరతరాలుగా ప్రసంగాలు చేస్తూ వుండటమే సరిపోతున్నది; కాని అభివృద్ధిమాత్రము కానరాదు. అందుచేతనే మన కుటీర పరిశ్రమలు market పోటీకి తట్టుకోలేకుండా వున్నవి. కుటీర పరిశ్రమలకు

సంబంధించిన సంఘములు త్వరితగతిని నిర్మాణము కావలెనంటే సాంకేతిక సహాయము కావాలి. విద్యుచ్ఛక్తి నూతన పరికరాలు అందుబాటులో ఉండేటట్లు చేయాలి. జపాను దేశములో యీ కుటీర పరిశ్రమ దినదినాభివృద్ధి గాంచుతూ అత్యద్భుతముగా నిర్వహించబడుతున్నదని పరిశీలకులు చెప్పుతూనే వున్నారు. ఆ దేశ పరిశ్రమలతో మన దేశ పరిశ్రమలు పోల్చి చూచినప్పుడు ఎంతో తారతమ్యము కనుపిస్తుంది. అచ్చట వున్న విధానాలను మన గ్రామాలలో ఏ ఏ పరిశ్రమలకు ఎంతవరకు వర్తింప చేయాలన్న విషయములో సందేహములున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యముగా యీ కుటీర పరిశ్రమలకు సాంకేతిక సహాయములేనందువల్ల ఈ పరిశ్రమలలో తయారయిన వస్తువులను అమిత ధరలకు అమ్మవలసి వస్తున్నది. ఈ వస్తువులకు marketing facilities ను కలిగించడానికి ప్రభుత్వము సహకరించ వలసి వుంటుంది అప్పుడే యీ కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి అవకాశముంటుంది. అందువల్ల తప్పనిసరిగా సాంకేతిక విజ్ఞానాన్ని వ్యాపింపచేయటానికి బోర్డు తీవ్రంగా కృషిచేయాలి. అందుకు ప్రాంతీయ అవసరాలనుబట్టి పరిశోధనలను చేయించటం అవసరమని మనవి చేస్తున్నాను. ఆ పరిశోధనలు జరపటానికి పరిశోధనల నిపుణులతో ఒక సలహా సంఘమునువేసి వారి అనుభవాలను తీసికోవాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు వున్న రూపములోనే బోర్డు ఉన్నట్లయితే దానికి తగిన సహకార సహాయములు లభించవేమోనని నాకు అనుమానంగా వుంది. అందువల్ల సాంకేతిక విజ్ఞానంగల నిపుణులను ఈ బోర్డులోచేర్చి, వారి విజ్ఞానాన్ని ఉపయోగపడేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను కొన్ని పరిశ్రమలనే దృష్టిలో వుంచుకొన్నట్లు కన్పిస్తున్నది. ఇంకా అనేక పరిశ్రమలను వుంచుకోవలసిన అవసరం వుంది. ప్రజలకు అవసరమైన వస్తువులు దొరకటం కష్టంగా వుంటున్నది. మంచి మట్టితో పెంకులు తయారు చేస్తే గృహసమస్య పరిష్కారం అవటానికి అవకాశం వుంటుంది. ఈ విధంగానే అనేక పరిశ్రమలున్నాయి. వాటన్నింటిని గురించి శ్రద్ధగా ఆలోచించటానికి వీలుగా నిపుణులతో కూడిన సలహా సంఘానికి బోర్డులో స్థానం వుంచాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- అధ్యక్షా : ఈ బిల్లును గురించి మాట్లాడుతూ చాలమంది గౌరవసభ్యులు ఒక బోర్డును ఏర్పాటుచేయాలని తెలియజేశారు. గ్రామ పరిశ్రమలకు సంబంధించిన సిద్ధాంతాలను గురించి చెప్పనుగాని వీటిని నూతన దృక్పథంతో ఏర్పాటుచేయాలని కోరుతూ atomic age లో ఉన్న మనం అనాది నాగరికతకు పోతామని చెప్పినా అది జరిగేది కాదని, తెలియజేస్తున్నాను.

[ *Smt. T. Lakshmikantamma in the Chair* ]

Electricity ని గ్రామపరిశ్రమలకు వినియోగించటానికి ప్రభుత్వం పూనుకోవాలని నేను కోరుతున్నాను. ప్రభుత్వం ఈ బిల్లును ఇప్పుడు ఎందుకు తీసుకురావలసివచ్చిందో మనం ఆలోచించవలసివుంది. మనం బోర్డును కాన్స్టిట్యూట్ చేసుకొంటేగాని మన స్టేటుకువచ్చే డబ్బురాదు. అందుకే ముందుగా ఆర్డినెన్సును ప్రకటించటం జరిగింది. ఆర్డినెన్సును తేవటం తప్పా, ఒప్పా అనే విషయాన్ని నేను ప్రస్తావించను. కాని గవర్నమెంటు ఏ డిపార్టుమెంటు ద్వారా ఈ వ్యవహారం జరిపినప్పటికీ మేము డబ్బు ఇవ్వమని All India Board వారు తెలియజేయటంవల్ల, ఈ బోర్డును ప్రత్యేకంగా consitute చేయటం అవసరం అయింది. కేవలం వారు పెట్టమన్నారు కాబట్టి పెట్టుకొంటున్నట్లుగావుంది కాని, దీనికి independent functions వున్నట్లు కన్పించటములేదు. బోర్డు నిర్మాణమును చూచినా, దానిపై గవర్నమెంటుకుగల వీటో అధికారాలను చూచినా దానిని నామమాత్రముగనే ఏర్పాటుచేయటానికి ఉద్యుక్తులౌతున్నట్లు కన్పిస్తున్నది కాని దీనికి ప్రత్యేక విధానం వున్నట్లు కన్పించటంలేదు. మంత్రిగారు హైదరాబాదు Act ను ఒక్కసారి చదివివుంటే కొన్ని విషయములు స్పష్టంగా బోధపడేవి. హైదరాబాదు Act లో కొన్ని మంచి విషయాలువున్నవి. కాని వాటిని స్వీకరించకుండా వారికి తోచినవిధంగా ఈ బిల్లును మంత్రిగారు తెచ్చారు. హైదరాబాదు Act ను ఆంధ్రలోకూడ వర్తింపచేయుటానికి మంత్రిగారు ఎందుకు ప్రయత్నింపలేదో నాకు అర్థం కావటంలేదు. దానికి సరైన explanation ఇవ్వాలని వారిని మీద్వారా కోరుతున్నాను.

దానిలోగల ప్రధానమైన లోపాలను చూడవలసివుంది. దానికి 14 కు తక్కువకాకుండా సభ్యులను నామినేట్ చేస్తారు. వారిలో నలుగురు ప్రభుత్వఉద్యోగులుంటారు. ఒక క్లాజులో మంత్రిగారు ఒక కొత్తవిషయాన్ని తెల్పారు. అవసరమైతే ప్రభుత్వఉద్యోగులనుకూడ బోర్డు మీటింగులకు పంపిస్తారు. నలుగురు సభ్యులు తప్పక ప్రభుత్వ సభ్యులుగా వుంటారని చెప్పబడింది. నామినేషన్ పద్ధతి ఎటు దారి తీస్తుందో మన అందరకు తెలుసు. ఎన్నికలకు స్వస్తిచెప్పి, నామినేషనుల పద్ధతిని ప్రవేశపెట్టటమే కాంగ్రెసుపార్టీ ధృక్పథముగా పెట్టుకొన్నట్లు కన్పిస్తున్నది.

విశ్వవిద్యాలయ విషయంలోకూడా ఎన్నికలను రద్దుచేసి ఢిల్లీ పాటర్న్ అని చెప్పారు. దీనివల్ల నామినేషనులు గవర్నమెంటుకు ఉపాంగముగా తయారవుతున్నాయి

తప్పితే సభ్యులు స్వతంత్రంగా వుండే అవకాశంలేకుండా పోతున్నది. నామినేషనులు లేకుండా చేసే మార్గాలు వున్నాయి. జనరల్ ఎలక్షన్సుకువలె ఎక్కువడబ్బు ఖర్చు చేయనవసరంలేదు. అసెంబ్లీ, కౌన్సిల్, జిల్లా బోర్డులనుండి ఎన్నుకోవచ్చును. గృహ పరిశ్రమగురించి రాజకీయవేత్తలకేదీ తెలియదని అనుకోవటం పొరపాటు. గ్రామ పరిశ్రమలనుగురించి తెలిసిన మిత్రులనేకమంది ఇక్కడ వున్నారు. వారితో మనం బోర్డు నిర్మించుకోవచ్చు. శాసన సభనుండి కొంతమందిని ఎన్నుకోవచ్చును. వీరుగాక గ్రామపరిశ్రమలనుగురించి, ఖాదీగురించి బాగా తెలిసినవారు, ఖద్దరులో పుట్టి ఖద్దరులో పెరిగి, దేశంకోసం త్యాగంచేసిన కాంగ్రెసువారిని ఈ బోర్డులో పెడితే ప్రతిపక్షం వ్యతిరేకిస్తుందని అనుకోవటంకూడా పొరబాటని మనవిచేస్తున్నాను. ఉద్యోగులని చెప్పి ఒఖా వేసుకొని ప్రవేశిస్తే ప్రతిపక్షం వ్యతిరేకిస్తుందిగాని, త్యాగంచేసినవారికి, జైలుకుపోయినవారికి ఈ బోర్డులో స్థానంవుంటే వ్యతిరేకించదు, నామినేషనులవల్ల చాలామందికి అసంతృప్తి కల్గుతున్నది. 22 వ క్లాజులో బడ్జెటుకు గవర్నమెంటు అప్రూవల్ కావాలనివుంది. తీసివేతలు, కొట్టివేతలు చేయదలచుకొన్నప్పుడు ఈ బోర్డును ప్రభుత్వం ఎందుకు నిర్మించదలచుకొంటున్నదో నాకు తెలియటములేదు. Condition of service అని దానిలోవుంది. బోర్డులోవున్న సభ్యులను గవర్నమెంటు ఉద్యోగస్తులక్రింద తయారుచేశారు. బోర్డులో సభ్యత్వం సర్వీసుక్రింద ఏవిధంగా పరిగణిస్తారో నాకు అర్థం కావటంలేదు. బోర్డులో సభ్యులుగా వున్నవారు పర్మెనెంట్ సర్వీసులో చేరినట్లుగా గుర్తించి గవర్నమెంటు సర్వీసు క్రింద వారిని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు పంపిస్తే బాగుంటుంది గ్రామపరిశ్రమలయందు అభిమానము, అభిరుచివున్న పెద్దలు దీనిలోవుంటే ఉపయోగకరంగా వుంటుందేమో ఆలోచించి వ్యవహరించాలిగాని "terms of service" అని పెట్టటం అపహాస్యానికి దారితీస్తుందని మనవి చేస్తున్నాను. వీరు గవర్నమెంటు ఉద్యోగస్తులుకారు. service conditions తీసివేయాలి. జీతాలు ఉండాలి అనే సూత్రము అంగీకరించను. ఈ క్లాజు పెడితే అపార్థము కలుగుతుంది. జాగ్రత్తగా పరిశీలన చేయాలి. దీనికి మంత్రిగారు ఛైర్‌మనట! వారు లేకపోతే నడవదా? అంతభయం ఎందుకు? ఆల్ ఇండియా బోర్డుకు ప్రభుత్వ ఉద్యోగులుగాని, కేంద్రమంత్రులుగాని ఛైర్‌మన్‌గా లేరని తెలియజేశారు. వారికి ఏదితోస్తే, వారు ఉద్దేశాలు నెరవేరడానికి ఏ విధానం విలుగా ఉంటే అవి సాధనంగా ఉపయోగించడం తప్ప యీ మంత్రివర్గమునకు యింకొక కార్యక్రమము కనబడుటలేదు. ఆల్ ఇండియా బోర్డులో బయటి పెద్దమనిషి ఒకరు ఛైర్‌మన్‌గా ఉంటే, యిక్కడ బోర్డుకు మంత్రిగారే ఛైర్‌మన్‌గా ఉండాలనడం ఎందుకు? ప్రభుత్వం నామినేట్‌చేసిన సభ్యులు ఎన్నుకొనుట జరిగితే మంత్రికూడ

సభ్యుడుగా ఉంటే, పొరపాటున ఈ మంత్రి ఎన్నుకోబడకుండా పోతాడేమోనని భయము, గాబరా ఎందుకు? ఛైర్మన్‌ను సభ్యులు ఎన్నుకొనే అవకాశం ఎందుకు యివ్వకూడదు? ఇంకా ఉపాధ్యక్షులు, కార్యదర్శి ఉంటారు. ఈ బోర్డు నిర్మాణము ఏ విధంగాను సరిగా లేదని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. డెలిగేషన్ ఆఫ్ పవర్సును గురించిన ఇంకొక ప్రమాదమైన క్లాజు ఉన్నది. పవర్సును అక్కడ ఉన్న employees ను delegate చేయుటకు provide చేశారు. ఈ బిల్లును మంత్రివర్గం చూచారో లేదో అనుమానముగా ఉన్నది. బోర్డుయొక్క అధికారమును మామూలు employees కు delegation చేసే పద్ధతి యింతవరకు ఎక్కడాలేదు.

శ్రీ ఇ. చిన్నప్ప: (మహబూబ్‌నగర్) ఏ employees కు యిస్తున్నారో చెప్పండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- Delegation of powers to employees అని ఉన్నది. Clause by Clause వచ్చినపుడు చెబుతాను. దీనిని అధికారములేని బోర్డుగా తయారుచేశారు. నామినేషన్ పద్ధతి తొలగించవలసిన అవసరం ఉన్నది. సభ్యులను ప్రభుత్వ ఉద్యోగస్థులుగా తయారుచేయడం సమంజసముగా లేదని తెలియచేస్తున్నాను ఈబోర్డు తయారుచేసే పేరూల్సుగాని, బడ్జెటుగాని, దాని వ్యవహారాలనుగాని, modify చేయుటకు ప్రభుత్వము హక్కు కలిగియుండుట సరైన పద్ధతికాదు. Aims and objects లో వ్రాసిన రు. 54 వేల రూపాయలు, సిబ్బందికి అనుకొన్నాను. కాని అది ఈ బోర్డు ఖర్చుపెట్టవలసిన మొత్తం అంటే అది ఏమాత్రం జరిగేదికాదు. కొందరు సభ్యులకు, బోర్డును రద్దు చేసుకొనే అవకాశాలు ఈ బిల్లులో ఏర్పాటుచేసారు. హైదరాబాదు చట్టంలో సెక్షన్సు 12, 13, చూస్తే ఏ పరిస్థితులలో సభ్యులను తొలగించవలెనో, బోర్డును రద్దు చేయవలెనో చెప్పబడియున్నది. ప్రభుత్వము యిష్టమువచ్చినట్లు తొలగించుటకు, రద్దుచేయుటకు అవకాశంలేదు. ఆ క్లాజును ఈ బిల్లులో ఎందుకు incorporate చేయలేదో తెలియదు హైదరాబాదు చట్టంలోని క్లాజు చదివి వినిపిస్తాను:-

"Disqualification for the appointment of Member: A person shall be disqualified for being appointed or for continuing as a Member if he

(i) holds any office or place of profit under the board;

(ii) is found Lunatic or becomes of unsound mind;

(iii) is or at any time has been adjudicated insolvent.

(iv) has directly or indirectly by himself, by his wife or son or by any partner any share or interest in any subsisting contract or employment with, by or on behalf of the Board."

ఈ బిల్లులో అటువంటి క్లాజులు లేకుండాచేశారు. ప్రభుత్వానికి యిష్టము లేకపోతేనో, తమరు చెప్పినది అంగీకరించక పోతేనో సభ్యులను తొలగించడం, బోర్డును రద్దు చేయడం సమంజసంకాదని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. నామకః బోర్డు ప్రభుత్వమునకు ఉపాంగంగా తయారైనది. వీరికి స్వాతంత్ర్యంలేదు. ఈబిల్లును తీవ్రంగా మార్పుచేయవలసిన అవసరం ఉన్నది. దీనిని సెలెక్టుకమిటీకి పంపితే అక్కడ సావధానంగా ఆలోచించి తగిన మార్పులు సూచించుటకు వీలుంటుంది కాబట్టి సెలెక్టు కమిటీకి పంపుటకు మేము అమెండ్ మెంట్ యిచ్చాము. దానిని అంగీకరించి సెలెక్టు కమిటీకి పంపవలెనని కోరుతున్నాను.

*(Mr. Deputy Speaker in the Chair.)*

శ్రీ ఏ. భగవంతరావు: అధ్యక్షా: సుమారు 12 మంది సభ్యులు ఈబిల్లును గురించి మాట్లాడారు. Village Industries ను అభివృద్ధి చేయవలెననే విషయం మీద సభ్యులందరు అకుంఠిత విశ్వాసము చూపించారు. ఇవి ఎలా develop అవుతాయనే ఆవేదన తెలియపరచడం జరిగింది. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను. అయితే కొంతమంది ఆ విషయాలు మరిచి, personalities ను దృష్టిలో ఉంచుకొని సూచనలు చేశారు. అది మంచిది కాదేమోననే అభిప్రాయము నాకు లేకపోలేదు. ఇప్పుడు సభ్యులుచేసిన విమర్శలకు సభ్యులవారిగా గాక. సూత్రప్రాయంగా అన్ని విషయాలకు సమాధానం చెప్పదలచుకొన్నాను. ఒకరు ఈ Village Industries కు Large scale Industries కు పోటీలేకుండా ఉండాలని చెప్పారు. అయితే ఈ బోర్డుయొక్క కార్యక్రమమును సూక్ష్మంగా చెప్పాలి. మన రాష్ట్రంలో

ఈ Small scale Industries, Cottage Industries, Village Industries Development కార్యక్రమం ఏ ఏ రంగంలో జరుగుతున్నదో ప్రత్యేకంగా సభ్యులు గుర్తుపెట్టుకున్నారో లేదోనన్న అనుమానములేకపోలేదు. Small scale Industries Section వేరు Cottage Industries Section వేరు. ఇవి Director of Industries and Commerce ద్వారా అభివృద్ధిచేయుటకు ప్రత్యేక కార్యక్రమములు జరుగుతున్నవని, ఈబిల్లు ప్రత్యేకంగా Village Industries కు మాత్రమే సంబంధించినదని అనే విషయం సభ్యులు గుర్తుపెట్టుకోవాలి. మనరాష్ట్రములో Village Industries అభివృద్ధి చేసుకొనుటకు ప్రత్యేక కార్యక్రమం యింతవరకు లేదు. భారతదేశం మొత్తానికి Khadi and Village Industries కు ప్రత్యేకమైన సెంట్రల్ ఆక్టు ఒకటి ఉంది. ఆ ఆక్టుద్వారా ఒక సెంట్రల్ కమీషన్ ఏర్పడింది. ఆ కమిషన్ యొక్క కార్యక్రమాలను నడిపేందుకు అంతర్భాగంగా ఈ స్టేటుకు సంబంధించి ఈ బోర్డు ఉంటుంది. సెంట్రల్ కమిషన్ యొక్క నిబంధనలు directions ప్రకారం State లో ఉండే Village Industries కార్యక్రమం నిర్వహించడానికి వారిచ్చే డబ్బు అందుకు ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేయవలసినదేగాని అంతకంటే వేరుగా ఈ బోర్డు చేసే కార్యక్రమం లేదు అని సభ్యులకు తెలియకపోవచ్చును ఈ State Board యొక్క functions ఇందులో clear గా చెప్పబడియున్నవి. సెంట్రల్ ఆక్టు నిర్వచించిన functions దృష్టిలో పెట్టుకొని సెంట్రల్ కమిషన్‌వారి directions ప్రకారం యీ కార్యక్రమము నిర్వహించుటకు బోర్డుయొక్క functions, వివరంగా నిర్వచించినాము ఏ కార్యక్రమము జరిగినా, Pattern of assistance వున్నది. దాని ప్రకారము మాత్రమే కార్యక్రమము నిర్వహించడానికి అవకాశం ఉంటుందని తెలుసుకోవాలి. సెంట్రల్ కమిషన్‌వారు నిర్వచించిన Pattern of assistanceకు భిన్నంగా ఏ కార్యక్రమమూ ఈబోర్డు నిర్వర్తించడానికి వీలులేదని సభ్యులకు తెలిసి ఉంటే మంచిది.

మన రాష్ట్రంలో ఉన్న స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, కాటేజి ఇండస్ట్రీస్‌ను డెవలెప్ చేయుటకు, ఆ పరిశ్రమలలోగల ఇబ్బందులను తెలుసుకొని, వాటిని తొలగించుటకు, వాటికి ఆర్థిక సహాయం చేయుటకు కేంద్రప్రభుత్వాన్ని, ఆల్ ఇండియా ఖాదీ కమీషన్‌వారిని అడగటానికి యీ బోర్డును ఏర్పాటు చేస్తున్నాము "ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ స్టాఫ్ యీపని చేయవచ్చుకదా; ఇప్పుడు ప్రత్యేకం యీబోర్డు ఏర్పాటుచేయటమెందుకని" ఒక గౌరవ సభ్యులు ప్రశ్నించారు. బహుశః ఆ సభ్యులకు ఆ స్టాఫ్ చేసే

కార్యక్రమానికి, ఈ బోర్డు చేయవలసిన కార్యక్రమానికి ఉన్న తేడా తెలిసి వుండకపోవచ్చు. ఇండిస్ట్రీస్ డిపార్టుమెంటుద్వారా జరిగే కార్యక్రమం వేరు. విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చేసే కార్యక్రమంవేరు, ఆల్ ఇండియా ఖాదీ కమీషన్‌వారు ప్రతి స్టేటులో ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్‌కు సహాయంచేస్తూ, వాటిని ఇంకా డెవలెప్ చేయాలని చెబుతన్నారు. మన స్టేటులో యీ బోర్డు లేనందువల్ల, వారు ఇస్తున్న ఆ సహాయాన్ని మనం ఇంతవరకు పొందలేకపోవటం జరుగుతున్నది. మనం యీ బోర్డును కాన్‌స్టిట్యూట్ చేసిఉంటే, వారిచ్చే సహాయాన్ని మనం పొందిఉండేవారము. కాబట్టి మనం యీ బోర్డుద్వారా వారియొక్క సహాయాన్ని తీసుకొని, ఇక్కడ కాటేజ్ ఇండస్ట్రీస్‌ను డెవలెప్ చేసుకోవటానికి అవకాశం ఉన్నదని చెబుతున్నాను. బహుశః గౌరవ సభ్యులు అది అర్థం చేసుకొంటే, యీఅభిప్రాయబేధం వచ్చివుండేదికాదేమో. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు లార్జ్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కు మధ్య ఉన్న కాన్‌ఫ్లిక్ట్ పోవాలని కొందరు గౌరవసభ్యులు చెప్పారు వారు చెప్పినదానితో కొంతవరకు అంగీకరించవచ్చును. కాని స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ సెక్టర్‌వేరు, కాటేజ్ ఇండస్ట్రీస్ సెక్టర్ వేరు, విలేజ్ ఇండస్ట్రీస్ సెక్టర్‌వేరు — అనే విషయాన్ని పూర్తిగా గుర్తుపెట్టుకొంటే, అప్పుడు, లార్జ్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన విషయాలతో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన విషయాలను సమన్వయం చేయడానికి అవకాశం ఉంటుంది. గ్రామాలలో, పూర్వకాలమునుండి వృత్తులుగా కలిగిఉన్న కుటీర పరిశ్రమలవారిని ఎంకరేజ్ చేయటానికి, వారికి సహాయం చేయటానికి యీ బిల్లు ఉద్దేశించబడిందిగాని, లార్జ్‌స్కేల్ ఇండస్ట్రీస్‌తో పోటీపడటానికి ఇది ఉద్దేశించబడిందికాదు. జపాన్‌లోవలె ఇక్కడకూడ కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయాలని కొందరు సభ్యులు చెప్పారు. ప్రభుత్వంయొక్క ఉద్దేశంకూడ అదే. ఈ కార్యక్రమం పూర్తిగా సెంట్రల్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్‌వారు నిర్వహిస్తున్నారు. వారియొక్క రూల్సు అండ్ రెగ్యులేషన్స్‌కు లోబడి ఇక్కడి బోర్డు ఉండటంచేత, ఇక్కడి బోర్డువారుగాని, యీ స్టేటు ప్రభుత్వంవారుగాని. జపాన్‌పోయి, అక్కడి విషయాలు తెలుసుకొని, ఇక్కడ స్వయంగా అమలుజరపటానికి అవకాశం లేదనే విషయాన్ని గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. సెంట్రల్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డువారు ఒప్పుకొన్నవి వాళ్ల పేటరన్ అఫ్ ఎసిస్టెన్స్‌లో నమోదు అయినవి ఇక్కడ అమలులో పెట్టటానికి అవకాశం ఉంటుందనేది సభ్యులు గమనిస్తారని అనుకొంటాను. మార్కెటింగ్ విషయం గురించికూడా చాలామంది చెప్పారు. మార్కెటింగ్ విషయం ఆలోచించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. "విలేజ్ ఇండస్ట్రీస్ మార్కెటింగ్

ఎలా జరుగుతోంది?, ఇంకా ఏవిధంగా మార్కెటింగ్ సౌకర్యాలు కలుగజేయాలి?" అనే విషయం సెంట్రల్ ఖాదీ కమీషన్‌వారు ఆలోచిస్తూనే ఉన్నారు. వారు చెప్పే విధానాన్ని యీస్టేటులో అమలుజరపటానికి సిద్ధంగా ఉన్నాము. వైస్-ఛైర్‌మన్ నామినేషన్‌గురించి కొందరు సభ్యులు విమర్శచేశారు. వైస్ ఛైర్‌మన్‌కు ఎలక్షన్ జరగాలనేది ప్రభుత్వముయొక్క ఉద్దేశము. ఆ ఉద్దేశంతోనే మొదట యీ బిల్లు డ్రాఫ్ట్ చేసినపుడు, వైస్ ఛైర్‌మన్‌కు ఎలక్షన్ జరగాలని యీబిల్లులో పెట్టాము. ఆ బిల్లును ఆల్ ఇండియా ఖాదీ కమీషన్‌కు పంపించాము. మేము ఆల్ ఇండియా ఖాదీ కమీషన్ సభ్యులతో, ఛైర్‌మన్‌తో చర్చించినపుడు, శ్రీ వి.యల్. మెహతాగారు మాకు కొన్ని సూచనలు చేశారు "The Government shall nominate a person as Vice-Chairman of the Board" ఈవిధంగా వారు చెప్పారు. అందుచేత ఆల్‌ఇండియా ఖాదీ కమీషన్ ఛైర్‌మన్ సలహాప్రకారం, వైస్ ఛైర్‌మన్‌కు ఎలక్షన్ ఉండాలని పెట్టిన క్లాజును మార్చి, వైస్ ఛైర్‌మన్‌ను నామినేట్ చేయాలని యీ బిల్లులో పొందుపర్చాము. నలుగురు అఫిషియల్ మెంబర్సు ఉండాలనికూడ ఆల్ ఇండియా ఖాదీ కమీషన్‌వారు సూచించారు. డెవలెప్‌మెంటు కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్. జాయింట్ డెరక్టర్ అఫ్ కాటేజ్ ఇండస్ట్రీస్, డిప్యూటీ సెక్రటరీ ఫర్ ఫైనాన్స్ డిపార్టుమెంట్—ఈ నలుగురు అందులో మెంబర్సుగా ఉంటారు. ఆఫిషియల్స్ నలుగురు ఉండాలని, ఆల్ ఇండియా ఖాదీ కమీషన్ వారు చెప్పిన ప్రకారం యీ బిల్లులో పెట్టటం జరిగింది.

కొందరు గౌరవ సభ్యులు,నాన్ ఆఫీషియల్ ఛైర్‌మన్‌గా ఉండాలని సూచించారు. ఆవిషయంకూడ మేము ఆల్‌ఇండియా ఖాదీ కమీషన్ వారితో చర్చించాము ఆకమీషన్ ఛైర్‌మన్‌కూడ, మినిష్టర్ ఛైర్‌మన్‌గా ఉండాలనేది ఒప్పుకొన్నారు. నావద్గర ఇతర రాష్ట్రాలయొక్క డ్రేఫ్టింగ్ బిల్స్ ఉన్నవి. మైసూరు, ఒరిస్సా రాష్ట్రములు తప్ప,మిగితా అన్ని స్టేట్స్‌లో ఖాధీ బోర్డుకు మినిష్టర్ ఫర్ ఇండస్ట్రీస్ ఛై మన్‌గా ఉండటం తటస్థించింది. అదే ఇక్కడకూడ పెట్టటం జరిగింది ఖాదీ బోరులో మెంబర్సును నామినేట్ చేసే విషయంలో, కొన్ని క్వాలిఫికేషన్స్ నిర్ణయించాలని కొంతమంది గౌరవ సభ్యులు సూచించారు. సౌరాష్ట్ర బిల్లులో యీ విధంగా ఉంది. "The Board shall consist of 15 members appointed by Government from time to time including President, provided the Minister in charge shall be the President."

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- అందులో నలుగురు అఫిషియల్స్ ఉండా లని ఉన్నదా?

శ్రీ ఎ. భగవంతరావు:— ఉన్నది. కొన్ని స్పెషల్ క్వాలిఫికేషన్స్ ప్రిస్క్రయిబ్ చేసి, ఆ క్వాలిఫికేషన్స్ ఉన్న వారిని మాత్రమే ఆ బోర్డులో మెంబర్స్ గా నామినేట్ చేయాలని చెప్పేటటువంటి ఆక్టు ఎక్కడా లేదు. ఈ బిల్లు డ్రాఫ్టు చేసేటప్పుడు, ఆల్ ఇండియా ఖాదీ కమీషన్ యాక్టు మా ముందు ఉంచుకొన్నాము. ఆ ఆక్టుయొక్క స్వరూపమే దగ్గర దగ్గర యీ బిల్లులో పెట్టటం జరిగింది. కాబట్టి ఆ బోర్డు కాన్‌స్టిట్యూట్ చేసే విషయంలో స్పెషల్ క్వాలిఫికేషన్స్ ప్రిస్క్రయిబ్ చేయాలనే విషయం ఎక్కడా లేదని చెబుతున్నాను. ఇతర రాష్ట్రాలలో ఉన్న యాక్ట్సు అన్నీ చూసి. వాటిలో ఉన్న మంచిని తీసుకోవటం జరిగింది. ఇతర రాష్ట్రాలలో యీ ఖాదీ బోర్డు ఏ విధంగా కాన్‌స్టిట్యూట్ చేయబడుతోందో, అదే పద్ధతి యీ బిల్లులో పెట్టటం జరిగింది. మనం "to conduct a survey of village and cottage industries" అన్న విషయాన్ని అదనంగా యీ బిలులో చేర్చాము. మన రాష్ట్రంలో ఉన్నటువంటి విలేజ్ ఇండస్ట్రీస్, కాటేజ్ ఇండస్ట్రీస్ సర్వే చేయుటకు అవకాశం కల్పించాము. రాష్ట్రంలో, ఏ ఏ జిల్లాలలో ఏ ఏ ప్రాంతాలలో ఏ రకమైన ఇండస్ట్రీస్ డెవలెప్ చేయటానికి అవకాశం ఉందో, ఎక్కడ, ఏ ఇండస్ట్రీకి ఎంత ఆర్థిక సహాయం చేయాలో, వివరంగా తెలుసుకొని. అందుకు అనుగుణంగా ఒక నిర్దుష్టమైన కార్యక్రమాన్ని యీ బోర్డు నెరవేర్చటానికి వీలుగా ఇతర రాష్ట్రాలలోని ఆక్టులో లేనటువంటి యీ క్లాజును అదనంగా యీ బిల్లులో చేర్చాము.

శ్రీ ఎ.బి. నాగేశ్వరరావు [రాజమండ్రి]:- All India Commission వారు వైస్ ఛైర్‌మన్‌ను నామినేట్ చేయవచ్చునని మంత్రిగారు చెప్పారు. Chairman విషయంలో వారేమి చెప్పారు?

శ్రీ ఎ. భగవంతరావు:- నేను పూనా కాన్ఫరెన్సుకు వెళ్ళినపుడు ఈ విషయంపై శ్రీ V. L. మెహతాగారితో స్వయంగా మాట్లాడాను. Act లో వున్న అన్ని ప్రొవిజన్స్‌ను వారు ఒప్పుకొన్నారు.

శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు:- Chairman కు ఎన్నిక పెట్టమన్నారా? లేక మంత్రినే వుండమన్నారా?

శ్రీ ఎ. భగవంతరావు:- వుండమన్నారనే దాని అర్థం మొదట్లో industries ను సర్వే చేయటానికి కమిటిని వేయాలని తీర్మానము చేయటం, ఆ కమిటీ అధ్యక్షులుగా శ్రీ పట్టాభి శీతారామయ్యగారిని వుంచాలని సభ్యులు కోరటం జరిగింది. వారు ఛైర్మన్‌గావుండి వారి అధీనం క్రింద ఈ cottage industries మన రాష్ట్రంలో అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను. దానిపై action తీసికొని రూల్స్‌ను frame చేయటం జరిగింది. లోన్ అప్లికేషనులపై సంతకాలుపెట్టి All India Khadi Commissionకు direct చేసుకొని వెంటనే sanction చేయించుకొని, కార్య క్రమాన్ని అమలు పరచటంలో మేము వెనుదీయటంలేదు. రెండు సభల ఆమోదాన్ని పొంది, బోర్డును ఏర్పాటుచేసి, దానిలో మెంబర్స్‌ను వేసు కొని, ఒకటి రెండు మీటింగులు జరుపుకొని అప్లికేషనులు పంపుకోవాలంటే జనవరి, ఫిబ్రవరి నెలలు పట్టవచ్చు. మనం మార్చి 31 లోగా 4, 5 లక్షలను ఖర్చు చేసు కోకపోతే ఆ సొమ్ము మనకు దక్కదు కనుక దానిని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశం మాలోవుంది. కనుకనే ఆర్డినెన్సును జారి చేశాము.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు:- ఈ సదుద్దేశం అంతకు పూర్వమే మంత్రిగారికి ఎందుకు కలుగ లేదు?

శ్రీ ఎ. భగవంతరావు:- దీనిలో అపోహలకు, రాజకీయ దృక్పథాలకు విమర్శకు తావులేదని మనవి చేస్తున్నాను. ఏదో జల్లితే అది రాలకపోతుందా అనే అభిప్రాయంతోనే ప్రతి పక్షంనుండి ప్రసంగాలు జరిగాయిగాని బోర్డు ఏ విధంగా నడి పించాలి? ఎలా నిర్మించాలి మొదలైన విషయాలలో చక్కని సలహాలను ఇవ్వలేదు కాంగ్రెసు పక్షంనుండి కొన్ని సలహాలు వచ్చినవి. మరో సంస్థలో పనిచేసిన వారిని చేర్చుకొంటే మంచిదని రాజలింగంగారు చెప్పారు. దానికి సంబంధించిన విషయా న్నొకటి నేను గట్టిగా చెప్పదలచుకొన్నాను. బోర్డు కార్యక్రమాలను నిర్వర్తించటానికి ఒక లాభంతో, ఒక Interest తో పనిచేసే సంస్థలోవున్న సభ్యులను దీనిలో మెంబర్లుగా వేస్తే ఈ బోర్డు కార్యక్రమాలు కుంటుపడతాయనే అభిప్రాయం మన ప్రభుత్వానికి వుంది. అందుచేతనే ఒక సంస్థలో పనిచేస్తున్న పెద్దలను దీనిలో చేర్చుకోకుండా మిగిలిన పెద్దలకే దీనిలో స్థానం ఇవ్వటం జరిగింది.

ఈ బోర్డు ఏర్పడకముందు మన రాష్ట్రంలో కొన్ని ట్రస్టులు, రిజిష్టర్డ్ ఇన్స్టి ట్యూషన్స్ వున్నవి. ఇవి డైరెక్టుగా ఆల్ ఇండియా ఖాది కమిషన్‌కు లోబడి

వుంటాయి. ఈబోర్డుకు వాటిని కంట్రోలుచేసే అధికారం లేదని గౌరవసభ్యులు తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను. ట్రస్టును రిజిష్టరు చేసినపుడు, రిజిష్టర్డ్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఇచ్చినపుడు అవి ఇల్ ఇండియా ఖాదీ కమిషన్‌కు లోబడి వుండాలి. Audit చేయటానికి, కార్యక్రమాన్ని చెక్ చేయటానికి స్టేటు బోర్డు కంట్రోలులలో ఇవి వుండవని చెప్పడంచేతనే ఈ నాడు ఈ బోర్డును ఏర్పాటు చేసుకొంటున్నప్పుడు ట్రస్టులను రిజిష్టర్డ్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను పెట్టకుండా Industrial Co-operatives ను పెట్టటమే మంచిదని భావించాము. Co-operativesనే పెట్టుకొండి, దానిలోనే లాభం వుంది అని మేము చెప్పటానికి సిద్ధంగా వున్నాము. Cottage Industries లో Co-operative Societies ను పెట్టుకొంటూ వుంటే అవి fail అవుతున్నాయని రాజేశ్వరరావుగారు చెప్పారు. failure అవుతున్న వాటిని గురించి నేనేమీ చెప్పలేనుగాని వాటికి ఇస్తున్నడబ్బు సక్రమంగా ఖర్చు పెట్టబడుతున్నదా అనే విషయాన్ని చెక్ చేయటానికి Co-operative Societies అయితేనే సాధ్యమవుతుంది. ఒక్క సంవత్సరంలో నాకువున్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక విషయం చెబుతాను. రిజిష్టర్డ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లలోను, ట్రస్టులలోను ఖాదీకి సంబంధించిన పని బాగా జరుగుతున్నప్పటికి Village Industries కు సంబంధించినంతవరకు డబ్బు దుర్వినియోగం అవుతున్నదని చెప్పటానికి నేను సిద్ధంగా వున్నాను. అందుచేత వాటిని తగ్గించి Co-operative Societies ను పెట్టాలని మా ఉద్దేశము. కమ్మరి మొదలైన వృత్తులు గలవారి పోషించటానికి, వ్యవహారములు సక్రమంగా నడవటానికి సొసైటీలకు ఎక్కువ అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. Village Industries ను ప్రోత్సహించాలని సభ్యులు చాలామంది కోరారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను Allot అయిన మొత్తం తక్కువగా వుందని చెప్పారు. బోర్డును నడపటానికి అది ఉద్దేశించపడిందిగాని కార్యక్రమాలను నిర్వర్తించటానికి కాదు. బోర్డు కార్యక్రమాలను నిర్వహించటానికి. staff కొరకు All India Khadi Commission వారు ఇచ్చే డబ్బులో సగం State Government establishment expenditureకు ఇచ్చేడబ్బు ఖర్చుచేసుకోవచ్చును. నాయక్‌గారు చేసిన చక్కని ఉపన్యాసానికి నేను thanks చెప్పుకొంటున్నాను. వారు, మిగిలిన గౌరవసభ్యులు చేసిన విమర్శను, సూచనలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తామని మనవిచేస్తూ ఈ బిల్లును pass చేయించవలసిందిగా మీద్వారా వారిని కోరుతున్నాను.

*Mr. Deputy Speaker* :- The question is.

"That the Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958, be read a first time."

The motion was adopted.

*Sri A. Bhagawantha Rao* :– Sir, I beg to move!

That the Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958, be read a second time,"

*Mr. Deputy Speaker*:– The question is.

"That the Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958, be read a second time."

The motion was adopted.

CLAUSE 2

*Mr. Deputy Speaker*:– The ques'ion is.

"That clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

CLAUSE 3

*Sri. S. Vemayya*:– Sir, I beg to move!

"In sub-clause (2) (b) of clause 3 between the words 'persons' and 'appointed' insert the words 'and not more than 19 persons.'"

*Mr. Deputy Speaker*:– Amendment moved.

శ్రీ యస్. వేమయ్య.– అధ్యక్షా! మూడవక్లాజుకు ఒక సవరణ యిచ్చాము. ఇప్పుడు బిల్లులో ఉన్న పద్ధతిప్రకారం చూచినట్లయితే, sub-clause (2) (b) లో not less than 14 persons, appointed by the Government . ........"అని ఉన్నది. అంటే 14 గురుకి తక్కువకాకుండా ఎంతమందినైనా లిమిటులేకుండా 50 మందినిగాని లేక వంద మందినిగాని వేసుకోవచ్చును. అలా లిమిటులేకుండా ఉండేదానికన్న "not more than 19" అని ఉంటే

బాగుంటుంది. అలా విస్తారంగా ఉంచేబదులు లిమిటు పెట్టడం అవసరం అని మేము భావిస్తున్నాము. దీనిని మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను. Officials గూడ ఎలాగూ ఉంటారు కాబట్టి ఇలా specific గా ఇంతకంటే ఎక్కువమంది ఉండ కూడదని చెప్పడం అవసరం అని నేను భావిస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- అధ్యక్షా! ఈ అమెండుమెంటును,

*Mr. Deputy Speaker*:- I cannot allow you now to speak.

*Sri. Pillalamarri Venkateswarulu*:- I am supporting the amendment.

*Mr. Deputy Speaker*:- There is a similar amendment to the same clause.

*Sri Vavilala Gopalakrishnayya* :- Sir, I beg to move[1]

"In sub-clause (2) (b) of clause 3 for the word 'fourteen' substitute the word 'twenty-five.'"

*Mr. Deputy Speaker*:- Amendment moved.

All the remaining amendments to clause 3 may be moved one after the other.

*Sri. S. Vemayya*:- Sir, I beg to move!

"In sub-clause (2) (b) of clause 3 after the word 'Government' insert the words 'in consultation with opposition parties and Associations of persons of Khadi and Village industries.'"

"Add the following at the end of sub-clause (2) (b) of clause 3:

'And three persons shall be members of the State Legislature representing the Scheduled Castes and

Scheduled Tribes of whom two from the Assembly and one from the Council."

"For Sub-clause (2) (b) of clause 3 substitute the following."

'21 persons shall be elected by the Assembly through proportional representation.'

"In sub-clause (3) of clause 3 for the words 'the Government shall nominate' substitute the words 'the non-official members of the Board shall elect."

"In sub-clause (4) of clause 3 delete the words 'as may be prescribed or."

"In sub-clause (5) of clause 3, delete the words 'as may be prescribed or.'

For sub-clause (3) of clause 3, substitute the following.

'The non-official members of the Board shall elect a person from among non-official members to be the Vice-Chairman of the Board.'

*Mr. Deputy Speaker*:- Amendments moved.

శ్రీ యస్. వేమయ్య :- అధ్యక్షా : సబ్‌క్లాజు (2) లో (బి) కి in consultation with opposition parties and associations of persons Khadi and Village Industries, అనే సవరణ యిచ్చాను. ఈ విధంగా recognised అసోసియేషన్స్ సలహాలు తీసుకోవడంవల్ల ఉపయోగం ఉంటుందని మనవిచేస్తున్నాను. అంతేగాకుండా షెడ్యూల్డు తరగతులకు, వర్గాలకుకూడా ఈ బోర్డులో ప్రాతినిధ్యం యిచ్చినట్లయితే బాగుంటుందనే ఉద్దేశముతో మూడవ క్లాజులో Sub clause (2) (b) కి "and three persons shall be members of the State Legislature representing the Scheduled Castes and Scheduled Tribes of whom two from the

Assembly and one from the Council". అనే సవరణ ఒకటి ప్రతిపాదించబడింది. తరువాత "21 Persons shall be elected by the Assembly through proportional representation" అనే సవరణ sub-clause (2) కు, sub-clause (3) కు "the non official members of the Board shall elect" అనే సవరణలు ప్రతిపాదించబడినవి. ఈ సవరణలన్ని గూడ నామినేషన్ పద్ధతి మీద గాకుండ elected body గా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకొని రాబడినవి. ఈమెంబర్సును నియమించేటప్పుడు అసోసియేషన్సుతోను యితరరాజకీయ పార్టీలతోను సంప్రతించాలని, షెడ్యూల్డు తరగతులు, వర్గాలకు, నేత పరిశ్రమ వారికి మొదలైన వారికి అందులో స్థానం కల్పించి నట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ విధంగా చేసినట్లయితే నిరుద్యోగ నివారణకు పూనుకొన్నట్లు అవుతుంది. అంతేగాకుండా వారియొక్క అనుభవాలను తీసుకొనుటకు గూడ వీలు ఉంటుంది. అందుచేత ఈ సవరణలను ఆమోదించవలసినదిగా మంత్రి గారిని కోరుతూ వీటిని move చేస్తున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి : శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు 20 మంది ఉండాలని చెప్పారు. దీనికి నాకేమి అభ్యంతరంలేదు. జిల్లాకు ఒక్కొక్కరు ఉండాలనేది అంత బాగాలేదు అనుకొంటాను. ఎందుచేతనంటే ఒక జిల్లాలో మంచి అనుభవంగలవారు ఇద్దరు, ముగ్గురు ఉండవచ్చును. ఒక్కరే ఉంటే వారిని తీసుకోవడానికి వీలు ఉండదు. అందుచేత జిల్లాకు ఒక్కరే అని bind చేయక, ఇరవైమంది అని పెట్టడంలో తప్పులేదు. 20 మందికి నాకేమి objection లేదు. ఒక జిల్లా నుంచి ఒక్కర్నే తీసుకోవచ్చును. ఇంకో జిల్లా నుంచి యిద్దర్ని తీసుకోవచ్చును. అందుచేత ఒక్కరిని కంటే ఎక్కువ మందిని తీసుకోకూడదు అని అనడం అంత బాగుండదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా ! ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సూచించిన ప్రకారంకూడ ఒక లిమిట్ అవసరం అని తేలినది. అదే అభిప్రాయం మాకూ ఉన్నది. Not less than 14 అని అస్పష్టముగా ఉంచేదానికన్న limit పెట్టడం అవసరం కాబట్టి ప్రభుత్వంవారే ఒక సవరణ తీసుకొనివస్తే బాగుంటుంది. ఇక సభ్యులను ఎలా నియమించాలి అనే విషయంపై ప్రభుత్వానికి మాకు భేదాభిప్రాయం ఉన్నది. మేము యెన్నికలద్వారా ఆ నియామకాలు జరగాలని వాదిస్తున్నాము. నామినేటెడ్ పద్ధతి ఏవిధముగాను సవ్యమైనదికాదనే మా అభిప్రా

యము. అభిప్రాయభేదాలకు, కలతలకు, చీలికలకు కారణభూత మౌతుంది, ఎన్నిక పెట్టినట్లయితే మనుష్యుల గుణ గణాలను బట్టి వారియొక్క అభిరుచులను బట్టి కమిటీలోకి తీసుకోవచ్చును. ఈ ఎన్నికలకు డబ్బుఖర్చు కాకూడదు అనుకుంటె, అసంబ్లీద్వారానో, కౌన్సిల్‌ద్వారానో, లేక యింకో పద్ధతిపైననో ఖర్చు కాకుండ జరిపించవచ్చును. కాని నామినేషన్ పద్ధతిమాత్రం సవ్యమైనది కాదని మరొకసారి మనవి చేస్తున్నాను. లిమిట్ పెట్టడానికి ఎలాగూ ప్రభుత్వం ఒప్పుకొన్నది కాబట్టి ఆ సంఖ్య స్థిరీకరణ విషయంలో మంత్రిగారికి వదలివేసి, Shall be elected by the Assembly through proportional representationఅనే సవరణకు డివిజన్ ప్రెస్స్ చేస్తున్నాను

*Sri M. Satyanarayana Raju*: (*Cheepuripalli-General*) Sir, I beg to move : "Add the following at the end of sub-clause (2) (b) of clause 3 :

'and at the rate of one person per each district from the Telangana region may be appointed at the appropriate time.' "

*Mr. Deputy Speaker* : Amendment moved.

శ్రీ యం. సత్యనారాయణరాజు . అధ్యక్షా : ముఖ్య మంత్రి గారు "ప్రతి జిల్లాకు ఒక్కొక్కరు అనేది ఉండకుండా, ఒకేజిల్లాలో నిపుణులు, యిద్దరు ముగ్గురు ఉన్నట్లయితే వేసుకోడానికి వీలుగా ఉంటుందని" చెప్పారు. మొదట జిల్లాకు ఒక్కొక్కరు చొప్పున ప్రాతినిధ్యంయిచ్చి, ఎవరైనా నిపుణులు, పనికి వచ్చేవారు ఉన్నట్లయితే తరువాత యిద్దర్నో ముగ్గుర్నో అవసరమైన వార్ని వేసుకోవడములో మాకేమీ అభ్యంతరము లేదు. జిల్లాకు ఒక్కొక్కరు చొప్పున ప్రాతినిధ్యం యిచ్చినట్లయితే ఆ జిల్లాలో Village Industries అవి సర్వే చేయడానికి, సలహాలు యివ్వడానికి వీలు ఉంటుంది. ఆ జిల్లాకు సంబంధించిన సమాచారము వారిద్వారా పొందవచ్చును. అందుచేత అధమ పక్షం జిల్లాకు ఒకటి చొప్పున ప్రాతినిధ్యంయిచ్చి ఏ జిల్లాలోనైన నిపుణులైనవారు ఉన్నట్లయితే తరువాత ఎంతమందిని తీసుకొన్నా మాకేమీ అభ్యంతరం లేదని తెలియచేస్తు, ఈ సవరణను బలపరచాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు : అధ్యక్షా ! ఎన్నికలకుగాని, Propovtional representation కు గాని ప్రభుత్వం ఒప్పుకో దలచుకోలేదు. ముఖ్య మంత్రిగారు చెప్పినట్లుగా, గరిష్ఠ ప్రమాణాలు ఉండాలనేదానికి ప్రభుత్వం ఒప్పుకుంటుంది. ఇక మిగతా సవరణలలో పస ఏమీలేదు కొబట్టి ప్రతిపక్ష సభ్యులు వీనిని ఉపసంహరించుకోవడంమంచిది. 'In consultation with the political parties' అనేవి సాధ్యం అయ్యే విషయాలుకావు ఏదో సవరణలు పెట్టకపోతే బాగుండదనే ఉద్దేశంతో పెట్టినట్లుగా అవి కనపడుతున్నవి.

ఆలిండియా ఖాదీ కమీషన్‌వారి చట్టం ప్రకారమే ఈ చట్టం తీసుకురావడం జరిగింది. అందులోకూడా ప్రతిరాష్ట్రానికి ప్రాతినిధ్యం వుండాలని ఎక్కడాలేదు. వ్యక్తులనుబట్టి వారి service ను బట్టి ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. మిగతా సవరణలను ఒప్పుకోవడానికి మేము సిద్ధంగాలేము. Maximum limit ను prescribe చేయడానికి మాత్రం మేముసిద్ధంగా ఉన్నాము. "Not more than 19 members" అనిఉన్న మొదట సవరణను మేము అంగీకరిస్తున్నాము. మిగతా సవరణలను మేము వ్యతిరేకిస్తున్నాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, సంఖ్యను పరిమితం చేసే విషయం మేమూ అంగీకరిస్తున్నాము. ప్రతి జిల్లాకు తప్పకుండా ప్రాతినిధ్యం ఇచ్చేవిషయమై ఏమంటారు ?

శ్రీ యన్, సంజీవరెడ్డి : అట్లా అయితే సంఖ్య పెరుగుతుంది. దానివల్ల కష్టంవస్తుంది. ఒకేజిల్లాలో వేసుకోతగినవారు ఎక్కువ మంది ఉండవచ్చును' హైదరాబాదులోనే 5, 6 గురు ఉన్నారు. జిల్లాకు ఒక్కరు అంటే హైదరాబాదు నుంచి ఒక్కరి కంటె వేయడానికి వీలుండదు. వేస్తే సంఖ్య పెరిగిపోతుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : సంఖ్య విషయం ఏమి అంటారు ?

శ్రీ యన్, సంజీవరెడ్డి : మీ ఇష్టంవచ్చినట్లు పెట్టండి, 19 అని అన్నారు దానిని ఒప్పుకోనండి. ఇపుడు వేసినవారు 14 గురు. తగినవారు వస్తే ఇంకా 4, 5 గురిని వేసుకోవాలనే అపేక్ష ఉన్నది.

*Mr. Deputy Speaker* : The question is :

"In sub-clause (2) (b) of clause 3 between the words: 'persons' and 'appointed' insert the words 'and not more than 19 persons'. "

The amendment was adopted.

*Mr. Deputy Speaker* : The question is.

"In sub-clause (2) (b) of clause 3 after the word 'Government' insert the words 'in consultation with opposition parties and Associations of persons of Khadi and Village Industries'."

The amendment was negatived

*Mr. Deputy Speaker* : The question is :

"Add the following at the end of sub-clause (2) (b) of clause 3:-

'and three persons shall be members of the state Legislature representing the Scheduled Castes and Scheduled Tribes of whom two from the Assembly and one from the Council'."

The amendment was negatived.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : 19 మందిని nominate చేసే సందర్భంలో Scheduled Castes, Scheduled Tribes వారికి ప్రాతినిధ్యం ఇచ్చే విషయమై ముఖ్య మంత్రిగారు ఏమైనా చెబుతారా ?

శ్రీ ఎ భగవంతరావు : ఇప్పటికే Scheduled Castes నుంచి ఇద్దరికి ప్రాతినిధ్యం ఇచ్చాము.

*Mr. Deputy Speaker* : Amendment No 4 is that for sub-clause (2) (b) of clause 3 substitute the following:-

'21 persons shall be elected by the Assembly through proportional representation.'"........... ........

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, 21 మందిని వేయాలన్నంత వరకు మేము withdraw చేసుకుంటాము. మిగతాది "shall be elected

by the Assembly through proportional representation అన్న దానిని press చేస్తున్నాము.

శ్రీ యస్. నంజీవరెడ్డి : క్రితంపారికూడా మేము వ్యతిరేకించడానికి కారణం ఇదే, అధ్యక్షా. ప్రతిదానికి శాసనసభనుంచి ఎన్నుకోవాలనో మరొకరీతిగానో raider ఉంటూవచ్చింది, The Government accept that the total members be nineteen and no more ఇంతకు తప్ప మేము దీనిని ఒప్పుకోము.

*Mr. Deputy Speaker* : Amendment No. 4 is redundant because amendment No. 1 is accepted. Therefore, I disallow amendment No. 4.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : May I know under what rule, Sir? 21 persons అన్నది redundant కావచ్చును. మిగతాసవరణ redundant కాదు.

*Mr. Deputy Speaker* : I have clearly stated that it is redundant as it is quite against amendment No. 1 which has been accepted by the House, viz., 'In sub-clause (2) (b) between the words 'persons' and 'appointed' insert the words 'and not more than 19 persons'. So, to say that 21 persons shall be elected is not proper and it does not fit in the context.

*Sri Pillalamarri Venkateswarlu* : I raise a point of order, Sir. Simply because the first amendment is accepted by the House in the beginning, how does the latter portion of amendment No. 4 regarding election of persons by the Assembly through proportional representation become redundant, Sir ? In this case, the main purpose of the amendment is *election by the Assembly through proportional representation.* That is the main purpose.

*Mr. Deputy Speaker* : I have already given a decision. What is the use of repeating the same point ? Is there any new point ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : On a point of order, Sir, Election జరగాలన్న విషయంమీద వోటింగుపెట్టలేదు. సవరణలోని ఆ విషయం redundant అంటున్నారు,

*Mr. Deputy Speaker* : It cannot be put to vote like that because the hon. Member who moved the amendment does not seem to want that portion of the amendment to be deleted which you want now to be deleted. He has not said it.

*Sri Pillalamarri Venkateswarlu* : I do not know how it is redundant or out of order, Sir, even taking the first amendment as granted. If that is the ruling of the Chair Sir, I am sorry that we are not Satisfied with it and we want to stage a walk out on this.

(*The Member of the Communist Party staged a walk out*).

శ్రీ పి. నరిసింగరావు:- On a point of order, Sir, 19 మంది ఉండాలన్న సవరణలో సభ్యులను నామినేట్ చేయాలని ఉన్నది. ఇప్పుడు తెచ్చిన సవరణ ఎన్నికకు సంబంధించినది. ఇక్కడకూడా నామినేషన్ 21 మంది సభ్యులను అని ఉన్నట్లయితే redundant అయిఉండేది, నామినేషన్ పద్ధతిని అక్కడ ఒప్పుకున్నారు. ఇక్కడ ఎన్నిక అని చెప్పడంవల్ల ఇదివేరు, కావలిస్తే 19, 21 అనే విషయమై restriction పెట్టవచ్చును. అందుచేత ఈ సవరణ మన రూల్సు ప్రకారం redundant కాదు. దీనిని అంగీకరించాలని కోరుతున్నాను.

*Mr. Deputy Speaker*:- That point has been already discussed and argued. If there is any new point, the hon. Member may draw my attention. Once I have declared and given a ruling, there is no question of revising it.

*Sri P. Narasinga Rao*:- We will also walk out then.

*( The Members of the Socialist party staged a walk out ).*

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. One submission, Sir, 19 మంది అని పాసు అయినది కనుక 21 మంది అనే అంకె అడ్డం వస్తుంది అంటే out of order అవుతుందేమోకాని redundant కాదు.

*Mr. Deputy Speaker*:- I do not want to insist upon the word, but I say that it does not fit in here, and it is not in order.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- Redundant అని అనడంవల్ల protest వచ్చింది. Out of order అయితే కావచ్చును, Redundant అంటె మేము ఒప్పుకోము.

*Mr. Deputy Speaker*:- I have already clarified that. What do you want to say now?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- Redundant అని rule out చేసారా out of order అని rule out చేసారా?

*Mr Deputy Speaker*:- I have said, "It is not in order, it does not fit in here and it is redundant".

*Sri Vavilala Gopalakrishnayya*:- On what point has it been ruled out, Sir?

*Mr. Deputy Speaker*:- On all the three points, stated by me earlier.

*Sri Vavilala Gopalakrishnayya*:- As the amendment No. 4 is not 'redundant' we have to walk out.

*Mr. Deputy Speaker*: All right you may do any thing.

*(Sri Vavilala Gopalakrishnayya and his group staged walk out)*

శ్రీ బి. వి. శివ్వయ్య [మార్టూరు]:- ఈ redundant అనే rulingను question చేస్తున్నప్పుడు contempt of the Chair అవునాకాదా సెలవు ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

*Mr. Deputy Speaker*:- He did not question the ruling. He wanted only a clarification.

The hon. members in whose names the remaining amendments to clauses 3, and 5 stand. are not present in the House. So, I shall put the clauses to vote.

The question is:-

"That Clause 3, as amended, do stand part of the Bill"

The motion was adopted.

Clause 3, as amended, was added to the Bill.

CLAUSE 4.

*Mr. Deputy Speaker*: The question is.

"That clause 4 do stand part of the Bill"

The motion was adopted.

Clause 4 was added to the Bill.

CLAUSE 5.

*Mr. Deputy Speaker*:- The question is.

"That clause 5 do stand part of the Bill"

The motion was adopted.

Clause 5 was added to the Bill.

*Mr. Deputy Speaker*:- Now we shall take up clause 6.

(At this stage the hon. Members who staged a walk out earlier were found entering the House)

*Mr. Deputy Speaker*:- It is not in order for the hon. Members to enter the House when the Chairman is on his legs. I hope they will keep this in view in future.

*CLAUSE* 6.

*Sri Vavilala Gopalakrishnayya*:- I beg to move:

"In sub-clause (2) of clause 6 delete the words 'but shall not have the right to vote and shall not be a member for any other purpose".

*Mr. Deputy Speaker*:- Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— Shall not have the right to vote and shall not be a member for any other purpose అనేది delete చేయాలి అని నా proposal.

Sub-clause (2) says: "A person associated with the Board under sub-section (1) for any purpose shall have the right to take part in the discussions of the Board relevant to that purpose, but shall not have the right to vote and shall not be a member for any other purpose."

ఒకరిని member గా పిలిచినతరువాత అతని సలహాను తీసుకొనడము. అతనికి ఓటింగుహక్కు ఇవ్వడము వుండాలి. కాని Member గా కూర్చొని మాట్లాడినా వోటు హక్కు మాత్రము నీకులేదు అనడము బాగాలేదు. ఏమాత్రం స్వయం మర్యాద వ్యక్తిత్వము వున్నవ్యక్తి దానిలో వుండడు ఇది సరియైన పద్ధతిగాదని వోటు చేయ డానికికూడ హక్కు ఇవ్వాలని కోరుతున్నాను. సలహా కొరకేపిలిస్తే మీరే తేల్చు కొండి, నేను సలహామాత్రమే యిస్తానుఅని అతడే అంటాడు. మీరు ఒకవైపున ఒప్పుకొంటున్నారు. ఆతడు ఏదైన గొప్ప తెలివైనవాడనో నూతన అనుభవములు

కలిగినవాడనో మీరు ఒప్పుకుంటున్నారు. అతనిని పిలిచిన తరువాత ఓటువిషయము వచ్చేటప్పటికి వోటు చేయవద్దని అనడము న్యాయముగా లేదు. అది తొలగిస్తే మంచి దని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు:- ఇక్కడ Member అనే తీసుకోవడములేదు "Temporary association of persons with the Board for particular purposes" కొంతమందిని తీసికొనివచ్చి వారి సలహాలను పొంద డానికి నిర్ణయింపబడింది. కాని వారు అభివృద్ధి కార్యక్రమాన్ని సరిదిద్దడానికిగాని, ఓటు చేయడానికిగాని, వారికి హక్కు లేదు. Statutory హక్కు Board members కే వుంది. అందుచే ఈ amendment ఒప్పుకొనడానికి అవకాశములేదు.

*Mr Deputy Speaker*:- The question is:

"In sub-clause (2) of Clause delete the words 'but shall not have the right to vote and shall not be a member for any other purpose,"

The amendment was adopted.

*Sri A. Bhagawantha Rao*:- I demand a division Sir.

(The amendment was again put to vote and declared negatived by voice vote).

*Sri Pillalamarri Venkateswarlu*:- I demand a division, Sir,

The House then divided: Ayes 20; Noes: 52.

The amendment was negatived.

*Mr. Deputy Speaker* : The question is:

"That clause 6 do stand part of the Bill"

The motion was adopted.

Clause 6 was added to the Bill.

## *CLAUSE* 7.

*Mr Deputy Speaker*:- The question is:

"That clause 7 do stand part of the Bill"

The motion was adopted.

Clause 7 was added to the Bill.

## *CLAUSE* 8.

*Sri Vavilala Gopalakrishnayya*:- I beg to move.

"In line 3 of clause 8 delete the words 'or any defect, "

*Mr. Deputy Speaker*:- Amendment moved.

*Sri M. Satyanarayana Raju*:- I beg to move:

"In line 3 of clause 8 delete the words 'or any defect in the constitution thereof' "

*Mr. Deputy Speaker*:- Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- 'or any defect' అనేదాన్ని define చేస్తే బాగుండేది. Defect అంటే ఏదయినా కావచ్చు. వివరముగా చెప్పవలసివుంది. దానిని వారు వివరిస్తారని అప్పుడు మేము ఆలోచించడానికి వీలువుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు:- ఇక్కడ 'any defect in the constitution of the members thereof' అని అర్థం. Explanation అక్కరలేదు. Members ను వేసే విషయములో ఏదయినా defect జరిగివుంటే దానిని సరిచేసే అవకాశం ఉందా అన్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినభావం దీనిలో వ్రాస్తారా?

*Mr. Deputy Speaker*:- Members అని add చేస్తారాఅని వారు అంటున్నారు.

కలిగినవాడనో మీరు ఒప్పుకుంటున్నారు. అతనిని పిలిచిన తరువాత ఓటువిషయము వచ్చేటప్పటికి వోటు చేయవద్దని అనడము న్యాయముగా లేదు. అది తొలగిస్తే మంచి దని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు:- ఇక్కడ Member అనే తీసుకోవడములేదు "Temporary association of persons with the Board for particular purposes" కొంతమందిని తీసికొనివచ్చి వారి సలహాలను పొందడానికి నిర్ణయింపబడింది. కాని వారు అభివృద్ధి కార్యక్రమాన్ని సరిదిద్దడానికిగాని, ఓటు చేయడానికిగాని, వారికి హక్కులేదు. Statutory హక్కు Board members కే వుంది. అందుచే ఈ amendment ఒప్పుకొనడానికి అవకాశములేదు.

*Mr Deputy Speaker*:- The question is:

"In sub-clause (2) of Clause delete the words 'but shall not have the right to vote and shall not be a member for any other purpose,"

The amendment was adopted.

*Sri A. Bhagawantha Rao*:- I demand a division Sir.

(The amendment was again put to vote and declared negatived by voice vote).

Sri *Pillalamarri Venkateswarlu*:- I demand a division, Sir,

The House then divided: Ayes 20; Noes: 52.

The amendment was negatived.

*Mr.* Deputy *Speaker* : The question is:

"That clause 6 do stand part of the Bill"

The motion was adopted.

Clause 6 was added to the Bill.

## *CLAUSE* 7.

*Mr. Deputy Speaker*:– The question is:

"That clause 7 do stand part of the Bill"

The motion was adopted.

Clause 7 was added to the Bill.

## *CLAUSE* 8.

*Sri Vavilala Gopalakrishnayya*:– I beg to move.

"In line 3 of clause 8 delete the words 'or any defect,"

*Mr. Deputy Speaker*:– Amendment moved.

*Sri M. Satyanarayana Raju*:– I beg to move:

"In line 3 of clause 8 delete the words 'or any defect in the constitution thereof' "

*Mr. Deputy Speaker*:– Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- 'or any defect' అనేదాన్ని define చేస్తే బాగుండేది. Defect అంటే ఏదయినా కావచ్చు. వివరముగా చెప్ప వలసివుంది. దానిని వారు వివరిస్తారని అప్పుడు మేము ఆలోచించడానికి వీలువుంటుం దని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు:- ఇక్కడ 'any defect in the constitution of the members thereof' అని అర్థం. Explanation అక్కర లేదు. Members ను వేసే విషయములో ఏదయినా defect జరిగివుంటే దానిని సరిచేసే అవకాశం ఉందా అన్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినభావం దీనిలో వ్రాస్తారా?

*Mr. Deputy Speaker*:– Members అని add చేస్తారాఅని వారు అంటున్నారు.

*Sri A. Bhagavantha Rao*:- No, Sir. It means in the constitution of the "members"

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-వారు clear గా లేదనే భావం ఒప్పుకుంటున్నారు. సవరణకుకూడా ఒప్పుకుంటే నయం, లేకపోతే సవరణ press చేస్తున్నాను.

*Mr. Deputy Speaker*:- The question is.

"In line 3 of clause 8 delete the words 'or any defect.' "

The amendment was negatived.

*Mr. Deputy Speaker*:- The question is:

"In line 3 of clause 8 delete the words "or any defect in the constitution thereof."

The amendment was negatived.

*Mr. Deputy Speaker*:- The question is:

"That clause 8 do stand part of the Bill.

The motion was adopted.

Clause 8 was added to the Bill.

*CLAUSE* 9.

Sri S. *Vemayya*:- I am not moving my amendment.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- ఈ క్లాజులో,

"The terms and conditions of service of the Vice-Chairman, the Secretary and the other members of the Board shall be such as may be prescribed." అనివుంది.

Secretary, Vice-Chairman, Chairman తప్ప మిగిలిన సభ్యులంతా employees క్రింద చూడ్డం అనేది దీనిలో స్ఫురిస్తున్నది. శాసన సభ్యు

లైన మనకి terms and conditions వున్నాయా. Is it a whole time job? ఇది whole time job కానప్పుడు specific purpose కోసము వచ్చే వారికి terms and conditions of service ఎందుకు? Leave rules ప్రకారం సెలవు దరఖాస్తు సరిగ్గా లేకపోతే dismissal చేయడమో disciplinary action తీసుకోవడమో వీరికి వుండకూడదు. It is an honorary job. Terms and conditions of service వుండడం వల్ల మూడునాలుగేండ్లకు ఉద్యోగస్థులను nominate చేసినట్లవుతుంది. అందుచేత terms and conditions of service వుండకూడదు, salary వుండకూడదు ఇతర కమిటీ meetings కి వచ్చినప్పుడు ఏవిధంగా honorarium తీసుకుంటారో ఆదే విధంగా తీసుకోవడం సవ్యంగా వుంటుందిగాని salary, fixed T. A., పెట్టడం సరియైన పద్ధతికాదు. అందుచేత దీనిని delete చేయాలని కోరుతున్నాను.

*Mr. Deputy Speaker:*- The question is:

"That clause 9 do stand part of the Bill."

The motion was adopted.

*Sri. P. Venkateswarulu:*- I demand a division, Sir.

The House then divided.

Ayes 54. Noes 20.

The motion was adopted.

Clause 9 was added to the Bill.

## *CLAUSE* 10

*Sri. S. Vemayya:*- I move:

1. "In sub-clause (1) of clause 10 after the word 'prescribed' insert the words 'by the board'."

2. "In sub-clause (1) of clause 10 for the word 'Chairman', substitute the word 'Board'."

3. "In sub-clause (2) of clause 10 for the word 'Government' substitute the word 'Board'."

4. "In proviso to sub-clause (2)of clause 10 delete the words 'except with the previous approval of the Government'."

*Mr. Deputy Speaker*:- Amendment moved.

శ్రీ యస్. వేమయ్య:- 12వ క్లాజు యీ విధముగా వుంది:

"The Secretary shall exercise such powers and perform such duties as may be prescribed."

అది అస్పష్టంగా వుండడంవల్ల 'by the Board'అని సవరణ యిచ్చాను.

రెండవ భాగంలో:

"He shall exercise such powers and perform such duties of the Board as may from time to time be delegated to him by the Chairman"అని వుంది.Chairman కాకుండా Board గా కూర్చుని ఒక నిర్ణయం తీసుకుంటే దాని ప్రకారం Secretary గారు చర్య తీసుకో డానికి బాగుంటుంది, prescribed అని విడిచిపెడితే prescribed by the Government కావచ్చు. చాలా vague గా వుంది అందుచేత యీ సవరణకు మంత్రిగారు ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ భగవంతరావు:- ఇది అక్కరలేదు "As may be prescribed" అంటే rules లో definite గా prescribe చేయవచ్చు. Chairman అంటే Board వుండాల్సిన పనిలేదు. ఎప్పుడైనా బోర్డు నిర్ణయాల ప్రకారమే అవసరాలనుబట్టి Chairman కొన్నిపనులను delegate చేయవలసి వస్తే యిది ప్రతిబంధకంగా వుంటుంది రెండునెలలకు ఒకసారి మాత్రమే బోర్డు సమావేశం అవుతుంది. ఈ మధ్యలో meet కావడానికి అవకాశంలేదు. కాబట్టి ఆ నిర్ణయాల ప్రకారం ఛైర్మను సెక్రటరీకి delegate చేయడానికి అధికారం వుండ డం చాలా అవసరం, అందుచేత యీ సవరణ అంగీకరించడానికి వీలులేదు.

*Mr. Deputy Speaker*:- Are you drawing attention to clause 28.

*Sri A. Bhagavanta Rao*:- Yes, Sir, regarding power to make rules.

శ్రీ యస్. వేమయ్య:- Clause 10 లో sub-clause 2 కూడా "Subject to such rules as may be made by the Government అని ఉన్నది.

మొదట 'prescribed' అని vague గా వదలిపెట్టారని చెప్పాను. రెండవ భాగం ప్రకారం యిది గవర్నమెంటు చేస్తుందిగాని బోర్డు నిర్ణయాల ప్రకారం కర్తవ్యం నెరవేరుస్తారని కనపడడంలేదు రెండవభాగంలో స్పష్టంగా గవర్నమెంటు rules చేస్తుంది. దాని ప్రకారం బోర్డు నిర్వర్తించాలని కనపడుతుంది. అందువల్ల బోర్డు కూర్చుని నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని Government ని omit చేసి board పెట్టాలని రెండవభాగంలో సవరణ యిచ్చాను.

"Provided that no person whose honorarium or the maximum salary exceeds two hundred rupees per month shall be appointed by the Board except with the previous approval of the Government."

అని వున్నదానిలో except with the previous approval of the Government తీసివేయమన్నాను. ఇంతడబ్బు వున్నవాళ్లను మాత్రమే తీసుకొనాలని లేకపోతే గవర్నమెంటు అన్ని అధికారాలు తమ చేతులలో పెట్టుకుని యెవరినైనా తీసుకురావడానికి వీలవుతుంది. ఆ విధముగా జరుగకుండా యీ సవరణ ప్రతిపాదించుతున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు:- Here "Subject to the rules made by the Government in this behalf" is only in respect of the Chief Executive Officer and not otherwise.తరువాత "Provided that no person whose honorarium is 200 rupees………" 200 రూపాయలమీద ఉద్యోగస్థులను ఎవరినైనా appoint చేయవలసివస్తే ప్రభుత్వం అనుమతిపొంది బోర్డు appoint చేయడానికి అధికారం వుందని దీని వుద్దేశం. 200 రూపాయలకంటే ఎక్కువ యిచ్చి వుద్యోగస్థుని appoint చేసే విషయంలో ప్రభుత్వానికి financial implications వుంటాయి. ప్రభుత్వంవారు కొంత ధనసహాయంచేసి, అవతల కమీషనువారు కొంత వేసుకోవలసి వచ్చినప్పుడు గవర్నమెంటు అనుమతిని పొంది 200 రూపాయలు పైబడిన ఉద్యోగస్థులను appoint చేయడం సమంజసము. దానికంటె తక్కువ జీతం గలవారిని appoint

చేయడానికి బోర్డువారికి అధికారం వుంది. అందుచేత యీ సవరణను press చేయ వలసిన అవసరంలేదు అని శ్రీ వేమయ్యగారిని కోరుతున్నాను.

*Sri S. Vemayya*:- I am not pressing, Sir,

The amendments were, by leave of the House, withdrawn.

*Mr. Deputy Speaker*:- The question is:

"That Clause 10 do stand part of the Bill."

The motion was adopted.

Clause 10 was added to the Bill.

*CLAUSE* 11.

*Mr. Deputy Speaker*:- There are no amendments to clause 11. The question is.

"That Clause 11 do stand part of the Bill."

The motion was adopted.

Clause 11 was added to the Bill.

*CLAUSE* 12.

*Sri S. Vemayya*:- I move:

"Add the following at the end of sub-clause (1) of clause 12.

'And get ratified by the Board the powers and functions exercised by the Managing Committee within 4 months,"

*Mr. Deputy Speaker*:- Amendment moved.

*Sri S. Vemayya*:- I move:-

"Add the following at the end of sub-clause (4) of clause 12,

'of whom two persons shall be from among the Legislative Assembly belonging to the Scheduled Castes and Scheduled Tribes.'

*Mr. Deputy Speaker*:- Amendment moved.

శ్రీ యస్. వేమయ్య:- అధ్యక్షా! నేను "and get ratified by the board the powers and functions exercised by the managing committee within four months" అని సవరణ ప్రతిపాదించాను. ఈబోర్డువారికి 4 మాసాలలోగా ratify చేసే అధికారమువుంటే కొంత అజమాయిషీ వుంటుందని నా ఉద్దేశము. మంత్రిగారు ఈ విషయాన్ని ఆలోచించి rules లోనైనా provideచేయాలని నేను తమద్వారా కోరుచున్నాను. దీని తరువాత amendment. (16) కూడా move చేస్తూ దానినికూడ మంత్రిగారు ఆమోదించాలని కోరుతున్నాను.

*Sri Vavilala Gopalakrishnayya* :- I move:

"In line 6 of sub-clause (1) of clause 13, delete the words 'by regulations'."

*Mr Deputy Speaker* :- Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- అధ్యక్షా: నేను ప్రతిపాదించిన సవరణను move చేస్తున్నాను. ఒకచోట rules అనీ మరొకచోట regulationsఅనీ అన్నారు. ఈ regulations ను board చేస్తుందని చెప్పినారు. ఈ regulations ఏ పద్ధతులలో చేస్తారో తెలియదు. Government బోర్డుకు సర్వ అధికారాలు యిస్తు regulations ప్రకారము నడుచుకోవాలని అన్నారు. అవి ఏవో తెలియవు proceedingsఎట్లా వుండాలో rules లో చెప్పినారు ఈ proceedings ను accept చేయడానికి, rescind చేయడానికి, reject చేయడానికి Government కు అధికారముంటుందని చెప్పినారు. ఒక board ను Consititute చేసి వాటికి సంపూర్ణ అధికారము యివ్వకుండా, board యొక్క proceedings అన్నియు ప్రభుత్వానికి పంపించాలంటే అది post ఖర్చు, అచ్చుఖర్చు,

తప్ప ఇంకేమీ ప్రయోజనములేదు. Comprehensive rules తయారుచేస్తే ఆ rules ప్రకారము నడుచుకొనడానికి వీలుంటుందిగాని regulations మాత్రము ఆబోర్డుకు ఏవిధమయిన అధికారములేకుండా చేయడానికే ఉపయోగిస్తుంది. అందుచేత ఆ regulations ను తీసివేసి, rulesను Government orders రూపములో తయారుచేస్తే అందరకు అర్థమవుతుంది. ఇది నా సవరణ యొక్క ముఖ్యోద్దేశము.

*Sri B. Srirama Murthy*:- I beg to move:

"In sub-clause (4) of clause 12, delete the words 'but their number shall not exceed one-half of the total number of members'."

*Mr. Deputy Speaker*:- Amendment moved

శ్రీ బి. శ్రీరామమూర్తి:- అధ్యక్షా: ఈసవరణలో ఒక తప్పువున్నది. ఇందులో "An ad hoc committee may include persons who are not members of the board" అని వుంచుతూ "but the members shall not exceed half of the total members" అన్నది తీసివేయమని ప్రతిపాదించినాము. ఈ ad hoc Committees లో non - official members వుంటే వారి సలహాలు మనకు లభిస్తాయి. లేకపోతే వారు తమ సలహాలు మనకు అందజేయడానికి అవకాశముండదు. Committeesలో non official members వుంటారనీ అయితే వారు 50% మాత్రమే వుంటారనీ వున్నది. ఈ condition ఎందుకు పెట్టినారో అర్థముకాదు. కమిటీలు తయారుచేసిన రిపోర్టును బోర్డువారు నిరాకరించడానికిగాని ఆమోదించడానికిగాని అధికారాలు వున్నవి. ఇంతమంది మనుషులు మాత్రమే non official మెంబర్లుగా వుండాలన్న condition సబబుగా లేదుకాబట్టి ఆ condition ను తీసివేసి కమిటీలను కేవలము non official members తో constitute చేసే అవకాశము వుంచి members ను పరిమితము చేయకుండా వుండాలని నా కోరిక.

శ్రీ ఎ. భగవంతరావు:- శ్రీ శ్రీరామమూర్తిగారు ప్రతిపాదించిన సవరణకు సమాధానము చెప్పుతున్నాను. సుమారు నలుగురు మనుషులతో ad hoc committee ను వేస్తే అందులో యిద్దరు out side members, యిద్దరు బోర్డులోని members వుండాలని సూచించినాము. కమిటీలో యిద్దరు బోర్డు మెంబర్ను

వుంటే, ఆ కమిటీకి బోర్డువారి అభిప్రాయాలను తెలిపి వారికి యితోధిక సహకారము యివ్వడానికి అవకాశముంటుంది. ఇది చాలా అవసరము. అందుచేత దీనిని delete చేయవలసిన అవసరములేదు.

శ్రీ గోపాలకృష్ణయ్యగారు:- raise చేసిన point కేవలము procedure కు సంబంధించినది. Board యొక్క functions, managing committee regulations యివన్నీకూడ procedural points. అలాంటప్పుడు regulationఎందుకు తీసివేయాలంటున్నారో నాకు అర్థముకాలేదు. Actలో board కు statutory powers యిచ్చి fundamentals సూచించినప్పుడు Procedural points regulations వల్ల, rules వల్ల determine చేయడానికి అవకాశము వుంటుంది. అనుభవము దృష్ట్యా ఏవిధమయిన regulations చేయాలో నిర్ణయించుకొనవచ్చును. ఈ విషయము శ్రీ గోపాలకృష్ణయ్యగారు తెలిసే చెప్పివుంటారు. అందుచేత వారు దీనిని press చేయరని అనుకుంటాను.

*Sri* S. *Vemayya*:- I am not pressing my amendments.

*Sri Vavilala Gopalakrishnayya*:- I am not pressing my amendment.

*Sri B. Srirama Murthy*:- I am not pressing my amendment.

The amendments (Nos. 15, 16, 25 and 26) were, by leave of the House, withdrawn.

*Mr. Deputy Speaker* : The question is :

"That Clause 12 do stand part of the Bill.

The motion was adopted.

Clause 12 was added to the Bill.

*CLAUSE* 13.

*Mr. Deputy Speaker* : There are no amendments to Clause 13.

The question is:

"That Clause 13 do stand part of the Bill."

The motion was adopted.

Clause 13 was added to the Bill.

*CLAUSE* 14.

*Mr. Deputy Speaker* : There is an amendment by Sri Vavilala Gopalakrishnayya. Since it seeks to delete the Clause it cannot be treated as an amendment. If the hon. Member wants to speak he may do so.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- అధ్యక్షా: ఈసవరణ అవసరమని నా అభిప్రాయము. ప్రతి నిముషము Government directions యిచ్చేకంటె General directions యిస్తే వాటి ప్రకారము నడుచుకుంటె కొంత autonomy వుంటుంది. లేకపోతే అసలుబోర్డు ఎందుకో నాకు తెలియకుండా వున్నది. బోర్డు, advise చేయడానికిగల statutory obligations ను fulfil చేయడానికి యీ సవరణ ఉద్దేశించబడినది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు 15వ క్లాజును గురించికూడా ఇప్పుడే చెప్పవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- ప్రభుత్వమునుంచి రోజుకొక విధముగా directions యిస్తే అసలు బోర్డు function చేయడమే కష్టతరమవుతుంది. ఇది మార్పుచేయాలనే ఉద్దేశముతోనే amending clause No. 14 ను ప్రతిపాదించినారు. 15 వ క్లాజులో dissolution కు అవకాశమిస్తే మునిసిపాలిటిలో జరుగుతున్న వ్యవహారము జరుగుతుంది.

"If at any time, it appears to the Government that the Board has failed to perform its functions, or has exceeded or abused any of the powers conferred upon it by or under this Act, the Government may communicate the particulars thereof to the Board..........."

అని చెప్పారు. అంత విశ్వాసములేని మనుష్యులను అందులో ఎందుకు వేసుకోవాలి. ఆ తరువాత వారిపై విశ్వాస రాహిత్య తీర్మానము ఎందుకు? ఈ బోర్డుకు Terms of office కూడలేదు అందుచేత అసలుబోర్డును వేయకుండా powers అన్నీ Government చేతిలోనే వుంచుకుంటే సరిపోతుంది. అసలు powers అంతా ప్రభుత్వము చేతిలో వుండుట వల్లను ఏబోర్డుకూడ నాలుగు దినములపాటు వుండదేమో నని నాఅనుమానము. ఈలోగా తీసివేయాలనే యీసవరణ ప్రతిపాదించినాము. ప్రభుత్వము బోర్డులను, కమిటీలను వేసి వాటి, autonomy లేకుండాచేసి, powers అన్నీ తమచేతిలో పెట్టుకుంటే అసలు ఆబోర్డు ఏమీ చేయాలోకూడ తెలియదు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:— అసలు దుర్వినియోగం చేయటానికి అవకాశం లేకుండా రూల్స్ రెగ్యులేషన్స్‌ను Government order ప్రకారం ఎప్పుడు చేయరో అప్పుడే అభివృద్ధి అవుతుందని మేము చెబుతున్నాము. వారిమీద అనుమానమా? చెక్కింగ్ చేతులో వుంచుకోటానికా లేక కొన్నాళ్ళపాటు dissolution చేయటానికా? ఈ మూడింటిలో ఏదో మంత్రిగారు చెబితే మేము press చేసేది, లేనిది తెలియజేస్తాము.

*Sri B. Sriramamurthy*: I move:

"In clause 14 for the word 'Government' substitute the words "Central Khadi and Village Industries Board."

*Mr. Deputy Speaker*:- Amendment moved.

శ్రీ బి. శ్రీరామమూర్తి:— గవర్నమెంటు తాలూకు డైరెక్షన్స్ అనే మాటను తీసి Central Khadi and Village Industries Board directions క్రింద అనే సవరణను నేను ప్రతిపాదించాను. Central Khadi and Village Industries క్రింద పనిచేస్తుంది. దానిలో ఇది అంతర్భాగమని మంత్రిగారు చెప్పారు. కనుక వారి డైరెక్షన్సుకు లోబడి పనిచేస్తే సరిపోతుందనే ఉద్దేశంతో ఈ సవరణను ప్రతి పాదించాను. గవర్నమెంటును తీసివేయమని చెప్పటానికి ప్రత్యేక కారణం వుంది. ఇప్పటికీ గవర్నమెంటుకు అనేక అధికారాలను ఇచ్చినారు. 6 కానులు ఇచ్చి 600 టన్నుల అధికారాన్ని ఉపయోగిస్తున్నారు.

They may sanction the programme, modify the programme or alter the programme.

అన్ని అధికారాలను ఇచ్చికూడా Central Khadi and Village Industries Board సహాయం మీద ఆధారపడటం న్యాయంకాదు. అందుచేత గవర్నమెంటు తరపున పెత్తనమును తగ్గించి, Village Industries Board యొక్క పెత్తనమును వుంచాలని కోరుతూ దీనిని మంత్రిగారు ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు:— అకారణమైన పరిస్థితులు ఏర్పడి check చేయవలసి వచ్చినప్పుడు ఆల్ ఇండియా ఖాది కమిషన్‌వారిచ్చిన instructionsకు లోబడి కార్యక్రమాన్ని నిర్వర్తించనపుడు safegaurd కోసం దీనిని వుంచాము. The Minister for Industries is the Chairman of the Board అయినపుడు conflict వుండదు. దీనిలో తప్పేమి జరగదని మనవి చేస్తున్నాను.

*Mr. Deputy Speaker* :-The question is:

"In clause 14 for the word 'Government' substitute the words 'Central Khadi and Village Industries Board'."

The amendment was negatived.

A poll was demanded. The House then divided.

Ayes ... 20 Noes ... 51

The amendment was negatived.

*Mr. Deputy Speaker*:- The question is:

"That Clause 14 do stand part of the Bill."

The motion was adopted.

Clause 14 was added to the Bill.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- మంత్రి Chairman గా వున్నప్పుడు రిజల్యూషన్, సస్పెషన్, డిస్పెషన్ చేయాలన్నారు. దానికోసం క్లాజు 15 ను provide చేశారు. దీనికి కొన్ని conditions ను lay down చేయవలసి వుంది. హైదరాబాద్ యాక్టులో ఇవన్నీ వున్నాయి. వాటిని పెడితే సస్పెషన్ వుంత

వలసిన అవసరంలేదు. వాటన్నింటిని వదలి ఈ అధికారాలను తీసికోవటం మంచి పద్ధతి కాదు. ఆ అధికారాలను బోర్డువారికి ఇచ్చి ఈ వ్యవహారం మీరే చూచుకొండి అని చెపితే సరిపోతుంది. Act ప్రకారము బోర్డు నడవాలిగాని All India Board వారి సూచనల ప్రకారము నడవాలనే దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. Act ప్రకారం నడుస్తూ మంత్రిగారి guidance క్రింద ఇది వుంటే ఈ బోర్డుకు ఈ గతి పట్టదు. అందుచేత దీనిని provide చేయటం మంచిది కాదని clause 15 ను డిలీట్ చేయాలని నేను సూచిస్తున్నాను.

శ్రీ యమ్. సత్యనారాయణ రాజు:— అధ్యక్షా · క్లాజు 15 వుండటం సమంజసముగా లేదు. ఛైర్మన్‌ను వైస్ ఛైర్మన్‌ను, మెంబర్లను, గవర్నమెంటు నామినేట్ చేస్తున్నది. ఎన్నికలు ఎక్కడా లేవు. ఎన్నికలను వుంచాలనే సవరణను మంత్రిగారు ఆమోదించలేదు. ఈ విధంగా ఎన్నికలను లేకుండా చేయటం వారు సృష్టించిన విగ్రహాన్ని వారే నిర్మూలించినట్లుగావుంది. మంత్రి Chairman గా వుంటే సవెషన్ ఎలా జరుగుతుందో నాకు అర్థం కావటంలేదు. చార్టర్డ్ ఎకౌంటెంట్ ఆడిట్ చేస్తున్నప్పుడు అనుమానాలకు ఆస్కారంలేదు. మంత్రిగారే Chairman గా వుంటారు. కనుక ఆ పరిస్థితి ఏర్పడదు. కనుక ఈ క్లాజును డిలీట్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. రామమూర్తి:— అధ్యక్షా: ఏదైనా ఒక కమిటీ సరిగా powers ను ఉపయోగించకపోతే, దానిని supersede చేయుట మంచిదే, కాదనరు. కాని ఇది elected body కాదు. గవర్నమెంటు create చేసిన కమిటీ, దానిని చూచే గవర్నమెంటు భయపడితే ఏమి అనుకోవాలి. గవర్నమెంటు create చేసిన దానిని గవర్నమెంటు destroy చేయుటకు అధికారము తీసుకొంటున్నారు. దీనికి మంత్రిగారే అధ్యక్షులుగా ఉంటారు. ఆఫీసర్సు ఉన్నారు. ఆఫీసర్సు చెడగొడతారేమోనని అనుమానము కలిగి దీనిని సుపర్‌సీడు చేయుటకు ప్రభుత్వం అధికారం తీసుకొంటున్నారా? అసలు ఇటువంటి కమిటీ ఎందుకు వచ్చినదా అని మేము అనుకొంటూంటే, సూపర్‌సీడు చేయడానికి ప్రభుత్వంవారే క్లాజు పెట్టారు. దీనికి అర్థములేదు, ఇటువంటి క్లాజు ఉండవలసిన అవసరములేదు కాబట్టి దీనిని ప్రతిఘటిస్తున్నాము, ఖండిస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:- అధ్యక్షా: గవర్నమెంటు show cause notice యిచ్చేటప్పుడు మంత్రిగారికే నోటీసు యిస్తారా? ఆయనే కదా అధ్యక్షులుకూడ.

శ్రీ యన్. సంజీవరెడ్డి:— ఎవరికైనా యివ్వవచ్చు. గవర్నమెంటు decision తీసుకుంటే, నోటీసు ఎవరికి యివ్వడమనే సమస్య రాదు. ఉదాహరణ కొరకు మొన్న ఒక కమిటీని form చేశాము. రేపు తెలంగాణా, ఆంధ్ర కమిటీలు కలసి reform చేసుకోవాలి. ఇంకొక better committee ని వేసుకొనుట అవసరమైతే అందుకు ఒక క్లాజు చట్టములో ఉండాలి కదా? It is not a question of notice. Supposing the Government wants to constitute a fuller and a better committee including all the members. There must be some law to provide for that. అలాంటిది ఒక fecility ఉండాలి. అవసరమైతే నోటీసు మంత్రిగారికి యివ్వవచ్చును. ఎవరికైనా యివ్వవచ్చును. A provision in the Law must be there గవర్నమెంటు సృష్టించిన కమిటీని గవర్నమెంటు రద్దు చేసుకొంటుందని కాదు. It may not be necessary. ఇలాంటి circumstances వస్తే separate గా ఆంధ్ర తెలంగాణా కమిటీలు ఉంటే రెండూ కలిపి ఒక కమిటీని వేయాలనుకుంటే చేయవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ముఖ్యమంత్రిగారు చెప్పిన ప్రాతిపదికతో నోటీసు యివ్వడానికి ఈ బిల్లులో లేదు. తప్పుచేశారు కాబట్టి జవాబు చెప్పుకోవాలని అడగటానికి మాత్రమే యిందులో వీలున్నది. వారు చెప్పిన contingency తో నేను ఏకీభవిస్తాను. వారు చెప్పినదానికి తగినట్లుగా యిందులో wording ఉంటే అంగీకరిస్తాను.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :- ముంఖ్యమంత్రిగారు చెప్పినదానికి తగినట్లుగా దీనిలో wording ఉంటే accept చేయవచ్చును

"If at any time it appears to the Government that the Board has failed to perform its functions or has exceeded or abused any of the powers conferred upon it by or under this Act, the Government may communicate the particulars thereof to the Board......"

అని ఉన్నది. ఈ context లో చెబుతున్నాము. కాని ముఖ్యమంత్రిగారు ........ పొరపాటున ఒకళ్లను nominate చేసాము, అదితీసేసి వేరే ఇంకొకరిని nominate చేస్తాము అంటే సరే.

శ్రీ యన్. సంజీవరెడ్డి : నేను చెప్పనేలేదు ఆ మాట. (నవ్వు) చెప్పినది twist చేయుటలో వెంకటేశ్వర్లుగారు adept. పార్లమెంటరీ అనుభవం చాల ఉన్నది opposition లో. ఏమైనా ఈ క్లాజు ఉంచటం అవసరం.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : హైదరాబాదు ఆక్టులో ఉన్న 12, 13 సెక్షన్సు ఈ చట్టంలో provide చేయండి.

శ్రీ ఎ భగవంతరావు : 28 (b)లో disqualification for membership కు రూల్సు చేయవచ్చునని ఉన్నది. అందువల్ల, హైదరాబాదు చట్టంలో ఉన్నవి incorporate చేయనక్కరలేదు

*Mr. Deputy Speaker* :- The question is :

"That Clause 15 do stand part of the Bill."

The motion was adopted.

A poll was demanded and the House divided:

Ayes 51 : Noes 19.

The motion was adopted.

Clause 15 was added to the Bill.

*CLAUSE* 16.

*Mr. Deputy Speaker*:- There is an Amendment in the name of Sri S. Vemayya.

*Sri* S. *Vemayya*:- Sir, I beg to move:

Delete sub-clause (3) and its proviso in clause 16.

*Mr. Deputy Speaker*:- Amendment moved

శ్రీ యస్. వేమయ్య :- అధ్యక్షా: ఈ క్లాజులో మొదట receipts వగైరా బోర్డు తీసుకొనవచ్చునని కనబడుతుంది. కాని సబ్-సెక్షను 2 లో "The previous sanction of the Government shall be obtained for receiving

any loan or borrowing any amount under sub-section (2) borrow చేయవచ్చునని, తీసుకొనవచ్చునని స్పష్టముగా ఉన్నది. కాని ఆ అధికారాన్ని సబ్-సెక్షన్ (3) లో తీసివేశారు. ఒకచేతితో యిచ్చి యింకొకచేతితో తీసుకొన్నట్లు ఉన్నది. కాబట్టి 3వ సబ్-సెక్షనులో ఉన్నది omit చేయాలని ప్రతిపాదించాను. మంత్రిగారు అంగీకరించవలెనని కోరుతున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు :- అంగీకరించను, సెంటర్‌వారి సలహా ప్రకారం చేశాము. ఏ loan తీసుకున్నదీ తెలియపరచకుండా చేస్తే ఇబ్బందిగా ఉంటుంది గవర్నమెంటు responsibility వహించాలి కాబట్టి వారి అమెండ్‌మెంట్ అంగీకరించుటకు వీలులేదు.

*Mr. Deputy Speaker*:- The question is:

Delete sub-clause (3) and its proviso in clause 16

The amendment was negatived.

*Mr. Deputy Speaker*:- The question is.

"That Clause 16 do stand part of the Bill".

The amendment was adopted.

Clause 16 was added to the Bill.

*CLAUSES* 17 *to* 19.

*Mr. Deputy Speaker*:- There are no amendments to Clauses 17 to 19. I shall put clauses 17 to 19 to the vote of the House.

*Mr. Deputy Speaker* :- The question is :

"That clauses 17 to 19 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 17 to 19 were added to the Bill.

*CLAUSE* 20.

*Sri M. Satyanarayana Raju* :-Sir, I beg to move:

For Sub-clause (2) of Clause 20, substitute the following:

'The Government may after obtaining an expert opinion, advise the Board to alter or modify for reasons indicated by the experts any specified programme which is included by the Board in their Budget or Annual Programme.'"

*Mr. Deputy Speaker*:- Amendment moved.

శ్రీ యం. సత్యనారాయణరాజు :- సంవత్సరం ఆఖరున బడ్జెటు తయారుచేస్తున్నారు. ఇది Chartered Accountant చేత ఆడిట్ చేయించాలి. That budget is prepared by a Chartered Accountant. There is a qualified Accountant approved by the Central Government as approved by the Acts.......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఇది Balance sheet కాదు. It is budget account.

శ్రీ బి. శ్రీరామమూర్తి :- ఈ సవరణ ప్రతిపాదిస్తున్న గవర్నమెంటు ప్రతి సంవత్సరం బోర్డు నిర్వహించే programme అంతా పరిశీలిస్తారు. అప్పుడు ఫలాని programme పనికి రాదని, మార్చాలని చెప్పే అధికారము ప్రభుత్వమునకు ఉన్నది. క్లాజు 13లో ఆ అధికారం పుచ్చుకొన్నారు. అక్కడ మొదటితడవ వడబోత జరుగుతుంది. తిరిగి ఈ క్లాజులో ప్రభుత్వం ఆ బోర్డుచేసిన programmeలో ఏ ఒకటైనా మార్చడానికి, మానివేయడానికి అవకాశం ఉన్నది. ఇది రెండవసారి వడబోత అవుతుంది. ఈ విధంగా చేయబడుతున్న బోర్డులో మెంబర్సుగా ఉండాలంటే ఆత్మ గౌరవానికి నష్టము. ఈ బోర్డు కేంద్రఖాదిబోర్డు వారి నిర్ణయం ప్రకారం చేస్తారని చెప్పారు. అందువల్ల వారి నిర్ణయం ప్రకారం ఈ బోర్డు ప్రోగ్రాం ఉంచదమో లేదో, ఎందుకుతేల్చకూడదు? కొంతమంది experts, Research Institutions కు నిర్ణయించిన ప్రోగ్రాంకు ప్రభుత్వ డిపార్టుమెంటులో కూర్చొన్న ఒకరిద్దరు ఆఫీసర్సు హంసపాదు పెడితే బాగుండదు. అందుచేత ప్రోగ్రాములో ఏ ఒక్కటైనా ప్రభుత్వము కాదనదలచుకుంటే experts opinion పొంది ఆ కారణాలు తెలుపుతూ బోర్డుకు పంపిస్తే వారు తిరిగి ఆలోచించుటకు

ఏలుంటుంది. అంతేగాని ఏ పరిస్థితిలోనైనా శాంక్షన్ చేయము అనే పరిస్థితి రాకూడదు. కేంద్రఖాదీబోర్డు వారి నిర్ణయమే ప్రధానముగా తీసుకొనే యీ మంత్రిగారు, మధ్యన ప్రభుత్వము యొక్క పుర్రచెయ్యనిపెట్టి వ్యవహారము పాడు చేయకుండా ఉంటారని ఆశిస్తూ, ఈ సవరణను అంగీకరించాలని కోరు తున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:-అధ్యక్షా·సబ్ క్లాజులు(2)అ(3)తీసివేయాలని కోరుతున్నాను. ఒక బోర్డును ఏర్పాటుచేసిన తరువాత, దానిని గౌరవించవలెను. ఆ బోర్డులోగల నలుగురు ఆఫీసర్స్, మంత్రిగారు కలిసి ఒక బడ్జెటు తయారుచేస్తే. ప్రభుత్వం దానిని తిరిగి మాడిఫైచేయవచ్చునని యీ క్లాజులో చెప్పారు. దీనివల్ల యీ బోర్డుయొక్క స్టేటస్ తగ్గే అవకాశం ఉన్నది ఆ బోర్డుకు ఇవ్వవలసినంత గౌరవం ఇవ్వాలి. మంత్రిగారు అధ్యక్షుడుగా ఉండే ఆ బోర్డుకు మనం తగినంత గౌరవం ఇవ్వాలి. గవర్నమెంట్ చేయదలచుకొన్న మాడిఫికేషన్స్ ముందరే మంత్రిగారు, ఆఫీసర్స్ కలిసి ఆలోచించుకొని చేస్తే, బాగుంటుంది. అంతేగాని, బోర్డువారు తయారు చేసిన బడ్జెట్‌ను తిరిగిప్రభుత్వం మాడిఫైచేయవచ్చునని చెబితే దానివల్ల బోర్డుయొక్క గౌరవం తగ్గుతుందని మనవి చేస్తున్నాను.కాబట్టి ఆబోర్డుయొక్క స్టేటస్‌ను రెడ్యూస్ చేయటం మంచిదికాదు·ఈబిల్లును సెలక్ట్ కమిటీకి పంపించిఉంటే, అక్కడ మేము సూచించిన పాయింట్స్ ప్రభుత్వం అంగీకరించటానికి వీలయ్యేది. ఇప్పుడు. ఇక్కడమేము చెప్పింది అంగీకరించమంటే, వారి ప్రతిష్ఠకు నష్టంవస్తుందని అంగీకరించటంలేదు. కాబట్టి యీ సవరణను తప్పకుండా మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు:_వారి సవరణ అంగీకరించటానికి వీల్లేదు. బోర్డు పంపించిన బడ్జెటులో ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ ఏవైనా ఉంటే, ప్రభుత్వానికి ఉన్న ఆర్థికస్థోమతను దృష్టిలోపెట్టుకొని, ప్రభుత్వం వాటిని మాడిఫైచేయవచ్చుననిమాత్రమే ఉన్నది. అంతకంటె వేరే ఏమీ లేదుకాబట్టి వారి సవరణను అంగీకరించటానికి వీలులేదు.

*Mr. Deputy Speaker*:- The question is :

"For sub-clause (2) of clause 20, substitute the following:

'The Government may after obtaining an expert opinion, advise the Board to alter or modify for reasons indicated by the experts any specified programme which

is included by the Board in their Budget or annual Programme "

The amendment was negatived.

*Sri Pillalamarri Venkateswarlu* :- May I request you, Sir, to put the sub-clauses separately to vote.

*Mr. Deputy Speaker*:- The question is:

"That sub-clause (1) of Clause 20 do stand part of the Bill".

The motion was adopted.

Sub-clause (1) of Clause 20 was added to the Bill.

*Mr Deputy Speaker*:- The question is:

"That sub-clause (2) of Clause 20 do stand part of the Bill".

The motion was adopted.

Sub-clause (2) of Clause 20 was added to the Bill.

*Mr. Deputy Speaker* :- The question is:

"That sub-clause (3) of clause 20 do stand part of the Bill."

The motion was adopted.

sub-clause (3) of Clause 20 was added to the Bill.

Clause 20 was added to the Bill.

*CLAUSES* 21 *and* 22.

*Mr Deputy Speaker*:- The question is:

"That Clauses 21 and 22 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 21 and 22 were added to the Bill.

*CLAUSE* 23.

శ్రీ యస్. వేమయ్య:- అధ్యక్షా : క్లాజు 23 లో సబ్-సెక్షన్ 2 కు నేను ఒక సవరణ ఇచ్చాను. సబ్-సెక్షన్ 2 లో యీ విధంగా ఉంది.

The accounts of the Board shall be audited, at such time and in such manner as may be prescribed, by a Chartered Accountant or by such person as the Government may appoint in this behalf.

My amendment, which I move, with your permission, Sir, is·

"In sub-clause (2) of clause 23 for the words 'at such time and in such manner as may be prescribed, by a Chartered Accountant or by such person as the Government may appoint in this behalf", substitute the words 'by the Accountant-General or any person authorised by him."
నేను ఇచ్చిన సవరణలో చార్టెడ్ అకౌంటెంట్ కు బదులు అకౌంటెంట్ జనరల్ గాని, లేక అతడు అపాయింట్ చేసిన వ్యక్తిగాని ఆడిట్ చేయాలని పెట్టాను. దానిని అంగీ రించవలసిందిగా కోరుతున్నాను

*Mr. Deputy Speaker*:- Amendment moved.

శ్రీ ఎ. భగవంతరావు:- వారి సవరణ అంగీకరించటానికి వీలులేదు

*Mr. Deputy Speaker*:- The Accountant-General is not supposed to audit. The question is:

"In sub-clause (2) of Clause 23 for the words 'At such time and in such manner as may be prescribed, by a chartered Accountant or by such person as the Government may oppoint in this behalf', substitute the words 'by the Accountant-General or any person authorised by him'.'

The amendment was negatived.

*Mr. Deputy Speaker*:- The question is:

"That clause 23 do stand part of the Bill."

The motion was adopted.

Clause 23 was added to the Bill.

*CLAUSE* 24.

*Mr. Deputy Speaker*:- The question is:

"That clause 24 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2! was added to the Bill.

*CLAUSE* 25.

*Sri Vavilala Gopalakrishnayya* :- I beg to move:

"Insert the following words after the word 'Act'. 'By the Hyderabad Khadi and Village Industries Board Act, 1955 (Hyderabad Act, XII of 1955) in Telangana area immediately after the notification issued under sub-section (3) of Section 1."

*Mr. Deputy Speaker*:- Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- అధ్యక్షా: ఇప్పుడు తెలంగాణాలో ఉన్న బోర్డు పరిస్థితి ఏమవుతుందో తెలియని అనామలస్ పొజిషన్ ఏర్పడుతున్నది. ఆ అనామలీ తొలగించటానికి నేను యీ సవరణ ప్రవేశపెట్టటం జరిగింది. ఆంధ్రలో ఇదివరకు ఒక బోర్డు ఉంది. అది స్టాట్యూటరీబోర్డుకాదు. తెలంగాణాకు స్టాట్యూటరీబోర్డు ఉంది. అది ఒక నోటిఫికేషన్‌ద్వారా అంతము అవుతుంది. ఈ బిల్లుద్వారా మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌కు బోర్డు ఏర్పాటుచేస్తున్నాము. ఒక నోటిఫికేషన్‌ద్వారా అది అంతంఅయినపుడు, ఆబోర్డు అకౌంట్స్ ఏమి అవుతాయి? ఈసవరణను ప్రభుత్వం ఒప్పు

కోకపోతే ఆబోర్డు అకౌంట్స్ వేరుగా ఉంటాయి. దాని కంటిన్యూయిటీ మెయిన్‌టెయిన్ కాకుండా పోతుంది. కాబట్టి దీనిమీద లీగల్ ఒపినియన్ తీసుకోవలసిఉంది.

శ్రీ ఎ. భగవంతరావు:- దానిని నోటిఫికేషన్‌ద్వారా క్లేరిఫై చేయవచ్చును. కాబట్టి వారి సవరణ అంగీకరించటానికి వీలులేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- నోటిఫికేషన్‌ద్వారా బోర్డు అంతమై పోతుంది. ఆ బోర్డు అంతమై పోతుందని మాత్రమే నోటిఫై చేయబడుతుంది. ఆ బోర్డు హక్కులన్నీ, నూతనంగా ఏర్పడిన యీ బోర్డుకు చెందుతాయని యీ బిల్లులో చెప్పబడలేదు. అనామిలస్ పొజిషన్ క్రియేట్ కాకుండా ఉండేందుకు యీ సవరణ ప్రవేశపెట్టాను. గవర్నమెంట్‌కే దీనివల్ల లాభం ఉంది. గవర్నమెంట్ "మాకక్కర లేదు" అంటే నాకు అభ్యంతరంలేదు. ఈ సవరణను ఒప్పుకోకపోతే ప్రభుత్వానికే ఇబ్బంది ఏర్పడుతుంది. కాబట్టి నేను యీ సవరణను ఓటుకు పెట్టమని ప్రెస్‌చేయటంలేదు.

*Mr. Deputy Speaker*:- Do you want to withdraw your amendment?

*Sri Vavilala Gopalakrishnayya*:- I am not going to insist. Well, the Government faces it. I beg leave of the House to withdraw my amendment

(The amendment was, by leave of the House, withdrawn.)

*Mr. Deputy Speaker* :- The question is:

"That Clause 25 do stand part of the Bill."

The motion was adopted.

Clause 25 was added to the Bill.

*CLAUSES* 26 and 27.

*Mr. Deputy Speaker*:- The question is:

"That Clauses 26 and 27 do stand part of the Bill".

The motion was adopted.

Clauses 26 and 27 were added to the Bill.

## *CLAUSE* 28.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ఈ clause వేటి, వేటిని గురించి rules చేయాలనేది దీనిలో Board members ను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా ఏర్పాటు చేయడానికి provision పెట్టుకొన్నారు. దీనిలో The manner of filling casual vacancies among the members of the Board and the terms and conditions of service of the Vice-Chairman, the Secretary and the other members of the Board including the salaries and allowances to be paid to them and the travelling and daily allowances to be drawn by them when they are on tour అని ఉన్నది.

ఇప్పుడు ఈ Board members గా ప్రభుత్వ ఉద్యోగస్తులను వేయదలచుకున్నారా? లేక ఆనరరీ బాడీగా ఏర్పాటు చేయదలచుకొన్నారా? వారికి జీతాలు, T. A. లు పెట్టదలచుకొంటే, ఆ వచ్చే డబ్బుకాస్తా ఈ 19 మంది జీతాలకు, T. A. లకు సరిపోయే ప్రమాదమున్నది. వీరిని whole time గా ఏర్పాటు చేయాలనుకొన్నారా? వీరికి సంవత్సరంలో ఎన్నాళ్లు పని ఉంటుంది? నెలకు ఇంత జీతం అని సర్వీస్, లీవ్ మొదలైన రూల్సు అనేవి వీరికి పెట్టబోతున్నారా? Offices లో N. G. Os ను కూర్చోపెట్టినట్లుగా ఈ members తో Board ను నిర్మాణం చేస్తున్నారా? దీనియొక్క conception ఏమిటి? గౌరవ ప్రదమైన ఖద్దరుకోసం, గ్రామ పరిశ్రమలకోసం త్యాగం, కృషి చేసిన వారిని ఈ బోర్డులో ప్రవేశ పెడతామని చెప్పారు. దాని తర్వాత వారికి జీతాలు, భత్యాలు అన్నారు. ప్రతి జిల్లాలోను ఒక Officer, Assistant Director of Industries ఉండి ఈ పని చూస్తున్నారు. ఈ బోర్డు సభ్యులు ప్రత్యేకంగా చేయవలసిన పనియేమీ ఉండదు. వారు tour చేయవలసిన అవసరంలేదు. వీరు ఎప్పుడో ఒకసారి సమావేశమై వచ్చిన grants ను ఏ ఏ కార్యక్రమాలకు ఏ విధంగా కేటాయించారో నిర్ణయించుకొని ఒక కార్యక్రమాన్ని తయారు చేసుకుంటే సరిపోతుంది. అలా కాకుండా వారిని ఒక శాశ్వతమైన బాడీగా తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులలాగ ఏర్పాటు చేయడం ఏ విధంగానూ సబబుగాలేదు.

ఈ చట్టంలోని ఒక క్లాజుకు, మరొక క్లాజుకు ఏమీ సంబంధం కనిపించడం లేదు. జిల్లా ప్లానింగ్ కమిటీలను ఈ రకంగా జీతాలపైన ఏర్పాటు చేస్తున్నారా?

దానికి లేనిది దీనికి ఎందుకు పెట్టాలి? త్యాగం చేసినవారికి జీవనభృతి provide చేస్తామంటారా, అది వేరే విషయం. ఆవిధంగా చేస్తే అర్థం, అందం ఉంటుంది. ఈవిషయం పూర్తిగా పరిశీలించబడలేదేమోనని కూడా అనుమానంగా ఉంది అందువల్ల దానిని పూర్తిగా delete చేయాలి. జీతాలు ఇవ్వనిదే పనిచేయమని ఎవరైనాచెబితే, అప్పుడు దానిని గురించి ఆలోచిద్దాము. ఈ పనిని చూడడానికి జీతాలు తీసుకొనే ప్రభుత్వ ఉద్యోగస్తులున్నారు. అందువల్ల ఈ Board members కు జీతాలు ఇవ్వవలసిన పనిలేదు. సంవత్సరంలో మూడు నెలలకొకసారి ఈ committee సమావేశం కావాలి. రోజు వారీ కార్యక్రమం వారికేమీలేదు, అందుచేత దీనిని ఈ విధంగా నిర్మించడం ఏ మాత్రం సవ్యంగాలేదు. కాబట్టి ఈ 2వ క్లాజును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి:— ఈ బోర్డులో కమిటీ సభ్యులున్నారు. వారు చేసిన ఏపని అయినా, ప్రోగ్రామైనాసరే ప్రభుత్వం అంగీకరించవచ్చు. ఏదీ ప్రభుత్వం అంగీకరించకపోతే ఏమి చేస్తారు? ఇప్పుడు కనీసం T. A. అయినా పుచ్చుకోనివ్వండి. వారికోసం ప్రభుత్వం రూ. 50 వేలు కేటాయించింది. ఈ రూ. 50 వేలు వారికి తాంబూలం ఖర్చుకైనా పనిచేస్తుంది. ఈ clause ను అంగీకరిస్తే గోదానం చేసినంత పుణ్యంవస్తుందని వెంకటేశ్వర్లుగారికి నా విజ్ఞప్తి. కనీసం వారికి T. A. అయినా పోనివ్వండి.

శ్రీ ఎ. భగవంతరావు:— జీతాలు ఇవ్వడంకాని, లేక ప్రభుత్వ ఉద్యోగులుగా వారిని నియమించడం కాని ప్రభుత్వ ఉద్దేశంకాదు. All India Khadi Commission Members ఏలా పనిచేస్తున్నారో తెలియక బహుశ ఈ విధంగా మాట్లాడుతున్నారనుకొంటాను. ఈకమిషన్‌లోని ఒక్కొక్క సభ్యుడు village industries లోని ఒక్కొక్క work తీసుకొని భారతదేశం మొత్తం మీద ఆపనిని చూసుకోవడం ఆచారం. ఆలా చేసేప్పుడు ఆయాప్రాంతాలలో తిరిగి రావడం కూడా జరుగుతుంది. అదే పద్ధతిన మనరాష్ట్రంలో ఉన్న ఖాదీకాని, ఘనీకాని, బీకీపింగ్ కాని ఏఏప్రాంతంలో, ఏరకంగా పనిచేస్తున్నవో, ఏరకంగా పని చేయాలో పరిశీలనచేయడానికి ఒక్కొక్క సభ్యుని మేము depute చేయడానికి అవకాశం ఉంటుంది వారి report వల్ల వాటి పరిస్థితి తెలుసుకోగలుగుతాము. ఆసభ్యుడు ఆయా ప్రాంతాలకు వెళ్ళి విచారణచేసేప్పుడు, ఆయనకు కావలసిన సదుపాయాలు చేయడానికి ఏర్పాటు చేయబడిందేకాని, అందులో జీతాల ప్రశ్నేలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- అధ్యక్షా: ఇందులో జీతాల ప్రశ్నే లేదంటున్నారు. ఆ ఒక్క మాటయినా delete చేయండి; తర్వాత ఆలోచిద్దాము. దీనిలో "Including salaries and allowances to be paid to them" అని వ్రాశారు. ఈ "salaries" అనే మాట తీసివేస్తే చాలా సవ్యంగా ఉంటుందని సూచిస్తున్నాను.

*Mr Deputy Speaker*:- The question is:

"That clause 28 do stand part of the Bill."

The motion was adopted.

Clause 28 was added to the Bill.

### *CLAUSE* 29.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- నేను Clause 29-(ii) (c) ని వ్యతిరేకిస్తున్నాను. దానిలో "The powers to make regulations.

" (e) The delegation of powers and duties of the Board to the Secretary, the Chief Executive Officer or any employee of the Board"! అని ఉన్నది. నిన్న general discussion లో వెంకట్రావుగారు మాట్లాడుతూ ఈ బోర్డుకు అధికారాలు లేవని అన్నారు. ఇందులో ఏమి వ్రాయబడి ఉందో చూడమని చెబుతున్నాను

"Delegation of powers and duties of the Board to the Secretary, the Chief Executive Officer or any employee of the Board" దీని అర్థమేమిటో, ఎందుకు వ్రాశారో ఏమీ తెలియకుండా, ఈ లాంటివన్నీ చేసి, మమ్ములను వోటుచేయమనడం ఏమీ సవ్యంగాలేదు. ఈ Board యొక్క అధికారాలను ఒక కమిషన్‌కు ఎందుకు delegate చేయాలంటున్నారు?

శ్రీ కె. వెంకటరావు:- ఖాదీ అన్నది మామూలు ప్రభుత్వ వ్యవహారాలతో వెళ్లేదికాదు, దానికి కొన్ని సాంప్రదాయాలున్నాయి. దాని ప్రకారంగా ఈ వ్యవహారాలు చేసుకోవడంలో ఊతగువు వస్తోంది. ఇవన్నీ తీసుకొనివెళ్ళి దేనికో ముడిపెట్టి, రెండుగంటలసేపు ఈ House ను నిలబెట్టి వలసిన అవసరంలేదు. దేని

పద్ధతులు దానికి ఉన్నాయి, ఆ ప్రకారం వెళ్లనివ్వండి. ఏమైనా పోషికఉంటే ఖద్దరు వేసుకొని దానిని ప్రోత్సహించండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- ఖద్దరువేసుకోవడం అనేది వారి వారి నమ్మకాలమీద ఆధారపడి ఉంటుంది. ఈ delegation of powers మాత్రం 'any employee'కి ఇవ్వడం ఏవిధంగానూ సవ్యంగాలేదు. నేను దీనికి "డివిజన్" కొరకు press చేస్తున్నాను. clause 29(ii)(c) తప్ప మిగతాది voting కు పెట్ట వచ్చు. "The Government may, by notification, modify or rescind any regulation made and thereupon the regulation shall stand modified accordingly or shall cease to have effect, as the case may be" అని ఉన్నది ఈ బోర్డు చేసిన regulationsను modifyచేయవచ్చునని సర్వాధికారాలు తీసుకొన్నారు Board కు ఏమీ అధికారాలు లేకుండా nominal గా పెట్టారు. అన్నిటికంటె ప్రమాదమైన, అనుమానాస్పదమైన విషయం మరొకటున్నది.

*Mr Deputy* Speaker:- Please do not repeat it.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- వారు ఇప్పుడు చెప్పినదాంట్లో ఒక్క ఖద్దరే అయితే ఫరవాలేదు. అందులో గ్రామ పరిశ్రమలన్నీ కూడా ఉన్నాయి. అందు వల్ల దీనికి తీవ్రంగా అభ్యంతరం చెప్పవలసిఉన్నది. "డివిజన్" కోసం press చేస్తున్నాను.

*Mr. Deputy Speaker*:- The question is:

"That sub-clause (1), sub-clauses (2) (a), (b), (d) (e), (f) and (g) and sub-clause (3) of Clause 29 do stand part of the Bill."

The motion was adopted.

Sub-clause (1), Sub-clause (2) (a), (b), (d), (e), (f) and (g) and sub-clause (3) of Clause 29 were added to the Bill.

*Mr. Deputy Speaker*:- The question is:

"That sub-clause (ii) (c) of clause 29 namely,

(c). 'The delegation of powers and duties of the Board to the Secretary, the Chief Executive Officer or any employee of the Board, do stand part of the Bill'".

The motion was adopted.

*Sri Pillalamarri Venkateswarlu* :- I press for a division, Sir.

The House divided.

Ayes 48 Noes 18.

The motion was adopted.

Sub-clause (2) (c) of Clause 29 was added to the Bill.

The whole clause 29 was added to the Bill.

*CLAUSE* 30.

*Mr. Deputy Speaker*:- The question is:

"That clause 30 do stand part of the Bill."

The motion was adopted.

Clause 30 was added to the Bill.

Clause 1 and the Preamble

*Mr. Deputy Speaker*:- The question is:

"That clause 1 and the Preamble do stand part of he Bill"

The motion was adopted.

Clause 1 and the Preamble were added to the Bill.

*Sri A. Bhagavantha Rao*:- Sir, I beg to move.

"That the Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958 be read a third time and passed."

*Mr. Deputy Speaker*:- Motion moved.

శ్రీ పి. నరసింగరావు:– అధ్యక్షా: ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల నిర్వహణకు, ఒక బోర్డును స్థాపించి ఆ కార్యక్రమాన్ని నిర్వహించే ఉద్దేశముతో ఈబిల్లు శాసనసభ ముందుకు తేబడింది. ఈఖాదీ, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు, అవలంబిస్తున్న విధానాలు చూస్తే, గాంధీజీ తన జీవితధ్యేయంగా వీటికి పూనుకొన్నారు కాబట్టి, ఆయన ఆత్మశాంతి కోసం, అశ్రద్ధాలిం జర్పించే ఉద్దేశంతో ఇవి నడుపుతున్నట్లు కనిపిస్తుంది; కాని ఈ పరిశ్రమలపై నమ్మకంఉండి పనిచేస్తున్నట్లు ఎక్కడా గోచరించడంలేదు. ప్రభుత్వం ఆదరశ్రద్ధంతోనే,వీటిని కొనసాగించినట్లయితే ఆడబ్బు అంతా వృధా కావడం తప్పితే, మరో ప్రయోజనం ఏమీ ఉండదు.గత పది సంవత్సరాలుగా చూచినట్లయితే, ఈ పరిశ్రమలలో కొన్నింటికి spoon feeding చేయడం వల్లనే అవి బ్రతుకుతున్నవి కాని, స్వయం పోషకంగా పనిచేసేటట్లు చేయడానికి అసలు పూనుకోవడమేలేదు. చేనేత పరిశ్రమకు హేండు పౌండింగుమెషినరీకి, ఘనీ మొదలైన పరిశ్రమలకు సబ్సిడీ రూపములో రిబేటు రూపములో ఎన్నో కోట్ల రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తున్నది. మనం వాటి balance sheetsను చూచినట్లయితే spoon feeding తప్ప ఏమీ కనపడటంలేదు. ఒకstage లో ఈ పరిశ్రమలు పడిపోయే పరిస్థితులు రావచ్చు.ఒకటి రెండింటినివదలివేస్తే సామాన్యంగా అన్నీ యిదేపరిస్థితిలో ఉన్నాయి. ప్రభుత్వం యొక్క spoon feeding ఆగిపోతే ఇవి తమకాళ్లపై నిలబడలేవు. అందుచేత ఈ బోరుద్వారా కనీసం అన్ని లేకపోయినా, కొన్ని పరిశ్రమలనైనా, బాగుచేసి, స్వయం పోషకము అయ్యేటట్లు చేయాలి. కొంతకాలం అయ్యే సరికి ఈ పరిశ్రమలు కాంపిటీషన్‌కు నిలబడి పని చేయగలిగేటట్లు ఉండాలి. అలా నిలబడి పనిచేసే పరిశ్రమలకే ప్రభుత్వసహాయం యివ్వాలని మనవిచేస్తున్నాను. అంతేకాక, అధికారంలో ఉన్న పార్టీ తమకు సన్నిహితులైన వారితో, రాజకీయ బాధితులు అనబడే వారితో ఈ బోర్డును నింపడం మంచిది కాదు. రాజకీయంగా ఎక్కడా బలంలేని వారికి, ఇందులో స్థానం కల్పించడం కోసమే ఈ బోర్డు స్థాపన అయినట్లయితే ఈ డబ్బంతా వృథా అని మరొకసారి ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఈ బోర్డు ద్వారా పరిశ్రమలకు దోహదం కల్పించి, వృత్తులను కలుగజేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- అధ్యక్షా: ఆంధ్ర ప్రాంతంలో ఈపని ఎప్పుడో జరిగి ఉండవలసినది. కాని ఇప్పుడు జరుగుతోంది. ఈ బోర్డు స్థాపనతో బ్రహ్మాండమైన మార్పులు వస్తాయనడానికి వీలులేదు. ప్రభుత్వం మాత్రం ఇంత వరకు ఈ గృహ పరిశ్రమల విషయంలో తీసుకోవలసినంత శ్రద్ధ తీసుకోలేదనే చెప్ప

వలసివస్తుంది. వ్వాటికి యిచ్చే డబ్బుకూడ సమయానికి రావటంలేదు. అనేక ప్రాంతాలలో వాటికివచ్చే డబ్బు సంవత్సరం అయినాకూడ రానందున, నిరాశ, నిరుత్సాహంలతో, లేక నిర్వహించలేకుండా ఉన్నారు. ఈ cottage industries గురించి మదరాసు ప్రభుత్వంలో వెనక సర్వేచేయడంజరిగింది, ఈనాడు ఆ రిపోర్టుల అన్నిటిని సమానంగా ఆలోచించ వలసిఉన్నది. ఏ జిల్లాలో ఏఏపరిశ్రమలు ఉన్నాయో వాటిని ఎట్లా అభివృద్ది చేయవచ్చునో మొదలైన అంశాలపై exhaustive గా విచారణచేయవలసిన అవసరం ఉన్నది. ఈ cottage industries అంటే ఏవో కొద్ది పరిశ్రమలే దాని క్రిందకు వస్తాయి అని ధ్వనివస్తోంది. అలాగాక ప్రస్తుతం ప్లానింగ్ కమిటీల క్రింద ఉన్నటువంటి పరిశ్రమలను కూడ తీసుకోవాలి. ఆవిధంగా చేసినట్లయితే unemploymentను దూరంచేసి ఎక్కువ మందికి ఉద్యోగాలు యివ్వడానికి వీలు ఉంటుంది. ఈ పరిశ్రమల అభివృద్ధి కేవలం కార్యకర్తల నిజాయితీ, సౌహార్ద్రతల మీదనే ఆధారపడి ఉంటుంది. అలాలేనట్లయితే ఏ కొద్ది మందికిమాత్రమే ఉపయోగకారిగా ఉంచి, సమగ్రమైన పరిశ్రమలుగా అభివృద్ధి చెందనేరవు. అందుచేత దీని అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అటువంటి వారిని నియమించాలని మనవి చేస్తున్నాను. ఈ cottage industries కు కేంద్ర ప్రభుత్వంనుంచి ఆంధ్ర ప్రాంతానికి ఆరు కోట్ల రూపాయలు రావలసియున్నది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత కూడ దాదాపు మూడు కోట్ల రూపాయలు రావలసి ఉంటుంది ఏసంవత్సరానికి ఆసంవత్సరమే lapse అయిపోవడం జరుగుతోంది. అలా lapse కాకుండా చూడవలసి యున్నది. Lapse కాకుండా డబ్బు తీసుకోవడం ఎంత ముఖ్యమో, ఆడబ్బును సక్రమంగా ఖర్చు పెట్టడం కూడ అంతేముఖ్యము. ఈ ధనాన్ని ఖర్చు పెట్టేటప్పుడు దుర్వినియోగం కాకుండా చూడాలని కోరుతున్నాను. చాలచోట్ల productive centres పెట్టి ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చేటట్లుగా చూడడమే కాకుండా, ఆ పరిశ్రమలు స్వయంపోషకంగా ఉండేటట్లుచూడవలసిన బాధ్యతకూడ ప్రభుత్వంపై ఉన్నది. ఆధునిక పద్ధతులపై, జపాన్ చైనా, స్విట్జర్లండులలో ఏ విధంగా ఈ గృహపరిశ్రమలు నడుస్తున్నవో ఆదేవిధంగా నడిపించినట్లయితే బాగుంటుంది. కేవలం ఆ దేశాలలో పెద్దపెద్ద పరిశ్రమలకు కావలసిన వస్తువులన్ని ఈ గృహ పరిశ్రమలలోనే తయారు అవుతున్నవి. ఇదివరలో విశ్వేశ్వరయ్యగారు మన ఆంధ్రకు సంబంధించినంతవరకు 15 స్కీములకు ప్లాన్ వేసి యిచ్చినారు. ఆస్కీములను అమలు పరచడానికి ప్రయత్నించాలి ఇప్పుడు ఈ బ్లాకు కార్యక్రమాలు వచ్చాయి కాబట్టి non-block areas లో ఈ పరిశ్రమల స్థాపన లేదని చెప్పడం జరుగుతోంది. బ్లాకు areas లో కూడ ఈపరిశ్రమలగురించి సర్వేపూర్తి కాలేదు. అందుచేత non-block areas లో కూడ ఈ పరిశ్రమల స్థాపనకు పూను

కోవాలి. అసలు బ్లాకు areas కు, non-block areas కు అడ్మినిస్ట్రేటివ్‌గా కూడ తేడా ఉన్నది. బ్లాకు areas అయినట్లయితే ప్లానింగ్ డిపార్టిమెంటుతో సంబంధం ఉండడంవల్ల, ఆఫీసర్లు అందరు ఆ డిపార్టుమెంటు నుంచి వస్తున్నారు Non block areas అయినట్లయితే ప్లానింగ్ డిపార్టుమెంటుకు సంబంధంలేకుండ ఉన్నది. అందుచేత దానిని సరిజేయవలసిన అవసరం ఉన్నది ఈ పరిశ్రమలను రిజిష్టరు చేసే టప్పుడు కో-ఆపరేటివ్స్‌కు అధికారం యిచ్చి అసిస్టెంటుడైరెక్టరు యొక్క అజమాయిషీలో ఉంచడం సంతోషించ దగిన విషయమే! ఈ విషయంలో ఒకటి మాత్రం చెప్ప వలసి వస్తున్నది. వ్యక్తిగతముగ సొసైటీస్ రిజిస్ట్రేషన్ ఆక్టు క్రింద రిజిష్టరు అయ్యే సంఘాలకు కాకుండా, వీటిని కోపరేటివ్స్ క్రింద రిజిష్టరు చేసినట్లయితే ఈ గృహ పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి వీలు ఏర్పడుతుంది. ముఖ్యంగా చైనాలో బ్రహ్మాండమైన progress కనపడింది. వీటికి ప్రభుత్వం తప్పకుండా grants యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- అధ్యక్షా: ఈ బిల్లు మొత్తంమీద ఆమోదించబడదోతోంది. ఈ సందర్భంలో 2, 3 విషయాలు మంత్రివర్గం దృష్టికి తీసుకొని రావలసి ఉన్నది. అన్నింటికంటే కూడ ఈ బిల్లు ప్రకారమే ఎక్కువ పక్షపాతం వహించి నడిపే ప్రమాదం కనబడుతోంది. మంత్రివర్గానికి యిష్టం ఉన్నా లేకపోయినా అటువంటి ప్రమాదం సంభవించే ఆస్కారం మాత్రం ఉన్నది నామినేటు చేసినప్ప టికి, బోర్డులో అన్నిపక్షాలకు స్థానం ఉండేటట్లు చేయమని కోరుతున్నాను. ప్రభుత్వ పక్షానికి ఖద్దరుమీద నమ్మకం ఉన్నది అని చెబితే సరిపోదు. ఇందులో ఒక్క ఖద్దరే కాదు, Cottage Industries, Village Industries కూడ ఉన్నాయి. వీటిని అభివృద్ధిపరచే మార్గాలు చూడాలి. అన్నిటికి మేమే సర్వజ్ఞులము అనుకొని, ఎవరినో కొంతమందిని వేసుకొని నడిపేటట్లయితే ఏ మాత్రం ప్రయోజనం ఉండదని మనవి చేస్తున్నాను. ఇతర పక్షాలవారికికూడ ఒకటి రెండు స్థానాలు యిచ్చినంతమాత్రాన, మీకు ఏమీ లాభం లేకపోయినా, ప్రమాదంమాత్రం ఏమీ ఉండదు. వారు చెప్పే విష యాలుకూడ మీరు వినవచ్చును, "మావాళ్లు ఉంటేనే మాకు లాభం" అనవచ్చు. అది ఇంకో విధంగా చూస్తే నిజమేకావచ్చు. కాని ఇతరులయొక్క సహకారంకూడ కావా లని అంటున్నారు కాబట్టి, అన్ని పక్షాలవారికి ప్రాతినిధ్యం యివ్వండి. అప్పుడే మన యొక్క ఆశయం నెరవేరడానికి అవకాశం ఏర్పడుతుంది. అసలు యిప్పుడు వస్తున్న చిక్కు ఏమిటి అంటే-ఉన్నతమైన ఆశయాలను ప్రకటిస్తున్నాము. కాని ఆచరణకు, ఆ ప్రకటించే ఆశయాలకు ఎక్కువ సంబంధంలేకుండా ఉంటోంది. ఇదే ప్రమాదం

ఇక్కడకూడ రాకుండా చూచేందుకు, తప్పులు ఏమైనా చేసినట్లయితే సరిజేసేందుకైనా ఉపయోగపడుతారుకాబట్టి అన్ని పార్టీలవారికి ఈ బోర్డులో ప్రాతినిధ్యం యివ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

*Mr. Deputy Speaker*:- The question is:

"That the Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958 be read a third time and passed".

The motion was adopted.

*Mr. Deputy Speaker*:- The House will now rise and meet again at 9 A. M., tomorrow.

*The House then adjourned till Nine of the Clock on Tuesday day, the 16th December, 1958.*

:o: -